ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
7-8-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 188 పేజీలు: 16 వెల: 6.50

**నీట్‌లో పెన్, పేపర్‌కు స్వస్తి!: కేంద్రం కసరత్తు**

**తెహల్కా మాజీ ఎడిటర్ తేజ్‌పాల్‌కు పదేళ్లు జైలు** 5లో

# అమరావతిలో ట్విన్ టవర్స్

**ఒక్కొక్కటి 47 అంతస్తులతో నిర్మాణం**

**పాదచారుల భద్రత పాలసీకి కేబినెట్ ఆమోదం**

**విశాఖ వెలంపేట మురికివాడవాసులకు కొత్త భవనాలు**

**గోదావరి పుష్కరఘాట్‌లకు రూ. 210 కోట్లు**

**సిఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు**



గురువారం అమరావతిలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్రమంత్రివర్గ సమావేశం దృశ్యం

**విజయవాడ.ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణం, పారిశ్రామికాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో 34 అజెండా అంశాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026, ఎపి పిపిపి పాలసీ2026 ముసాయిదాలను ఆమోదించింది. ఎపి దిశ బిల్లు- 2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహరించి, కొత్త కఠినచట్టాలను తీసుకురావాలని నిర్ణయించింది. విశాఖ వెలంపేట మురికివాడ పేదలకు 28కోట్ల 44 లక్షలతో బహుళ అంతస్తుల భవనాలను మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది .రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో భాగంగా అమరావతి క్వాంటమ్‌వ్యాలీ ట్విన్‌టవర్స్ పనులను రూ. వేయి కోట్లతో ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించి రుణం సమీకరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు అదనపు డిజైన్ల వ్యయాన్ని 206 కోట్లకు పెంచుతూ సవరించిన అనుమతులు మంజూరుచేశారు. రైతుల యాన్యుటీ చెల్లింపుల కోసం తీసుకున్న 300 కోట్ల రుణానికి, అమరావతి ఐ ప్రాజెక్టు రీటెండర్లకు పచ్చజెండా ఊపారు. వైకుంఠపురం ఇనాం భూముల వివాదాన్ని 122 కోట్లరూపాయల పరిహారంతో శాశ్వతంగా పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. కుప్పం ఎయిర్‌పోర్ట్ బాధితులకు ఎకరాకు 12 లక్షల 44వేల రూపాయల పరిహారం, >>2

**17 నుంచి 4 రోజులు అసెంబ్లీ సమావేశాలు** 2లో



## స్థానిక ఎన్నికలకు సమాయత్తం కండి

**మంత్రి లోకేష్ పిలుపు**

**మెజారిటీ స్థానాలు కూటమికే రావాలి: మంత్రి**

**విజయవాడ, ఆగస్టు6, ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని మంత్రులకు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. గురువారం కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులతో లోకేష్ బ్రేక్ ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకోవాలన్నారు. ఈ ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసం, కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిన తీరును అందరికీ తెలియాలని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం, దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను కూటమి ప్రభుత్వం ఎంతగా శ్రమించి గాడిలో పెట్టిందో ప్రజలకు వివరించాలని లోకేష్ స్పష్టం చేశారు. 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో కనీసం 3 నిమిషాల సమయం గడిపి, ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని వివరిస్తూ కుటుంబాలతో ఎమోషనల్ బాండింగ్ ఏర్పరుచుకోవాలని మార్గనిర్దేశం చేశారు. సర్ డ్రాఫ్ట్ నివేదిక వచ్చాక అర్హులెవరైనా ఓట్లు కోల్పోయి ఉంటే తిరిగి చేర్పించడంపై నేతలు దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో చర్చించాల్సిన అంశాలపై లోకేష్ వద్ద మంత్రులు చర్చించారు. ఎల్‌నినో పరిస్థితులను ప్రజలకు అసెంబ్లీ వేదికగా వివరిద్దామని మంత్రి తెలిపారు. జలాశయాల్లోకి వరద రావడం కాస్త ఊరటనిచ్చే అంశమని చెప్పుకొచ్చారు. తొలి ప్రాధాన్యం తాగునీరు, ద్వితీయ ప్రాధాన్యం పశుగ్రాసానికి ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారానికి అసెంబ్లీని వేదిక చేసుకుందామని మంత్రులకు లోకేష్ వివరించారు. >>2

# చేనేతకు మరింత చేయూత

- 'నేతన్నల సేవలో' కింద ఒక్కో కుటుంబానికి రూ. 25 వేలు
- రూ. 179 కోట్లతో 71,536 చేనేత కుటుంబాలకు లబ్ధి
- నేడు చీరాలలో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం

**విజయవాడ, ఆగస్టు 6, ప్రభాతవార్తప్రతినిధి:** నేతన్నల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇప్పటికే ఉచిత విద్యుత్, రాయితీలు, 50 యేళ్లకే పింఛన్ అందిస్తూ దన్నుగా ప్రభుత్వం ఉంటోంది. ఈ క్రమంలో తాజాగా వారి సంక్షేమానికి మరో అడుగు ముందుకేసింది. నేతన్న సేవలో పథకం కింద ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది. 7వ తేదీన '12వ జాతీయ చేనేత దినోత్సవం'ను పురస్కరించుకుని 'నేతన్న సేవలో' పథకాన్ని సిఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఈ పథకంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి నేతన్న కుటుంబానికి రూ.25 వేల సాయం దక్కనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్లను ప్రభుత్వం అందించనుంది. మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా చేనేతల సంక్షేమాన్ని, వృత్తి వారసత్వాన్ని పరిరక్షించే లక్ష్యంతో సర్కారు సాయం అందిస్తోంది.



రాట్నం వడుకుతున్న సిఎం చంద్రబాబు

**చేనేత రంగం బలోపేతం దిశగా....**

తాజాగా ప్రవేశపెడుతోన్న నేతన్న సేవలో పథకమే కాకుండా ఇప్పటికే అనేక విధాలుగా ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌కు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీంతో 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం కల్పిస్తోంది. దీనికి యేటా రూ.150 కోట్లు ఖర్చు కానుంది. అంతేకాకుండా 50 ఏళ్లు నిండిన 85 వేల మంది చేనేతలకు రూ.4 వేల చొప్పున యేడాదికి రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ ద్వారా రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కుతో పాటు అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం కూడా ఏర్పాటు చేస్తోంది. విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుంది.

ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం చీరాల నియోజకవర్గంలో పర్య >>2

# పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు బ్రేక్!

**పర్యావరణ అనుమతుల ప్రతిపాదన వెనక్కి!**

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం కొర్రీ పెట్టింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖిత పూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్‌మెంట్ అసెస్‌మెంట్ కమిటీ (ఇఎసి) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన, నీటి వినియోగ ప్రతిపాదనలు విరుద్ధంగా ఉన్నాయనే అభ్యంతరాలు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉందనే అంశాన్ని కూడా ఇఎసి పరిగణనలోకి >>2




## సుప్రీంకోర్టు, ఇడి ఢిల్లీ పోలీసు పేరిట భారీ సైబర్ మోసం

**రూ. 1.43 కోట్లు కొట్టేసిన మోసగాళ్లు**

**మచిలీపట్నం / విజయవాడ, ఆగస్టు 6 (ప్రభాతవార్త):** కృష్ణా జిల్లాలో భారీ సైబర్ మోసం వెలుగుచూసింది.ఢిల్లీ పోలీసు, ఈడీ అధికారులు, సుప్రీంకోర్టు పేర్లను ఉపయోగించి ఓ మహిళను భయభ్రాంతులకు గురిచేసిన సైబర్ నేరగాళ్లు ఆమె నుంచి రూ.1.43 కోట్లకు పైగా కాజేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. గురువారం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ శ్రీనివాస్ కేసు వివరాలు తెలిపారు. మచిలీపట్నంలోని పరాసుపేటకు చెందిన వెంపటి అలవేలు మంగమ్మకు జూన్ 10న గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఫోన్ వచ్చింది. ఆమె పేరుతో మనీ లాండరింగ్ కేసు నమోదైందని, ఢిల్లీలోని కెనరా బ్యాంకు ఖాతా ద్వారా అక్రమ లావాదేవీలు జరిగాయని, ఆమెపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ అయిందని నమ్మించారు. తర్వాత వాట్సాప్ వీడియో కాల్స్ ద్వారా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోందని చెబుతూ, న్యాయమూర్తి >>2

## అమెరికా వీసా మరింత కఠినం

**ఎయిర్ పోర్టుల్లోనే అదుపులోకి తీసుకొంటున్న యుఎస్ ఐసి అధికారులు** 2లో




గురువారం విజయవాడలో జరిగిన ప్రభుత్వ ఆయుర్వేద, హోమియో, యునాని, సిద్ధ వైద్యుల రాష్ట్ర స్థాయి సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

## రూ.210 కోట్లతో ధర్మవరం, పిఠాపురంలో ఆయుర్వేద వైద్య కళాశాలలు

**ప్రొద్దుటూరులో యునాని కళాశాల ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి**

**వైద్యుల సదస్సులో మంత్రి సత్యకుమార్ యాదవ్**

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవల విస్తృతికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఈ క్రమంలోనే ఆయుష్ సేవల అభివృద్ధి కోసం 2026- 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.257 కోట్లు మంజూరు చేయాలని వార్షిక ప్రణాళిక కింద నేషన్ ఆయుష్ మిషన్‌కు ప్రతిపాదన పంపించామని తెలిపారు. అలాగే వైద్యారోగ్య శాఖలో మాదిరిగానే ఆయుష్, ఫుడ్ సేఫ్టీ శాఖల్లో జీరో వేకేన్సీ కింద నియామకాలు >>2

## రాజమండ్రిలో దారుణం యువ వైద్యురాలిపై దూసుకెళ్లిన కారు

**డాక్టర్ ప్రియాంక బ్రెయిన్‌డెడ్, మెడికోల ఆగ్రహం**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు6,ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నగరంలో యువ వైద్యురాలిపై కారు దూసుకెళ్లిన ఘటన తీవ్ర సంచలనం రేపింది. ఇద్దరు యువకులు మద్యం మత్తులో నిర్లక్ష్యంతో కారు నడపడంతో ఓయువ వైద్యురాలు బలైంది. ఆసమయంలో మద్యంమత్తులో ఆయువకులున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థానిక ఎవి అప్పారావు రోడ్డులోని ప్రసాదిత్యా మాల్ వద్ద జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో డెర్మటాలజీ పీజీ చదువుతున్న 28 యేళ్ల డాక్టర్ ప్రియాంక ఈ దుర్ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించబడినట్లు వైద్య వర్గాలు తెలిపాయి. ఈనెల మూడో తేదీన నామవరంకు చెందిన ఇద్దరు యువకులు సురవరపు దాస్వంత్, ఆండ్రు జోసఫ్ మద్యం సేవించి సినిమాకు వచ్చారు. మద్యం సేవించి ఉండటంతో వీరిద్దరని గేటు వద్ద సెక్యూరిటీ గార్డ్ అడ్డుకున్నారు. దీంతో గొడవకు దిగారు. దీంతో కోపంగా ఆయువకులు కారుతో బయటికి వస్తుండగా స్కూటీపై వెళ్తున్న వైద్య విద్యార్థిని >>2

7-8pg2exHMNWJQE.qxd:7-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:32 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో మాజీ లోక్‌సభ స్పీకర్ గుర్దియాల్ సింగ్ ధిల్లాన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న స్పీకర్ ఓం బిర్లా

# పంచాయతీ,మున్సిపల్ సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సమీక్ష

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాల అందుబాటు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సామగ్రి, వార్డుల విభజన తదితర వివిధ అంశాలపై చర్చించారు. స్థానిక పోరులో అత్యంత కీలకమైన బిసి రిజర్వేషన్ల వ్యవహారంపై డెడికేటెడ్ కమిషన్ సమర్పించే నివేదికను జులై 31 నాటికి సమర్పించాల్సి ఉంది. అయితే మరో నెలరోజులపాటు నివేదిక సమర్పణకు సమయం పొడిగించింది. ఆగస్టు 31 నాటికి ఈ కమిషన్ నివేదిక రానుంది. ఆ తర్వాతే బిసి రిజర్వేషన్ల అంశం నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,291 పంచాయతీలకు సంబంధించి ఇప్పటికే ఓటర్ల జాబితాలు సిద్ధమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఏకంగా 1.36 లక్షల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికలకోసం 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జనాభా ప్రాతిపదికన డివిజన్లు, వార్డుల పునర్విభజన ప్రక్రియ చురుగ్గా కొనసాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కొన్ని కోర్టు వ్యాజ్యాలు కూడా ఉన్నాయి. వీటి అన్నింటిపైనా సంబంధిత అధికారులు సమీక్ష సమావేశంలో ఎన్నికల సంఘందృష్టికి తీసుకొచ్చారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా అందుకు అంతా సిద్ధంగా ఉండేలా యంత్రాంగాన్ని సమాయత్తం కావాలని ఎన్నికల సంఘం సూచించింది. రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీలన్నిటికీ ఒకేసారి ఎన్నికల నిర్వహణకు ప్రతిబంధకంగా ఉన్న చట్టంనంబరు 5ను ఉపసంహరించుకునే విషయాన్ని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు పరిశీలిస్తున్నాయి. ఇందుకోసం న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నాయి. చట్టాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పెండింగ్ లోని కేసుల పరిష్కారానికి ఉపసంహరణే సరైన పరిష్కారమని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై సిఎం చంద్రబాబు ఇటీవల నిర్వహించిన సమీక్షలో 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీలకూ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కోర్టు కేసుల కారణంగా 2021మార్చిలో వంద చోట్లే ఎన్నికలు నిర్వహించారు.

# 'దిశ' బిల్లు ఉపసంహారణకు ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ.ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దిశ బిల్లు క్రిమినల్ లా (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు-2019ను ఉపసంహరించాలని ఏపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏపి సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. గురువారం ఆయన పబ్లిషిటి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలిలో దిశ బిల్లు ఉపసంహరణ చేసిన చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించిందిన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై వేగవంతమైన దర్యాప్తు, విచారణ కోసం ఉద్దేశించిన 'ఆంధ్రప్రదేశ్ దిశ బిల్లు క్రిమినల్ లా (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2019'ను రాష్ట్రపతి ఆమోదం కోసం గతంలో పంపిన ఈ బిల్లును పరిశీలించిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ.. పలు నిబంధనలపై వివరణలు కోరడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ శాఖల సూచనలు పొందుపరిచి కొత్త బిల్లును సమర్పించేలా ప్రస్తుత బిల్లును వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.పాత ఐపిసి (ఐపిసి 1860).సిఆర్‌పిసి (సిఆర్‌పిసి 1973) చట్టాలస్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత 2023భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023 చట్టాలు 01.07.2024 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి.

# అమెరికా వీసా మరింత కఠినం

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికాలో నివసిస్తున్న భారతీయులు, ముఖ్యంగా ఉద్యోగాలు చేసే హెచ్1బీ వీసాదారులు, చదువుకునే ఎఫ్1 వీసా విద్యార్థులు ఇప్పుడు దేశీయంగా ప్రయాణించాలన్నా హడలిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. యుఎస్ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎయిర్‌పోర్టులలో సోదాలు తీవ్రతరంచేశారు. వీసాగడువు ముగిసిన వారిని, ఇతర ఇమ్మిగ్రేషన్ స్టేటస్ దరఖాస్తులు పరిశీలనలో ఉన్నవారిని లక్ష్యంగాచేసుకుని విమానాశ్రయాల్లోనే అదుపులోకి తీసుకుంటుండటంతో భయాలు పెరిగాయి. ప్రెసిడెంట్ ట్రంప్ సర్కార్ నిర్దేశించిన నగరాల నుంచి వెళ్లగొట్టే లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు ఈ తరహా ఆకస్మిక దాడులకు దిగుతుండటంతో భారతీయ నిపుణులు, విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. సీఐఎస్ రిపోర్ట్ శాన్ ఫ్రాన్సిస్కో, లాస్ ఏంజెల్స్, డెన్వర్, లాస్ వేగాస్, నాష్‌విల్లె వంటి బిజీ ఎయిర్‌పోర్టుల్లో చెకిన్ కౌంటర్లు, బోర్డింగ్ గేట్ల వద్దే ప్రయాణికులను ఆపి తనిఖీ చేస్తున్నారు. వీసా గడువు తీరినవారు, ఐ94 రికార్డు కాలపరిమితి పూర్తయినవారు, అలాగే అమెరికా పౌరులను పెళ్లి చేసుకుని ఇంకా గ్రీన్ కార్డ్ రాని వారిని కూడా విచారించి కస్టడీలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్లు ముఖ్యంగా విమానాల్లో తరచూ ప్రయాణించే మన భారతీయులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

# అమరావతిలో ట్విన్ టవర్స్

>> విశాఖ వెలంపేట స్లమ్ పేదలకు 28కోట్ల 44 లక్షలతో బహుళ అంతస్తుల భవనాలను మంజూరు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పాదచారుల భద్రతా పాలసీ2026 అమల్లోకి తెస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గోదావరి పుష్కరాలు 2027 ఘాట్‌ల అభివృద్ధికి 210 కోట్ల రూపాయలు కేటాయించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. విద్యా వ్యవస్థ విస్తరణలో భాగంగా ఆర్‌విఎస్, ప్రగతి ప్రైవేట్ యూనివర్సిటీలతో పాటు కొత్త జిల్లాలకు 15 కొత్త డిఇఒ పోస్టులను మంత్రివర్గం ఆమోదించింది. పారిశ్రామిక విప్లవం కోసం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌యాక్ట్-2026, ఎపి పిపిపి పాలసీ 2026 ముసాయిదాలకు ఆమోదం తెలిపారు. పరిపాలనా, చట్టపరమైన సంస్కరణలలో భాగంగా ఎపి దిశా బిల్లు 2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు 2024లను ఉపసంహరించి కొత్త కఠిన చట్టాలను తీసుకురావాలని నిర్ణయించారు. పారిశ్రామిక వేగానికి బల్క్‌డ్రగ్ పార్క్ కోసం హుడ్కో నుంచి 680 కోట్ల రూపాయల రుణం, ఆక్వా రంగానికి యూనిట్‌కు రూపాయిన్నర విద్యుత్ రాయితీని కొనసాగించనున్నారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పునర్వ్యవస్థీకరణతో పాటు మున్సిపల్ భూముల లీజు గడువును 25 యేళ్లకు పైగా పెంచేలా చట్టసవరణలకు ఆమోదం తెలిపింది. డిఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపింది. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. హైకోర్టు భవనం రీడిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఎపి పిపిపి పాలసీ 2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు. పిపిపి ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించించారు భారీ పెట్టుబడుల ఆకర్షణే కొత్త పిపిపి పాలసీ లక్ష్యంగా సమావేశంలో సిఎం స్పష్టం చేసారు. మోతడకలో 2,344 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఆమోద ముద్ర పడిందన్నారు. హైస్పీడ్ రైలు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూముల సమీకరణకు మంత్రివర్గం అంగీకారించింది.

# ఢిల్లీ పోలీసు పేరిట భారీ సైబర్ మోసం

>> పేరును ఉపయోగించి నకిలీ విచారణ నిర్వహించినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. కేసు నుంచి బయటపడాలంటే తన బ్యాంకు ఖాతాల్లోని నగదును తాత్కాలికంగాకోర్టుకు జమ చేయాలని, మూడు రోజుల్లో తిరిగి చెల్లిస్తామని మోసగాళ్లు నమ్మించారు.వారి సూచనల మేరకు బాధితురాలు జూన్ 15 నుంచి విడతల వారీగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎల్ఐసి, కోఆపరేటివ్ బ్యాంక్‌లలోని డిపాజిట్లను రద్దు చేసి, ఆర్‌టిజిఎస్ ద్వారా మొత్తం 1 కోటి 43లక్షల 50 వేల రూపాయలను వారు సూచించిన బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు.అనంతరం జులై చివర్లో మరో రూ.95 లక్షలు చెల్లించాలని, లేనిపక్షంలో ఆమె ఆస్తులన్నింటినీ సీజ్ చేస్తామని బెదిరించడంతో బాధితురాలికి అనుమానం వచ్చింది. వెంటనే అమెరికాలో ఉన్న తన కుమారుడికి విషయం చెప్పగా, ఇది సైబర్ మోసమని గుర్తించారు. అనంతరం స్నేహితుల సహాయంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మోసగాళ్లు మొత్తం వ్యవహారంలో వాట్సాప్ వీడియో కాల్స్, ఐఎంఓ యాప్ ద్వారానే మాట్లాడారని, ఎప్పుడూ తమ ముఖాలు చూపించలేదని బాధితురాలు తెలిపింది. విషయం బయటకు చెబితే కుటుంబ సభ్యులను చంపేస్తామని కూడా బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డిఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. పోలీసులు, సిబిఐ, ఇడి, కోర్టులు లేదా ఇతర ప్రభుత్వ సంస్థల పేరుతో ఎవరైనా ఫోన్ చేసి డబ్బు డిమాండ్ చేస్తే నమ్మవద్దని సూచించారు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని, సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆయుర్వేద వైద్య కళాశాలలు

>> చేపట్టేందుకు సిఎం చంద్రబాబు నాయుడుతో చర్చిస్తామని వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గురువారం ప్రభుత్వ ఆయుర్వేద, హోమియో, యునాని, సిద్ధ వైద్యులకు రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ ఆయుష్ కమిషన్ నుంచి వార్షిక ప్రణాళిక కింద నిధులు పొందడంలో ఆనాటి గత వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. 2024-25లో రూ.85 కోట్లు, 2025-26లో రూ.166 కోట్లు చొప్పున కూటమి ప్రభుత్వానికి మంజూరయ్యాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ భారీగా కేంద్రం నుంచి నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లతో గుంటూరు సమీపంలో కేంద్ర యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన పరిశోధన సంస్థను ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం 15 ఎకరాలను కేటాయించిందని చెప్పారు. గత ప్రభుత్వం ఈ సంస్థ ఏర్పాటు కోసం కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలకు మళ్లించడంతో తదుపరి చర్యలు స్తంభించాయని విమర్శించారు.

**అవగాహన కల్పించిన అనంతరమే ఆయుర్వేదలో శస్త్ర చికిత్సలు**

తిరుపతి, గిద్దలూరు, నందిగామ, తెనాలి, టెక్కలి, రంపచోడవరంలలో ఒక్కొక్కటి రూ. 15 కోట్లు చొప్పున వ్యయం చేసి సమగ్ర ఆయుష్ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తామన్నారు. ధర్మవరం, పిఠాపురంలలో ఆయుర్వేద, ప్రొద్దుటూరులో యునాని వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.70 కోట్లు చొప్పున రూ.210 కోట్లు ఖర్చు చేయబోతున్నామని చెప్పారు. అలాగే విశాఖలోరూ.70 కోట్లతో తలపెట్టిన నేచురోపతి వైద్య కళాశాల నిర్మాణం పనులు ముగింపు దశకు చేరుకున్నాయని తెలిపారు. అలాగే ఆయుష్ ఆరోగ్య మందిరాలకు పూర్తిస్థాయిలో కొత్త భవనాలను నిర్మించే పనులు చివరిదశకు వచ్చాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు వివిధ హోదాల్లో కలిపి 216 మంది ఆయుష్ వైద్యులను నియమించిందన్నారు.

ఆయుర్వేదంలోని శల్యతంత్ర, శాకల్యతంత్ర విభాగాలకు సంబంధించి 58 రకాల శస్త్ర చికిత్సలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చిందని మంత్రి తెలిపారు. సంబంధిత వర్గాలతో చర్చించి, ఈ చికిత్స విధానాలపై పూర్తి అవగాహన కల్పించిన తర్వాత అమలు చేస్తామని చెప్పారు. ఆయుష్‌కు ప్రాధాన్యతనివ్వడమంటే అల్లోపతి వైద్యాన్ని తగ్గించడం కాదని మంత్రి స్పష్టం చేశారు. అత్యవసర చికిత్స, శస్త్ర చికిత్సల్లో అల్లోపతి వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో మార్పులు చేసుకోవడం, యోగా, ప్రకృతి వైద్య విధానాలను అవలంబించడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండొచ్చని చెప్పారు.

## వారం - వర్జ్యం

07-08-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, దక్షిణాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, ఆశ్లేషకార్తె
తి.నవమి సా.4.34 న.కృత్తిక సా.6.40
వ.ఉ.7.25-ఉ.8.55
దు.1. ఉ.8.23-ఉ.9.14
దు.2. మ.12.38-మ.1.29
రాహు. ఉ.10.30-మ.12.00 శుభ లేదు

## వార్తాఫలం

**మేషం :** రావలసిన మొత్తాలు, క్లైములు చెల్లించవలసిన పద్దులు పరిష్కారమవుతాయి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** మీ కృషి ఫలిస్తుంది. ఆత్మీయులతో విహారయాత్రలు చేస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మిథునం :** పిల్లల విద్యా, వివాహ, ఉద్యోగ విషయాలలో శుభ పరిణామాలు కనిపిస్తాయి. విందు వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** మీ ప్రవర్తనలో గానీ, వ్యవహారాలలో గాని దాపరికం, ఏకాంతత అవసరం. శుభవార్తలు వింటారు.

**సింహం :** ఒక వ్యవహారంలో మర్మంగా వ్యవహరిస్తారు. ఋణాలు ఇవ్వటం తీసుకోవటం వంటి లావాదేవీలు జరుపకండి.

**కన్య :** సంతానం విషయంలో కొంత మానసిక ఆందోళనకు గురవుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల :** మీ కుటుంబ వ్యవహారాలలో అతిగా జోక్యం చేసుకునే వారిని ఆదిలోనే తృంచివేయండి.

**వృశ్చికం :** తామరాకు మీద నీటి బిందువులా ఉండటం వలన లాభ పడతారు. వస్తులాభం. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు :** కారణం లేని చికాకులు మానసిక ప్రశాంతతకు భంగం కలిగిస్తాయి. సోదరుల కలయిక. స్వల్ప ధనలాభం పొందుతారు.

**మకరం :** ముఖ్యమైన పనుల విషయములో ఓర్పు వహించుట చాలా అవసరము. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం :** విదేశీ వస్తువుల ఆకర్షణ నుండి బయట పడుటకు జాగ్రత్తను వహించండి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మీనం :** వినోదమును సౌకర్యమును కలిగించే వస్తువులకు, పూజలకు దాన ధర్మములకు కాలమును వెచ్చిస్తారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

# తెలుగు ఎంపీల భేటీ

## ఢిల్లీలోని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ నివాసంలో ఆత్మీయ సమ్మేళనం

**విజయవాడ ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలోని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసం వద్ద ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌డిఎ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంకు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, గంగాపురం కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎంపీలు దగ్గుబాటి పురందరేశ్వరి, ఎం. శ్రీభరత్, గంటి హారీష్ మాధుర్, కేశినేని శివనాథ్, బైరెడ్డి శబరి, ఈటెల రాజేందర్, డికె అరుణ, బీదా మస్తాన్ రావు (బిఎంఆర్), కలిశెట్టి అప్పలనాయుడు, పాక సత్యనారాయణ, భాష్యం రామకృష్ణ,సానా సతీష్ బాబు, చింతకాయల విజయ్, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, సీనియర్ బిజెపి నాయకులు బంగారు లక్ష్మణ్, అలాగే పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కూడా ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. పార్లమెంట్ సమావేశాల బిజీ షెడ్యూల్ మధ్య రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌డిఎ ప్రజాప్రతినిధులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఈ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించినందుకు భూపతిరాజు శ్రీనివాస వర్మను పలువురు నేతలు అభినందించారు. రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల సాధన కోసం ఇలాంటి సమన్వయ సమావేశాలు భవిష్యత్తులో కూడా తరచుగా నిర్వహించాలని సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

# యువ వైద్యురాలిపై దూసుకెళ్లిన కారు

>> కారుతో ఢీ కొట్టారు. దీనిపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేయగా, అనంతరం జరిగిన ఘటనలో ఆమె కారు కిందపడి తీవ్రంగా గాయపడింది. ఈ ఘటనలో ఇద్దరు యువకుల పాత్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మొదట రాజమండ్రిలోని స్వతంత్ర ఆసుపత్రిలో చికిత్స అందించిన వైద్యులు, అనంతరం ఆమెను బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించినట్లు సమాచారం. చివరి ప్రయత్నంగా కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై రాజమండ్రి వైద్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనకు సిద్ధమవుతున్నారు. ఘటనకు సంబంధించి నామవరం ప్రాంతానికి చెందిన ఆ ఇద్దరు యువకులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. రాజమండ్రి ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# స్థానిక ఎన్నికలకు సమాయత్తం కండి

>> వర్షాభావం, ఎల్‌నినో పరిస్థితులు, తాగునీటి ఎద్దడి నివారణ, పశుగ్రాస కొరత రాకుండా చూడటం వంటి అంశాలకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ అసెంబ్లీ వేదికగా ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని లోకేష్ మంత్రులకు పిలుపునిచ్చారు.ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ఇక ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ హామీల అమలు గురించి ప్రజలకు వివరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇంటింటికీ టిడిపి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని మంత్రులు వివరిస్తున్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకోవడం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రులు పేర్కొంటు న్నారు. స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

# అనుసంధాన ప్రాజెక్టుకు బ్రేక్!

>> తీసుకుంది. ప్రాజెక్టుకు ముందు కేంద్ర జల సంఘం (సిడబ్ల్యూసి) ద్వారా వరద జలాల లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని కేంద్రం సూచించింది. అంతర్రాష్ట్ర వివాదాలు పరిష్కరించిన తర్వాతే పర్యావరణ అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని స్పష్టం చేసింది. రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి 200 టిఎంసిల వరద జలాలను రాయలసీమకు తరలించాలని ఎపి ప్రభుత్వం లక్ష ్యంగా పెట్టుకుంది. దీనివల్ల సుమారు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే కేంద్రం తొలి దశలోనే ప్రతిపాదనను వెనక్కి పంపడంతో ప్రాజెక్టు ముందడుగు తాత్కాలికంగా నిలిచిపోయింది.

# చేనేతకు మరింత చేయూత

>> టిస్తున్నారు. శుక్ర వారం ఉదయం 10.30 గంటలకు క్యాంప్ కార్యా లయం నుంచి బయలుదేరి వేటపాలెం మండలం కొత్తపేట గ్రామానికి 10.50 గంటలకు చేరుకుం టారు. 11.05 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 01.35 గంటలకు జాండ్రపేటలో చేనేతల వర్క్‌షాప్‌లో లబ్ధిదారులతో ముఖాముఖి అవుతారు. కొత్తపేటలో 04.10 గంటలకు టిడిపి శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 04.45 గంటలకు సిఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

# నీట్ విద్యార్థిని కానూరులో ఆత్మహత్య

## కుటుంబానికి దూరంగా ఉండలేక హాస్టల్ గదిలో ఉరివేసుకున్న హైదరాబాద్ యువతి

**విజయవాడ.ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లాకానూరులోని ఓ కళాశాలలో నీట్ శిక్షణ పొందుతున్న హైదరాబాద్‌లోని బేగంపేటకు చెందిన విద్యార్థిని కంతేటి వైష్ణవి (19) ఓ కళాశాల వసతిగృహంలో ఆత్మహత్యకు పాల్పడింది.ఇటీవల రెండు రోజుల పాటు ఇంటికి వెళ్లి తిరిగి హాస్టల్‌కు వచ్చిన వైష్ణవి.. కుటుంబానికి దూరంగా ఉండటం తన వల్ల కావడం లేదని, ఇంత దూరంలో ఉండి చదవడం కష్టంగా ఉందని పలుమార్లు తల్లిదండ్రులకు ఫోన్‌లో తన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే ఆమె భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు ధైర్యం చెబుతూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ నెల 4వ తేదీన ఆరోగ్యం బాగోలేదని చెప్పి వైష్ణవి తరగతులకు హాజరుకాకుండా హాస్టల్ గదిలోనే ఉండిపోయింది. రాత్రి సమయంలో గదిలో ఉన్న ఇతర విద్యార్థినులు తిరిగి వచ్చి తలుపు తట్టినా స్పందన లేకపోవడంతో కళాశాల సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది కిటికీ నుంచి పరిశీలించగా వైష్ణవి ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని మృతి వార్త అందుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన కానూరుకు చేరుకున్నారు. చదువు కోసం పంపించిన కుమార్తె విగతజీవిగా కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. వైష్ణవి మృతికి గల కారణాలు ఏమిటనే అంశంపై విచారణ కొనసాగుతోంది.

# పార్టీ ముసుగులో క్రిమినల్స్ వస్తున్నారు..

## శాంతిభద్రతల సమస్యలు సృష్టిస్తున్నారు..
## 17 నుంచి 4 రోజులు అసెంబ్లీ సమావేశాలు
## 13న సీడ్ యాక్సెస్ రోడ్డు ప్రారంభం
## మంత్రులతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ.ఆగస్టు6, ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవుతున్నారని, ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నారని సిఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇటువంటి అరాచక శక్తుల నిజస్వరూపం మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు వివరించాలన్నారు.కేబినేట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రులతో పలు కీలక అంశాలపై సిఎం చంద్రబాబు చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యర్థిపార్టీ మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లు మందు తాగించి తరలిస్తున్నారని, గంజాయి బ్యాచ్‌ని జెన్‌జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందన్నారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని మంత్రులకు సీఎం సూచించారు. ఎపి శాసనసభ సమావేశాలను ఈనెల 17, 18, 19, 20 తేదీల్లో 4 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. గత పాలకులు దిశ చట్టం పేరుతో ప్రజల్ని మోసగించి, కేవలం ఉత్తుత్తి పోలీస్ స్టేషన్లు, వాహనాలతో హంగామా చేశారని మహిళల భద్రతకు తీసుకున్న చర్యలు శూన్యమని మండిపడ్డారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళల భద్రత కోసం సమగ్రంగా చట్టసవరణ చేసి, మరింత పటిష్టంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆక్వా రైతులకు ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ అనే తేడా లేకుండా రూ.11 వందల కోట్ల విద్యుత్ రాయితీలు ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. డిఎస్సీని పారదర్శకంగా నిర్వహించామనే అసూయతోనే వైఎస్సార్సీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసుల్ని న్యాయస్థానాలు కొట్టేసి చివాట్లు పెడుతున్నా బుద్ధి మార్చుకోవట్లేదన్నారు. ఈనెల 13న సీడ్ యాక్సిస్ రహదారి ప్రారంభిస్తామని సిఎం తెలిపారు. దుబాయ్ ఐవీల్ 250 మీటర్ల ఎత్తులో ప్రపంచంలో పెద్దదిగా ఉందని, అమరావతి ఐవీల్ అంతకంటే పెద్దదిగా ఉండాలన్నారు. ఈ నెల 13వతేదీన సీడ్‌యాక్సెస్ రోడ్డును ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. సీడ్ యాక్సెస్‌రోడ్డులో సిఎం కాన్వాయ్ ప్రయాణించి నేరుగా ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు వస్తుందని వెల్లడించారు. అక్కడ వాటి తాళాలను ముఖ్యమంత్రికి అందజేస్తారని చెప్పారు. విజయదశమి నాటికి మంత్రుల క్వార్టర్స్‌ను సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. దసరా పండుగ నాటికి మంత్రుల విల్లాలనిర్మాణంకూడా పూర్తవుతుందని ఈ సమావేశంలో మంత్రినారాయణ సిఎంకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు నిచ్చిన 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా, రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఈనెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటిని సమర్థంగా వినియోగించుకుంటూ మంచినీటి ఎద్దడిని అధిగమించాలని, ఆ తర్వాత ప్రాధాన్యతగా పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సిఎం దిశానిర్దేశం చేశారు.గత పాలకులు దిశ చట్టం పేరుతో ప్రజల్ని మోసగించి, కేవలం ఉత్తుత్తి పోలీస్ స్టేషన్లు, వాహనాలతో హంగామాచేశారని మహిళల భద్రతకు తీసుకున్నచర్యలు శూన్యమని మండిపడ్డారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళల భద్రత కోసం సమగ్రంగా చట్టసవరణచేసి, మరింత పటిష్టంగా అమలుచేస్తామని స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం అడవి పందులు పొలాల్ని నాశనం చేసిన తరహాలో గొడ్డలి పార్టీ శ్రేణులు వ్యవహరించారని సీఎం ధ్వజమె త్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్ట గొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్రపటాలు పగలకొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసి పరామర్శ ముసుగు తగిలించుకున్నారని మండిపడ్డారు.

**అగ్రిగోల్డ్ అంశంపై చర్చ..**

అగ్రిగోల్డ్ అంశంపై కేబినెట్ అనంతరం మంత్రులతో సిఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. అగ్రిగోల్డ్ వ్యవహారంలో కేబినెట్ సబ్ కమిటీ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులు 11 రాష్ట్రాల్లో ఉన్నారని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులకు సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. భూములు వేలం వేయడంలో సరైన ధర రావాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేలంతో పాటు ఇతర ప్రత్యామ్నాయాలుకూడా చూడాలని కేబినెట్ సబ్ కమిటీకు సూచించారు. ఇప్పటికే 15 యేళ్లు పూర్తి అయిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కేబినెట్ సబ్ కమిటీ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సిఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

7-8Pg3fVRS.qxd:7-8Pg3fVRS.qxd 1/1/02 7:03 AM Page 1



# రాష్ట్ర పండుగగా నేడు పొన్నమండ లక్ష్మణస్వామి జయంతి



**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అగ్ని కుల క్షత్రియుల జాతిపిత పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ జయంతిని నేడు (శుక్రవారం) రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్లు మంత్రి ఎస్.సవిత తెలిపారు. పొనమ్మండ లక్ష్మణస్వామివర్మ రాష్ట్ర స్థాయి జయంతిని కాకినాడ జిల్లా కోరంగలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అగ్నికులక్షత్రియ సామాజిక వర్గం అభివృద్ధికి పొన్నమండ లక్ష్మణస్వామి విశేష కృషి చేశారన్నారు. తన సామాజిక వర్గంతో పాటు పేదల అభ్యున్నతికి విశేష కృషిన సమాజ సంస్కర్త అని కొనియాడారు. 1890లో కాకినాడ సమీపంలోని కోరంగి గ్రామంలో అగ్నికుల క్షత్రియుల ప్రప్రథమ రాష్ట్రస్థాయి మహాసభను నిర్వహించి, ఆ సామాజిక వర్గీయులను ఒక తాటిపైకి తీసుకొచ్చారన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలోనూ పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ విశేష సేవలు అందించారన్నారు. 120 రకాల ఔషధాలను తయారు చేసి దేశ విదేశాలకు పంపిణీ చేసిన మహనీయుడని కొనియాడారు. అగ్నికుల క్షత్రియ సమాజానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన కృషి ఫలితంగానే 1927లో జీవో నెం. 271 ద్వారా అగ్నికుల క్షత్రియులు అనే అధికారిక గుర్తింపు లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని అధికారిక రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించడం సమాజానికి దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నిర్ణయంపై మంత్రి హర్షం వ్యక్తంచేశారు.

# అమరావతిలో మళ్లీ భూ సమీకరణ

## • మోతడకలో 2,340 ఎకరాలు తీసుకోవాలని నిర్ణయం



**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో మళ్లీ భూ సమీకరణను సిఆర్‌డిఎ (క్రడా) చేపడుతుంది. రెండోవిడతలో 20,494 ఎకరాలు తీసుకుంటున్న ప్రభుత్వం తాజాగా మూడోవిడత కూడా చేపట్టనుంది. దీనిలో భాగంగా తొలిదశలో మోతడక గ్రామంలో సమీకరణ కోసం 2,340 ఎకరాలు తీసుకోవాలని నిర్ణయించింది. రైల్వే ప్రాజెక్టు కోసం దీన్ని తీసుకుంటున్నామని, గ్రామస్తుల కోరిక మేరకే ఈ ప్రక్రియ చేపట్టామని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవంగా గతంలోనే ఈ ప్రాంతంలో సమీకరణకు వీలుగా గ్రామసభలను పూర్తి చేయడం గమనార్హం. తాడికొండ మండలంలోని మోతడకలో మొత్తం 2, 376 ఎకరాల భూమి ఉండగా మొత్తం సమీకరణ పథకం కింద తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామంలో మొత్తం 972 నివాసాలు ఉండగా 3,200 మంది నివాసం ఉంటున్నారు.

తాడికొండ మండలం మొత్తంలో 48,500 ఎకరాల భూమి ఉంది. గతంలో ఈ మండలం పరిధిలోని గ్రామాల్లో భూ సమీకరణకు వీలుగా గ్రామసభలు నిర్వహించారు. 12 రెవెన్యూ గ్రామాల్లో సభలు పూర్తి చేశారు. వాటిల్లో తాడికొండ పరిధిలోని పాములపాడు, బండారుపల్లె, పొన్నెకల్లు, రావెల, లామ్, బేజాత్పురం, దామరపల్లె గ్రామాలు కూడా ఉన్నాయి. గతంలో ఉన్న అనుభవాల దృష్ట్యా ఈసారి మొత్తం గ్రామాలు ఒకేసారి కాకుండా గ్రామసభలు నిర్వహించి, వారి కోరిన తరువాతే భూ సమీకరణ పథకానికి వెళ్లాలని నిర్ణయించి దానిలో భాగంగా భూ సమీకరణ పథకాన్ని అమలు చేస్తున్నారు. ముఖ్యంగా రైల్వేలైను ఏర్పాటు కోసం భూ సమీకరణ చేస్తున్నామని చెబుతున్నా వాస్తవంగా అంతకుముందే ఈ గ్రామాలను రాజధానిలో కలపాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మోతడకలో 2340 ఎకరాలు తీసుకుంటున్నారు.

### గ్రామసభల్లో పూలింగ్ కోసం తీర్మానం

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తుళ్లూరు మండలంలో మిగిలిన గ్రామాలతోపాటు అమరావతి, తాడికొండ, పెదకూరపాడు మండలాల పరిధిలోని పలు చోట్ల గ్రామసభలు నిర్వహించారు. దీనిలో తాడికొండలో 5179 హెక్టార్లు, బందరుపల్లిలో 1930, పాములపాడులో 1694, పొన్నెకల్లులో 1546, కంతేరులో 1486, బేజాత్పురంలో 1342, దామరపల్లెలో 1168 హెక్టార్ల భూమిని సమీకరణ కింద ఇచ్చేలా ఎమ్మెల్యే తదితరులు గ్రామసభల్లో తీర్మానం చేయించారు. అయితే నిడుముక్కల గ్రామంలో 815 హెక్టార్లు తీసుకోవాలని తీర్మానం చేసినా రెండో విడత జరిగిన గ్రామసభలో అక్కడి ప్రజలు వ్యతిరేకించారు. తాము పూలింగుకు ఇవ్వబోమని అభ్యంతరం తెలిపారు.

### రెండోదశ మాస్టర్ ప్లానుకు సిద్ధం

రెండోదశలో సమీకరించిన భూమికి మాస్టర్ ప్లాను తయారు చేసే బాధ్యతను సింగపూరుకు చెందిన సుర్భానాకు అప్పగించారు. దీనికి సంబంధించిన సమగ్ర సమాచారం సీఆర్డిఏ సుర్భానాకు అందిస్తోంది. త్వరలోనే ప్లాను పూర్తి చేసే అవకాశం ఉందని తెలిసింది. ప్రాథమిక అంచనాలు పూర్తయినా సమగ్ర ప్లాను తీసుకొచ్చేదిశగా ఏర్పాట్లు చేస్తున్నారు.



గ్లాస్గో కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రజత పతకం సాధించిన వల్లూరి అజయ్‌బాబు, ఆయన కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేష్

# అజయ్.. దేశానికి గర్వకారణంగా నిలిచారు

## • కామన్వెల్త్ గేమ్స్ పతక విజేతను అభినందించిన మంత్రి లోకేష్

**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిష్టాత్మక గ్లాస్గో కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రజత పతకం సాధించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వల్లూరి అజయ్ బాబు, కుటుంబ సభ్యులతో కలిసి గురువారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లి నివాసంలో కలిశారు. ఇటీవల గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో విజయనగరం జిల్లా కొండవెలగాడ గ్రామానికి చెందిన అజయ్ బాబు వెయిట్ లిఫ్టింగ్ 79 కేజీల విభాగంలో రజత పతకాన్ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. కామన్వెల్త్ క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరచిన వల్లూరి అజయ్ బాబును ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. రజత పతకం సాధించి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. 2010లో ఢిల్లీలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో తండ్రి కాంస్య పతకం సాధించగా కుమారుడు 16యేళ్ల తర్వాత రజత పతకం సాధించి రికార్డ్ సృష్టించారని ప్రశంసించారు. వచ్చే ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే లక్ష్యంగా అజయ్ బాబు ముందుకు సాగాలని మంత్రి ఆకాంక్షించారు. అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం అజయ్ బాబును మంత్రి శాలువాతో సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఎండి ఎస్.భరణి పాల్గొన్నారు.

**వెయిట్‌లిఫ్టర్‌కు సన్మానం:** కామన్వెల్త్ గేమ్స్ రజత పతక విజేత వల్లూరి అజయ్ బాబుకు విజయవాడ శాప్ కార్యాలయంలో ఘన సన్మానం జరిగింది. శాప్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు, విసి, ఎండి భరణి పాల్గొని ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు. అజయ్‌బాబు మరిన్ని విజయాలు సాధించాలని రవినాయుడు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టం తన పని తాను చేస్తుంది

## • హోంమంత్రి వంగలపూడి అనిత



**సచివాలయం, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి రెండేళ్ళు పూర్తవుతున్న తరుణంలో రాష్ట్రంలో జరిగిన మంచి-చెడులను, గత పాలనకు ప్రస్తుత పాలనకు ఉన్న తేడాను ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా, ఒక మహిళగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను రెండు కోణాల్లోనూ చూస్తున్నానని పేర్కొన్నారు. అమరావతి రాష్ట్ర సచివాలయంలో మీడియ సమావేశంలో హోంమంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు 75ఏళ్ళు దాటిన వయస్సులోనూ రోజుకు దాదాపు 18గంటలు రాష్ట్రం కోసం శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో దేశ విదేశాల్లో పర్యటిస్తూ పెట్టుబడిదారులతో సమావేశమవుతున్నారన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తుండగా, మంత్రి నారా లోకేష్ పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం శ్రమిస్తుంటే.. మరోవైపు జగన్ బయటకు వచ్చిన ప్రతిసారీ ఏదో ఒక వివాదం, ఉద్రిక్తత ఎందుకు ఏర్పడుతోంది? పరామర్శ పేరుతో వెళ్ళిన చోట ప్రజలకు భరోసా కల్పించేలా అలజడి సృష్టించాలా? అని హోంమంత్రి ప్రశ్నించారు.

**పరామర్శకు వెళ్తున్నారా... రాజకీయ ఉద్రిక్తతలకు వెళ్తున్నారా?:** మిర్చి, పొగాకు, మామిడి రైతుల పరామర్శ పేరుతో నిర్వహించిన పర్యటనల్లో చోటుచేసుకున్న ఘటనలపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని హోంమంత్రి డిమాండ్ చేశారు. రైతులకు అండగా నిలబడాల్సిన సందర్భాలను రాజకీయ ప్రదర్శనలుగా మార్చడం వల్ల రైతులకు మేలు జరుగుతుందా అని ప్రశ్నించారు. “రైతు కంటతడి తుడవడానికి వెళ్తున్నారు? రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించడానికి వెళ్తున్నారా? రైతులు పేరుతో నిర్వహించే కార్యక్రమాల్లో రైతులకే నష్టం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు” అని ప్రశ్నించారు. పొగాకు రైతుల పరామర్శ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో రాళ్ళు, చెప్పులు విసిరిన ఘటనలు, మహిళా పోలీసుల విధులకు ఆటంకం కలిగించినట్లు వచ్చిన ఆరోపణలను జగన్ ఖండించారా అని ప్రశ్నించారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేసిన వారిని పరామర్శించడం ద్వారా సమాజానికి ఎలాంటి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. మహిళల భద్రత గురించి మాట్లాడే నాయకులు ముందుగా మహిళా పోలీసులకు, సాధారణ మహిళలకు గౌరవం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసిన కఠిన చర్యలు చేపడుతోందని హోంమంత్రి అనిత తెలిపారు. యువతను మాదకద్రవ్యాల నుంచి కాపాడేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్న సమయంలో, నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల పరామర్శల ద్వారా సమాజానికి ఎలాంటి సంకేతం ఇస్తున్నారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. “జెన్ జి నా వెనుక ఉందని చెప్పడం కాదు.. ఆ జెన్ జి భవిష్యత్తును కాపాడాలి. యువత చేతిలో గంజాయి కాదు.. ఉద్యోగం ఉండాలి.. మాదకద్రవ్యాలు కాదు.. నైపుణ్యం ఉండాలి. అదే మా ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అనిత పేర్కొన్నారు. చివరిగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మంత్రి అనిత మాట్లాడుతూ “గతపాలనను చూశారు.. ఈ రెండేళ్ళ కూటమి పాలనను చూస్తున్నారు. ఎవరు అభివృద్ధి చేస్తున్నారు? ఎవరు పెట్టుబడులు తెస్తున్నారు? ఎవరు ఉద్యోగాల కోసం శ్రమిస్తున్నారు? ఎవరి పర్యటనలతో ఉద్రిక్తతలు వస్తున్నాయి? అన్నది ప్రజలే ఆలోచించాలి. మాది అభివృద్ధి రాజకీయమైతే.. అరాచక రాజకీయాలకు ప్రజలే సమాధానం చెప్పాలి” అని పేర్కొన్నారు.



# భక్తులతో తిరుమలకొండ కిటకిట

**తిరుమల, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వరుససెలవులు... ఆపై వారాంతం కలసి రావడంతో ఏడుకొండలు భక్తులతో నిండిపోయింది. గురువారం ఉదయానికి భక్తుల లైన్లు శిలాతోరణం వరకు చేరాయి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకోవడంతో గురువారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. వారాంతం శుక్ర, శని, ఆదివారాలు, తెలంగాణలో సోమవారం కూడా సెలవు కలసి రావడంతో ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-2 క్యూకాంప్లెక్స్ నిండిపోయి భక్తుల క్యూలైన్లు వెలుపలకు చేరాయి. వెలుపల లైన్లల్లో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 20గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఆరేడుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్దంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలు అందిస్తున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారి సేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 55వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# కృష్ణా డెల్టా, హంద్రీనీవా, కెసి కెనాల్‌కు తక్షణమే నీరు వదలాలి

**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కృష్ణా డెల్టా, హంద్రీనీవా మరియు కేసీ కెనాల్‌కు వెంటనే సాగునీటిని విడుదల చేయాలని పలు రైతు సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు వై. కేశవరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యలమందారావు, అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్.వి.వి. సత్యనారాయణ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు అనుమోలు సురేంద్రనాథ్ బెనర్జి తదితరులు కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు. కృష్ణా డెల్టా సంప్రాదాయకంగా వరి, చెరకు పంటలపై ఆధారపడి ఉందని బాపట్ల, గుంటూరు, కృష్ణా, ఏలూరు, ప్రకాశం జిల్లాల్లో దాదాపు 13 లక్షల ఎకరాల్లో వరి పంటే ప్రధాన జీవనాధారమని, సాగునీరు ఇవ్వకపోతే రైతాంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడటమే కాకుండా, లక్షలాది మంది వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోతారని విన్నవించారు.

# ఎల్‌నినోతో పాడిపరిశ్రమపై పెనుప్రభావం

## • ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో వెబినార్‌లో పలువురు వక్తలు



**తిరుపతి(విద్య), ఆగస్టు 6 ప్రభాతవార్త:** పశుసంపద, కోళ్ల ఉత్పత్తిపై ఎల్‌నినో చూపే ప్రతికూల ప్రభావాలను ఎదుర్కొనేందుకు వీలుగా శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (ఎస్వీవీయూ) ఆధ్వర్యంలో రెండు రోజుల ఆన్‌లైన్ వెబినార్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. పశుసంపద, కోళ్లపై ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనే వ్యూహాలు అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయి పశువైద్యులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, వర్సిటీ అధ్యాపకులు, ప్రగతిశీల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విస్తరణ సంచాలకులు డాక్టర్ బి. శోభామణి స్వాగత ప్రసంగం చేస్తూ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే ఎల్‌నినో వల్ల దేశంలో నైరుతి రుతుపవనాలు బలహీనపడతాయని వివరించారు. దీని ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగి, ముఖ్యంగా అధిక పాలదిగుబడి ఇచ్చే పశువులు తీవ్ర వేడి ఒత్తిడికి (హీట్ స్ట్రెస్) గురవుతాయని తెలిపారు. వేడి ఒత్తిడి వల్ల కేవలం పాల దిగుబడి తగ్గడమే కాకుండా పాలలో కొవ్వు శాతం పడిపోవడం, సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గడం, గర్భస్రావాలు కావడం, తక్కువ బరువుతో దూడలు పుట్టడం వంటి దీర్ఘకాలిక సమస్యలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.వర్సిటీ గౌరవ ఉపకులపతి డాక్టర్ జె.వి. రమణ మాట్లాడుతూ ఎల్‌నినో తీవ్రత వల్ల పచ్చిమేత, పొడి మేత, దాణా కొరత ఏర్పడి, వాటి ధరలు విపరీతంగా పెరుగుతాయని పేర్కొన్నారు. బలహీనమైన రుతుపవనాల వల్ల ఇప్పటికే ఉన్న మేత కొరత మరింత తీవ్రమై రైతులపై ఆర్థిక భారం పడుతుందని వివరించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి. దామోదర్ నాయుడు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాలను తగ్గించి పశుసంపదను కాపాడుకునేందుకు అవసరమైన శాస్త్రీయ పద్ధతులను రైతుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. సదస్సులో వర్సిటీ ప్రముఖ అధ్యాపకులు పశువులు, పౌల్ట్రీ పరిశ్రమలో ఆశ్రయ నిర్వహణ, మేత మేనేజ్‌మెంట్, వ్యాధుల నియంత్రణ వంటి కీలక అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా వివరించారు. ఈ వెబినార్ కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగుతుందని, మొదటి రోజు సదస్సుకు విశేష స్పందన లభించిందని విస్తరణ సంచాలకులు డాక్టర్ బి.శోభామణి వెల్లడించారు.

# మరో రెండు ఎయిమ్స్ ఇవ్వండి

## కేంద్ర మంత్రి జెపి నడ్డాకు ఎంపి లింగమనేని రమేశ్ వినతి



**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు మరో రెండు కొత్త ఎయిమ్స్ (ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) మంజూరు చేయాలని, జనసేన పార్టీ రాజ్యసభ సభ్యుడు లింగమనేని రమేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రస్తుతం సేవలందిస్తున్న మంగళగిరి ఎయిమ్స్‌ను పూర్తిస్థాయి జాతీయ స్థాయి అత్యుత్తమ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ మేరకు ఆయన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డాకు గురువారం వినతిపత్రాన్ని సమర్పించారు.

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు ఐదు కోట్ల జనాభాకు ఒకే ఒక ఎయిమ్స్ సరిపోవడం లేదని ఎంపీ లింగమనేని రమేష్ వివరించారు. భౌగోళిక విస్తృతిని, ప్రాంతీయ అవసరాలను పరిగణనలోకి తీసుకుని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ఒక్కొక్కటి చొప్పున ఎయిమ్స్ మంజూరు చేయాలని ఆయన కోరారు. గుండె జబ్బులు, క్యాన్సర్, న్యూరో, అవయవ మార్పిడి, అత్యవసర ట్రామా కేర్ వంటి వైద్య సేవల కోసం ఈ ప్రాంత ప్రజలు వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని, ఈ ఇబ్బందులను తొలగించాలంటే ఆయా ప్రాంతాల్లో కొత్త ఆస్పత్రుల నిర్మాణం అవసరమని పేర్కొన్నారు.

గతంలో జమ్మూ కశ్మీర్, బిహార్ వంటి చోట్ల ఒకటికి మించి ఎయిమ్స్ సంస్థలను కేంద్రం మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఎపికి కూడా అదే ప్రాతిపదికన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న మంగళగిరి ఎయిమ్స్‌ను మరింత విస్తరించి కాంప్రహెన్సివ్ క్యాన్సర్ సెంటర్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఇన్‌స్టిట్యూట్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోసైన్సెస్, అడ్వాన్స్‌డ్ కార్డియాక్ కేర్ సెంటర్‌లతోపాటు మరిన్ని పడకలు, బోధనా సిబ్బందిని కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో ఉచిత, నాణ్యమైన వైద్య సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధాన్ మంత్రి స్వస్థ్య సురక్ష యోజన తదుపరి విడతలో ఈ ప్రతిపాదనలకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర మంత్రి నడ్డాను లింగమనేని రమేశ్ కోరారు.

# దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో 70 స్టేషన్ల అభివృద్ధి పనులు

## దక్షిణ తీర రైల్వే రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్



**గుంతకల్ రైల్వే, ఆగస్టు 4 ప్రభాతవార్త:** దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ మీడియాతో మాట్లాడుతూ, జూన్-2026 నుండి జోన్ పనితీరుపై వివరాలు వెల్లడించారు. 2026 జూన్ 1 నుంచి కార్యకలాపాలు ప్రారంభించిన దక్షిణ తీర రైల్వే కొత్త రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించిన సవాళ్లను విజయవంతంగా కేవలం రెండు నెలల కార్యకలాపాల్లోనే విశేష విజయాలు సాధించిన అధిగమిస్తూ మౌలిక సదుపాయాల అభివృద్ధి, భద్రత, ప్రయాణికుల సేవలు, కార్యనిర్వహణలో విశేష పురోగతి సాధించింది. కొత్త జోన్ ఏర్పాటులో మౌలిక సదుపాయాల నిర్మాణం, సిబ్బంది నియామకం, ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు, బడ్జెట్ కేటాయింపు, ప్రాజెక్టుల పునర్విభజన, నియంత్రణ వ్యవస్థల ఏర్పాటు, కార్యాచరణ నియమావళి అమలు వంటి అనేక కీలక పనులు చేపట్టబడ్డాయి. ప్రస్తుతం ఈ జోన్‌లో నాలుగు డివిజన్లు ఉండగా, మొత్తం 3,532 రూట్ కిలోమీటర్లు, 6,455 ట్రాక్ కిలోమీటర్లు (టికెయం) పరిధిలో సేవలు అందిస్తోంది. వార్షిక మూల ఆదాయం సుమారు రూ.15,500 కోట్లు, సరుకు రవాణా 100 మిలియన్ టన్నులకు పైగా ఉండనుంది. ఈ జోన్ పరిధిలో 7 లోకో షెడ్లు, 3 వర్క్‌షాప్‌లు, 7 కోచింగ్ డిపోలు, 4 ఫ్రైట్ డిపోలు, నాలుగు ప్రధాన నౌకాశ్రయాలు ఉన్నాయి. జోన్ ఏర్పడిన నాటి నుంచే భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చారు. గత రెండు నెలల్లో సీనియర్ అధికారులు సుమారు 1,700 రూట్ కిలోమీటర్లు (3,000 ట్రాక్ కిలోమీటర్లు) పరిశీలించి, మౌలిక సదుపాయాలు, ప్రజల అవసరాలు, కొనసాగుతున్న పనులు, భద్రతా ప్రమాణాలను సమీక్షించారు. ప్రస్తుతం 5 కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులు, 24 మల్టీట్రాకింగ్ పనులు సుమారు రూ.54,479 కోట్ల వ్యయంతో అమలులో ఉన్నాయి. అదనంగా రూ.70,865 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రణాళిక దశలో ఉన్నాయి. అలాగే భద్రత, రహదారి అనుసంధానాన్ని మెరుగుపరచేందుకు 300కు పైగా రోడ్ ఓవర్ బ్రిడ్జిలు (ఆర్‌ఓబి), అండర్ బ్రిడ్జి(ఆర్‌యుబి)లు నిర్మాణంలో ఉన్నాయి. రాజమహేంద్రవరంలో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా రైల్వే ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష చేపట్టింది. కేవలం రెండు నెలల్లోనే విశాఖపట్నం యార్డ్ రీమోడలింగ్ ప్రాజెక్టుకు రూ.300 కోట్ల ఆమోదం లభించింది. ఇందులో అదనంగా ఆరు లైన్లు, 8 నుంచి 14 వరకు ఆరు కొత్త ప్లాట్‌ఫారాలు, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్, ప్లాట్‌ఫారాల విస్తరణ వంటి పనులు ఉన్నాయి. అలాగే రూ.1,205 కోట్లతో గుంతకల్-బళ్లారి నాలుగు లైన్ల ప్రాజెక్టు, తిరుపతిలో రూ.20 కోట్ల విలువైన రద్దీ నిర్వహణ సదుపాయాలు కూడా ఆమోదం పొందాయన్నారు. నర్సాపూర్-విజయవాడ, గరుడబల్లి-విశాఖపట్నం యార్డ్ రీమోడలింగ్ పనులు పూర్తయ్యాయి. నెల్లూరు-తెలమంచి సెక్షన్‌లో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ విస్తరించబడింది. దాదాపు 100 లోకోమోటివ్‌లలో ‘కవచ్’ భద్రతా వ్యవస్థ అమర్చగా, ఈ ఏడాది చివరి నాటికి తొలి 100 కిలోమీటర్ల కవచ్ సెక్షన్ ప్రారంభం కానుంది. ప్రయాణికుల సౌకర్యాల అభివృద్ధిలో భాగంగా రాయనపాడు, మంగళగిరి, కంభం అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభించబడ్డాయి. మరో 70 స్టేషన్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాల్లో రద్దీ తగ్గించేందుకు మూడో, నాలుగో రైల్వే లైన్లు, సింహాచలం నార్త్, రేణిగుంట యార్డ్‌ల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 4 ట్రైన్‌ఆన్‌డిమాండ్ సేవలను రెగ్యులర్ రైళ్లుగా మార్చారు. 76 ప్రత్యేక రైళ్లు నడిపి దాదాపు 86 వేల మంది ప్రయాణికులకు సేవలందించారు. 408 అదనపు కోచ్‌లు జతచేయడంతో పాటు సింహాద్రి ఎక్స్‌ప్రెస్, గుంటూరు-వికారాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఐసీఎఫ్ కోచ్‌ల నుంచి ఆధునిక ఎల్‌హెచ్‌బీ కోచ్‌లుగా మార్చారు.

విజయవాడ రైల్వే స్టేషన్‌లో స్లీపింగ్ పాడ్స్, విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో “డెక్కన్ చాయ్స్ ప్రీమియం క్యాటరింగ్ సేవలు ప్రారంభించారు. రైల్వే రక్షణ దళం (ఆర్‌పిఎఫ్) మొదటి రెండు నెలల్లో 28ఎన్‌డిపిఎస్ కేసులను గుర్తించి, రూ.2.37 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో విస్తృత పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 5,152 మంది నిబంధనల ఉల్లంఘనదారులపై చర్యలు తీసుకుంది.

కొత్త జోన్ ఏర్పాటు సవాళ్ల మధ్య కూడా దక్షిణ తీర రైల్వే రూ.671 కోట్ల ప్రయాణికుల ఆదాయం, 2.94 కోట్ల మంది ప్రయాణికులు, 3 శాతం వార్షిక వృద్ధి, మొత్తం రూ.2,493 కోట్ల ఆదాయం సాధించి దేశంలోని అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రైల్వే జోన్లలో ఒకటిగా నిలిచింది. ‘స్లిమ్ అండ్ స్మార్ట్ రైల్వే హెడ్‌క్వార్టర్స్’ లక్ష్యంతో తొలి రోజు నుంచే ఈఆఫీస్ విధానాన్ని అమలు చేసింది. రైల్వే మహిళా సంక్షేమ సంఘం, క్రీడా సంఘం, సాంస్కృతిక సంఘం, గుర్తింపు పొందిన కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని మొక్కలు నాటి ఘనంగా నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణపై తన నిబద్ధతను చాటుకుందన్నారు. ఈ సమావేశంలో చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ వై.బాలాజీ కిరణ్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్‌స్ట్రక్షన్) అంకుష్ గుప్తా, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ బీఎస్‌కే రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె.సాంబశివరావు, ఐజీ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ ఏ.కే. సిన్హా, చీఫ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ షిఫాలి కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ టెలికాం ఇంజనీర్ ఓ.వి. సురేష్ కుమార్, ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వైజర్ డా. పూడి హరిప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

7-8Pg5.qxd:7-8Pg5.qxd 1/1/02 6:05 AM Page 1



# నీట్‌లో పెన్, పేపర్‌కు స్వస్తి!




## సుప్రీంకోర్టుకు కేంద్రం అఫిడవిట్ దాఖలు

### పేపర్ లీక్‌ల నిర్మూలనకు చర్యలు

### 19వ తేదీకి విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** పేపర్ లీక్‌లు, వ్యవస్థాగత వైఫల్యాలను తొలగించేందుకు జాతీయ అర్హతప్రవేశ పరీక్ష (నీట్) నిర్వహణలో సమగ్ర మార్పులు చేపట్టినట్లు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. జస్టిస్ పిఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం ముందు దాఖలు చేసిన ఒక అఫిడవిట్‌లో, విద్యా మంత్రిత్వ శాఖ ఈ సంస్కరణల లక్ష్యం సంస్థాగత స్మృతిని పరిరక్షించడం, పరీక్ష భద్రతను బలోపేతం చేయడం, భవిష్యత్తులో పేపర్ లీక్‌లు లేదా ఇతర అవకతవకల ఘటనలను నివారించేందుకు ఒక పటిష్టమైన, సంస్థాగతమైన వ్యవస్థను సృష్టించడమేనని పేర్కొంది. భవిష్యత్తులో నీట్ పరీక్షలను ఎలా నిర్వహిస్తారు, రాబోయే సంవత్సరాలలో పరీక్షా ప్రక్రియలను మెరుగుపరచడానికి నియంత్రణ సంస్థలు సంస్థాగత స్మృతిని ఎలా నిర్మించి, నిలుపుకుంటాయో వివరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ మే 29న సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశానికి అనుగుణంగా ఈ అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ అఫిడవిట్‌లో ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షా నియమావళి, ఇంకా ఎన్‌టిఎ ప్రవేశపెట్టిన ఇతర భద్రతా చర్యలకు సంబంధించిన వివరాలు ఉన్నట్లు తెలుస్తోంది. విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ పరీక్షల ఏజెన్సీని పర్యవేక్షిస్తుండగా, పరీక్షల ఇండెంటింగ్ ఏజెన్సీ అయిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతరపున ఎన్టీఏ నీట్ పరీక్షను నిర్వహిస్తుందని ప్రభుత్వం తెలిపింది. నీట్‌యుజి 2026 పేపర్ లీక్‌పై కొనసాగుతున్న సిబిఐ దర్యాప్తు యోగ్యతల గురించి అఫిడవిట్‌లో వ్యాఖ్యానించలేదని కూడా పేర్కొంది. ప్రశ్నాపత్రాల లీకులు, నకిలీ గుర్తింపు, కంప్యూటర్ వ్యవస్థలను తారుమారు చేయడం, ఇతర పరీక్షలకు సంబంధించిన నేరాలను నేరంగా పరిగణించిన 2024 చట్టాన్ని విస్తరిస్తూ, పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ చట్టం, 2026 ద్వారా పరీక్షల మోసానికి వ్యతిరేకంగా పార్లమెంట్ చట్టపరమైన వ్యవస్థను మరింత బలోపేతం చేసిందని కేంద్రం తెలిపింది. అనుభవం, డేటా, సమాచారాన్ని క్రమపద్ధతిలో ఉపయోగించడం ద్వారా గత పరీక్షల నుండి నేర్చుకోగల బలమైన సంస్థాగత చట్రాన్ని సృష్టించడం, తద్వారా బలహీనతలను తగ్గించి, పర్యవేక్షణను మెరుగుపరచడం ఈ సంస్కరణల ఉద్దేశ్యమని ప్రభుత్వం తెలిపింది. జులై 27న ఏర్పాటు చేసిన హెచ్‌పిటిఎఫ్‌కు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, ఆధార్ రూపశిల్పి నందన్ నీలేకని నేతృత్వం వహిస్తున్నారని పేర్కొంది. పరీక్షల నిర్వహణను సురక్షితం చేయడానికి ఎఐ, బ్లాక్‌చెయిన్‌ను ఉపయోగించడంపై దృష్టి సారిస్తూ, సమగ్ర సంస్కరణలపై మూడు నెలల్లోగా సిఫార్సులను సమర్పించాలని ఈ టాస్క్ ఫోర్స్‌ను ఆదేశించినట్లు అది పేర్కొంది. గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా నిరోధించడానికి, అధికారులు "కొత్త నమూనాగా అభివర్ణించే 10దశల భద్రతా ప్రోటోకాల్‌ను ఎన్‌టిఎ అమలు చేసిందని అఫిడవిట్ తెలిపింది. అనువాద దశలో లీకేజీలను నివారించడానికి, ప్రభుత్వం ప్రాథమిక ముసాయిదా కోసం 'ఎయిర్‌గ్యాప్డ్ (ఆఫ్‌లైన్) ఎఐ వ్యవస్థలను ఉపయోగిస్తోందని, ఆ తర్వాత పరిమిత మానవ ధ్రువీకరణ జరుగుతుందని అది పేర్కొంది. ప్రస్తుతం ప్రతి ప్రశ్నపత్రం, ఓఎంఆర్ షీట్‌పై ఒక నిర్దిష్ట అభ్యర్థికి సంబంధించిన ప్రత్యేక క్రమ సంఖ్య ఉంటుందని అదితెలిపింది. ప్రశ్నపత్రాలను ఆరు పొరల ట్యాంపర్ ఎవిడెంట్ ప్యాకేజింగ్‌లో ఉంచారు, ఇందులో కేవలం కత్తిరించి మాత్రమే తెరవగల వన్‌టైమ్‌యూజ్ తాళాలతో కూడిన స్టీల్ ట్రంకులుకూడా ఉన్నాయని అది పేర్కొంది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ చట్టం, 2026 ప్రకారం, ఇప్పుడు 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 1 కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉందని అఫిడవిట్‌లో పేర్కొంది.

**కేంద్రం అఫిడవిట్‌పై విచారణను 19కి వాయిదా**

జెఇఇ (మెయిన్స్ మరియు అడ్వాన్స్‌డ్) తరహాలో నీట్ యుజి పరీక్షను పెన్‌అండ్‌పేపర్ విధానం నుండి కంప్యూటర్ ఆధారిత విధానానికి మార్చడంపై చురుగ్గా పరిశీలిస్తున్నట్లు కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్‌పై, డాక్టర్ల సంఘంతో సహా పిటిషనర్లు తమ సమాధానాలను దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ అంశాన్ని ఆగస్టు 19న విచారిస్తామని, కేంద్రం దాఖలు చేసిన కౌంటర్‌అఫిడవిట్‌పై పిటిషనర్లు తమ సమాధానాలను దాఖలు చేయవచ్చని జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరధేలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఎఫ్ఎఐఎంఎ) తరపున హాజరైన న్యాయవాది తన్వి దూబే ధర్మాసనానికి ఒక విషయాన్ని వివరించారు.

ఒకవేళ కంప్యూటర్ ఆధారిత విధానానికి మారే ప్రణాళిక ఏదైనా ఉంటే, దానిని వీలైనంత త్వరగా అమలు చేయాలి. ఎందుకంటే ప్రస్తుతం విద్యార్థుల సన్నద్ధత పెన్‌అండ్‌పేపర్ విధానం ఆధారంగానే సాగుతోంది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పిన ధర్మాసనం, సంబంధిత పక్షాలను తమ సమాధానాలు, సూచనలను దాఖలు చేయాలని కోరింది.



# అమెరికా మళ్లీ దాడులు చేస్తే పశ్చిమాసియా అగ్నిగుండమే

## - ఇరాన్ హెచ్చరిక

**టెహ్రాన్, ఆగస్టు 6:** తమ దేశంలోని విద్యుత్ గ్రిడ్లు, వంతెనలు, పౌర మౌలిక సదుపాయాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభిస్తే చూస్తూ ఊరుకోబోమని ఇరాన్ స్పష్టం చేసింది. మొత్తం పశ్చిమాసియా ప్రాంతాన్ని అగ్నిగుండంగా మార్చేస్తామని హెచ్చరించింది. ఇక హార్ముజ్‌లో సమన్వయంపై ఒమన్‌తో అంగీకారానికి వచ్చినట్లు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ వెల్లడించారు. మూడో పక్షం (అమెరికాను ఉద్దేశిస్తూ) జోక్యం లేకుంటే త్వరలో సంయుక్త ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు. దీంతో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధి తిరిగి పూర్తిగా తెరుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**అణ్వాయుధాలను అనుమతించం: ట్రంప్**

మరోవైపు పశ్చిమాసియాలోని పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. ఇరాన్‌తో చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అయితే, ఆ దేశం అణ్వాయుధాలు తయారు చేసేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని పునరుద్ఘాటించారు. తమ సైనిక చర్యలతో టెహ్రాన్ బలహీనపడిందన్నారు. ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నాయన్నారు. వెనుజులాతో అనుసరించిన విధానాన్నే ఇరాన్ విషయంలోనూ అమలు చేస్తున్నామని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అమెరికాను ఇప్పుడు టెహ్రాన్ గౌరవిస్తోందని.. తమ చర్యలు ఫలించాయని వ్యాఖ్యానించారు.

# పెళ్లైన 7 రోజులకే విడాకులు

## ఇండోర్ ఫ్యామిలీ కోర్టు మంజూరు

**ఇండోర్, ఆగస్టు 6:** మధ్యప్రదేశ్‌లో నూతన వధూవరులు పెళ్ళైన కేవలం ఏడు రోజులకే చట్టబద్ధంగా తమ వివాహ బంధానికి ముగింపు పలికారు. కోర్టు విచారణల ప్రకారం, పెళ్లికి ముందు తాను వేరొకరితో సంబంధంలో ఉన్నానని, తన కుటుంబ సభ్యులే బలవంతంగా ఈ పెళ్లి చేశారని వధువు అత్తగారింటికి చేరిన వెంటనే వెల్లడించడంతో వారి వివాహ బంధం విచ్ఛిన్నమైంది. వరుడి కుటుంబం ఫ్యామిలీ కోర్టులో పరస్పర విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసింది. కౌన్సెలింగ్ సెషన్‌లు, విచారణలు, న్యాయపరమైన ప్రక్రియల కారణంగా విడాకుల కేసులకు సాధారణంగా కనీసం 18 నెలల సమయం పడుతుందని ఫ్యామిలీ కోర్టు న్యాయవాది వర్షా గుప్తా తెలిపారు.

అయితే, వివాహ బంధాన్ని కొనసాగించే అవకాశం లేదని ఇరు పక్షాలు అంగీకరించడంతో, న్యాయస్థానం ఈ కేసును భిన్నంగా పరిగణించింది. "పెళ్లికి ముందు వధువుకు మరో సంబంధం ఉందని, పెళ్లి జరిగిన వెంటనే ఆ విషయాన్ని తన అత్తమామలకు తెలియజేసిందని కోర్టు పరిగణనలోకి తీసుకుంది. భర్తకు, అతని కుటుంబానికి విడాకులపై ఎలాంటి అభ్యంతరం లేకపోవడంతో, కోర్టు ఏడు రోజుల్లోనే డిక్రీని జారీ చేసింద్ధి అని గుప్తా అన్నారు. సుప్రీంకోర్టు 'వివాహం కోలుకోలేని విధంగా విచ్ఛిన్నమైత్తే అనే సూత్రంపై ఆధారపడి, దంపతుల మధ్య రాజీకి ఆస్కారం లేదని ఫ్యామిలీ కోర్టు నిర్ధారించిందని గుప్తా తెలిపారు. కోర్టు తక్షణమే వివాహాన్ని రద్దు చేయాలని నిర్ణయించడంతో, ఇరుపక్షాలు సంవత్సరాల తరబడి ఎడబాటు, సుదీర్ఘ న్యాయ ప్రక్రియల నుండి తప్పించుకున్నారు.

# దక్షిణ ఫిలిప్పీన్స్‌లోభూకంపం

## రిక్టర్ స్కేలుపై 6.3 తీవ్రత నమోదు

**మనీలా, ఆగస్టు 6:** దక్షిణ ఫిలిప్పీన్స్ తీరంలో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించిందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మధ్యాహ్నం 12:14 గంటలకు సరంగాని అనే చిన్న ద్వీపానికి నైరుతి దిశలో 32 కిలోమీటర్ల దూరంలో సంభవించిన ఈ భూకంపం సునామీ హెచ్చరికను జారీ చేయలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు తక్షణ నివేదికలు ఏవీ లేవు. ప్రభుత్వ రాయితీని అందుకోవడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడిన సమయంలో భూకంపం సంభవించిందని సరంగాని ద్వీప రక్షకుడు హార్లీ సారో ఏఎఫ్‌పీకి తెలిపారు. ఈ భూకంపం 62 కిలోమీటర్ల లోతులో సంభవించినట్లు పేర్కొంది. సమీపంలోని మిండనావో ద్వీపంలో జూన్ 8న సంభవించిన శక్తివంతమైన భూకంపం భవనాలను కూల్చివేసి, కొండచరియలు విరిగిపడటానికి కారణమై, కనీసం 76 మంది మరణానికి కారణమైన తర్వాత ఈ భూకంపం సంభవించింది.



# బయో ఎనర్జీ పథకం గోబర్‌ధన్‌కు రూ.23,731కోట్లు

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకం గోబర్ ధన్ పథకం కింద సిబిజి పథకాన్ని 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2035-36 వరకు అమలు చేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈమేరకు కీలక తీసుకున్నారు. మొత్తం రూ.23,731 కోట్ల వ్యయంతో చేపట్టనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశ భవిష్యత్ ఇంధన అవసరాల్లో కంప్రెస్డ్ బయోగ్యాస్ కీలక పాత్ర పోషించేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. కేబినెట్ భేటీ తర్వాత కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, చెరకు పరిశ్రమల నుంచి వచ్చే ప్రెస్‌మడ్, మున్సిపల్ సేంద్రియ వ్యర్థాలు, ఇతర జీవ పదార్థాలను శుద్ధ ఇంధనం, సేంద్రియ ఎరువు, గ్రామీణ ఆదాయం, ఆర్థిక విలువగా మార్చడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని కేంద్రమంత్రి తెలిపారు. పరిశుభ్రమైన ఇంధన రంగంలో భారత్‌కు ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం కింద కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తికి హామీతో కొనుగోలు, స్థిరమైన ధరలు, మూలధన సబ్సిడీ, పైప్‌లైన్ అనుసంధానం, రుణ సదుపాయాలు, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలను ఒకే వేదికపైకి తీసుకురానున్నారు. దీంతో దేశంలో సిజిబి ఉత్పత్తి దాదాపు పది రెట్లు పెరగడంతో పాటు ప్రైవేట్ పెట్టుబడులు కూడా పెరుగుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ పథకం ఇప్పటికే అమలులో ఉన్న సతత్, సేంద్రియ ఎరువుల మార్కెట్ అభివృద్ధి పథకం, బయోమాస్ అగ్రిగేషన్ మెషినరీ, పైప్‌లైన్ మౌలిక వసతుల అభివృద్ధి, జాతీయ బయోఎనర్జీ కార్యక్రమం కింద సీబీజీ ప్లాంట్లకు అందిస్తున్న కేంద్ర ఆర్థిక సహాయం వంటి పథకాలకు కొనసాగింపుగా ఈ పథకం అమలు కానుంది. ఈ పథకాల ద్వారా ఇప్పటికే దేశంలో 200కుపైగా సిజిబి ప్లాంట్లు ప్రారంభమయ్యాయని ప్రభుత్వం తెలిపింది. ఉత్పత్తి, కొనుగోలు వ్యవస్థలు, సేంద్రియ ఎరువుల విలువ శ్రేణి బలోపేతం కావడంతో పాటు వివిధ ప్రాంతాల్లో సిజిబి వినియోగ సాధ్యత కూడా నిరూపితమైందని వివరించింది. పెట్రోలియం, సహజవాయు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలయ్యే ఈ గోబర్‌ధన్ పథకం ద్వారా సిజిబి ఉత్పత్తి నుంచి పంపిణీ వరకు మొత్తం వ్యవస్థను ఒకే జాతీయ విధానంలోకి తీసుకురానున్నారు. దేశంలో రవాణా, గృహ, పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో సహజవాయువు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సిజిబి ఆ అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందనిమంత్రి తెలిపారు. సహజ వాయువుతో రసాయనికంగా సమాన లక్షణాలు కలిగిన సిజిబిని ప్రస్తుతం ఉన్న గ్యాస్ నెట్‌వర్క్‌లోనే వినియోగించవచ్చని దీంతో దిగుమతి చేసుకునే శిలాజ ఇంధనాలపై ఆధారపడటం తగ్గుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ప్రతి సిజిబి ప్లాంట్ ద్వారా ముడి పదార్థాల సేకరణ, రవాణా, ప్లాంట్ నిర్వహణ, సేంద్రియ ఎరువుల తయారీ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, హరిత గృహ వాయువుల ఉద్గారాల తగ్గింపు వంటి అంశాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

# 65 దేశాల్లో ప్రధాని మోడీ పర్యటనలు, 316 ఒప్పందాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రధాని నరేంద్రమోడీ 2021 నుంచి ఇప్పటివరకు 44 విదేశీ పర్యటనలపరంగా 65 దేశాలను సందర్శించినట్లు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ రాజ్యసభలో గురువారం వెల్లడించింది. ఈ పర్యటనల సందర్భంగా మొత్తం 316 ద్వైపాక్షిక, బహుళపాక్షిక ఒప్పందాలు జరిగాయని తెలిపింది.ప్రధాని విదేశీ పర్యటనలు భారత్‌కు ఇతర దేశాలతో ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ పర్యటనల ద్వారా సాంకేతికత, ఆవిష్కరణలు, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన సహకారం, సరఫరా గొలుసుల బలోపేతం వంటి పలు రంగాల్లో భాగస్వామ్యాలు విస్తరిస్తున్నాయని వెల్లడించింది.విదేశాంగ శాఖ పార్లమెంట్‌కు సమర్పించిన వివరాల ప్రకారం, 2021లో ప్రధాని విదేశీ పర్యటనలపై రూ.36.18 కోట్లు ఖర్చు కాగా, 2022లో అది రూ.55.81 కోట్లకు పెరిగింది. 2023లో ఖర్చు గణనీయంగా పెరిగి రూ.102.12 కోట్లకు చేరగా, 2024లో స్వల్పంగా తగ్గి రూ.100.58 కోట్లుగా నమోదైంది. ఆ ఏడాది రష్యా, ఉక్రెయిన్, అమెరికా, బ్రెజిల్ తదితర 16 దేశాలను ప్రధాని సందర్శించారు. 2022 మే నుంచి డిసెంబర్ 2024 మధ్య కాలంలో ప్రధాని మోడీ చేసిన 38 విదేశీ పర్యటనలకు దాదాపు రూ.258 కోట్లు వ్యయ మైనట్లు ప్రభుత్వం తెలిపింది. వీటిలో జూన్2023లో అమెరికా పర్యటన అత్యధికంగా రూ.22.89 కోట్లు ఖర్చు కాగా, 2024 సెప్టెంబర్‌లో అమెరికా పర్యటనకు రూ.15.34 కోట్లు వ్యయమైంది. 2025లో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్య తలు చేపట్టిన అనంతరం జరిగిన ప్రధాని అమెరికా పర్యటనకు రూ.16.54 కోట్లు ఖర్చైనట్లు వెల్లడించింది. అదే ఏడాదిలో విదేశీ పర్యటనలపై మొత్తం రూ.67 కోట్లకు పైగా వ్యయమైనప్పటికీ, కొన్ని పర్యటనలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు ఇంకా పూర్తి కాలేదని, ఈ గణాంకాలు తాత్కాలికమైనవని తెలిపింది.2026లో ఇప్పటివరకు ప్రధాని మోడీ 13 దేశాలను సందర్శించగా, నార్వే పర్యటన అత్యధిక వ్యయంతో నిలిచింది. ఈ పర్యటనకు రూ.12.46 కోట్లకు పైగా ఖర్చైనట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. 2021 ఏప్రిల్ నుంచి 2025 డిసెంబర్ వరకు భారత్‌కు మొత్తం 381.8 బిలియన్ అమెరికన్ డాలర్ల ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు వచ్చినట్లు విదేశాంగ శాఖ రాజ్యసభకు తెలిపింది.

# క్యా బోల్తీ పబ్లిక్ పేరిట జనంలోకి సిజెపి: దీప్కే

**శంభాజీనగర్, ఆగస్టు 6:** కాక్‌రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే కీలక ప్రకటన చేశారు. క్యా బోల్తీ పబ్లిక్ పేరుతో దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ ప్రచారం ద్వారా ప్రజల్ని నేరుగా కలిసి వారి సమస్యలు, దేశ పరిస్థితులపై వారి అభిప్రాయాలను తెలుసుకుంటామని చెప్పారు. మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో జరిగిన పార్టీ కోర్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా మారిందని, దానిని దేశవ్యాప్తంగా ప్రధాన చర్చనీయాంశంగా తీసుకెళ్తామని ఆయన అన్నారు. విద్యా సంస్కరణలపై కూడా ప్రత్యేక దృష్టిసారిస్తామని చెప్పారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యా ఖరీదైందిగా మారిందని, విద్యను లాభార్జన మార్గంగా మార్చారని దానిని తాము మార్చాలని అనుకుంటున్నట్లు చెప్పారు. విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద్రప్రధాన్ రాజీనామా గురించి మాట్లాడుతూ ఆయన రాజీనామా చేయడం ఉద్యమానికి లభించిన అతి పెద్ద విజయమని, గత 10-12 యేళ్లుగా మోడీ ప్రభుత్వం ప్రజల్ని తొక్కిపెట్టి ఉంచిందని, తమ ఉద్యమంతో ప్రజల్లో భయం పోయిందని, ప్రజలు మరింతగా వీధుల్లోకివచ్చి తమ హక్కులకోసం పోరాడతారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్, గాంధీ, నెహ్రూ కలలుగన్న అభివృద్ధి చెందిన భారత నిర్మాణమే తమ లక్ష్యమని దీప్కే అన్నారు.



# తెహల్కా మాజీ ఎడిటర్ తేజ్‌పాల్‌కు పదేళ్లు జైలు

## బాంబే హైకోర్టు తీర్పు



**ముంబై, ఆగస్టు 6:** తన జూనియర్ సహోద్యోగితో 2013లో జరిగిన లైంగిక దాడి కేసులో మాజీ తెహెల్కా ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు బాంబే హైకోర్టు గురువారం 10యేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. భారత శిక్షా స్మృతి (ఐపిసి) కింద అత్యాచారం, ఇతర నేరాలకు పాల్పడినట్లు నిర్ధారించి, ఆయనకు నిర్దోషిగా విడుదల చేయడాన్ని రద్దు చేసి, శిక్షను ఖరారు చేసింది. జస్టిస్‌లు నీలా గోఖలే, అమిత్ జమ్సందేకర్‌లతో కూడిన ధర్మాసనం ఈ శిక్షను ప్రకటించి, జైలు అధికారుల ఎదుట లొంగిపోవడానికి తేజ్‌పాల్‌కు రెండు వారాల సమయం ఇచ్చింది.

అంతకుముందు, తేజ్‌పాల్‌ను అన్ని ఆరోపణల నుంచి నిర్దోషిగా విడుదల చేసిన మపుసాలోని సెషన్స్ కోర్టు మే 2021 తీర్పుపై గోవా ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను జస్టిస్ గోఖలే నేతృత్వంలోని ధర్మాసనం అనుమతించింది. అప్పీల్ విచారణ సందర్భంగా, నిందితుడికి వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాలను అంచనా వేయకుండా, సెషన్స్ కోర్టు బాధితురాలి సంఘటనానంతర ప్రవర్తన, నేపథ్యంపై దృష్టి సారించిందని ప్రాసిక్యూషన్ వాదించింది. ఫిర్యాదుదారు ఆ పత్రిక అప్పటి మేనేజింగ్ ఎడిటర్‌తో ఆరోపణలు చేసిన తర్వాత తేజ్‌పాల్ పంపినట్లు ఆరోపించబడిన క్షమాపణ ఇమెయిల్‌తో సహా, కీలకమైన సాక్ష్యాలను విచారణ కోర్టు విస్మరించిందని కూడా అది సమర్పించింది. ఇరుపక్షాల వాదనల అనంతరం తీర్పును ప్రకటిస్తూ, బాంబే హైకోర్టు తేజ్‌పాల్‌ను ఐపిసిలోని సెక్షన్లు 376(2)(ఎఫ్), 376(2)(కె) (అత్యాచారం), 354ఎ (లైంగిక వేధింపులు), 354బి (మహిళను వివస్త్రను చేసే ఉద్దేశ్యంతో ఆమెపై దాడి చేయడం లేదా నేరపూరిత బలప్రయోగం చేయడం) కింద దోషిగా నిర్ధారించింది. ఆ తర్వాత, శిక్షను ఖరారు చేసే విషయాన్ని తర్వాతకు వాయిదా వేసింది.

శిక్షకు సంబంధించిన విచారణ సందర్భంగా, తేజ్‌పాల్ తరఫు న్యాయవాది, సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు వీలుగా ఎనిమిది వారాల పాటు దోషిగా నిర్ధారించడాన్ని నిలిపివేయాలని కోరారు. ఈ తీర్పు నిర్దోషిగా విడుదల చేయడాన్ని రద్దు చేసిందని, అతనిపై మరో క్రిమినల్ కేసు ఏదీ లేదని ఆయన వాదించారు. జస్టిస్ గోఖలే నేతృత్వంలోని ధర్మాసనాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, తేజ్‌పాల్ కూడా తాను బాధితుడినని నమ్ముతున్నానని, శిక్షను నిర్ణయించేటప్పుడు హైకోర్టు కరుణతో వ్యవహరించాలని అభ్యర్థిస్తూ, కనికరం చూపాలని కోరారు. అనంతరం ధర్మాసనం తుదితీర్పు వెల్లడించింది.

# సంక్షిప్త వార్తలు

## జెన్ జెడ్ నిరసనలు దేశద్రోహం కాదు: మోహన్ భగవత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ జెన్ జెడ్ యువత ఆందోళనలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద యువత ఆధ్వర్యంలోని సదస్సుల్లో ఒకటైన ది రోల్ ఆఫ్ యూత్ ఇన్ యూనైటింగ్ ది వరల్డ్, ది ఇండియన్ వేసదస్సులో పాల్గొన్న ఆయన, జెన్ జెడ్ యువ తను దేశద్రోహులుగా ముద్ర వేయడం సరికాదన్నారు.'జెన్ జెడ్ యువత ఆందోళన చేస్తున్నారంటే వారు దేశవ్యతిరేకులు కారు. వారు మనవాళ్లే మన తదుపరి తరం. వారి సమస్యలను వినాలి, పరిష్కరించాలి' అని భగవత్ పేర్కొన్నారు.

## పాక్ సర్కారుకు సెప్టెంబరు 27 తుదిగడువు

**ఇస్లామాబాద్, ఆగస్టు 6:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పిటిఐ) అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్ అరెస్టు అయి మూడేళ్లవుతోంది. ఈ క్రమంలోనే ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. పాక్ వ్యాప్తగా మళ్లీ నిరసనలు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో 100 మందికిపైగా అరెస్టయ్యారు. ఈ నిరసనలు ప్రధానంగా పిటిఐ అధికారంలో ఉన్న ఖైబర్ ఫఖ్తుంఖ్వాలో ప్రారంభమయ్యాయి.ఆయనకు న్యాయం దక్కకపోతే పాక్ ప్రజలు సెప్టెంబరు 27న ఇస్లామాబాద్‌కు మార్చ్‌గా వస్తారని హెచ్చరించారు.

## అతీక్ అహ్మద్ కుమారుడు ప్రమాదంలో మృతి

**ఝాన్సీ, యుపి, ఆగస్టు 6:** దివంగత గ్యాంగ్‌స్టర్, రాజకీయవేత్త అతీక్ అహ్మద్ చిన్న కుమారుడు ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతీక్ అహ్మద్ ఐదుగురు కుమారులలో చిన్నవాడైన అబాన్ అహ్మద్, ఝాన్సీకి వెళ్తుండగా అతని కారు హైవేపై డివైడర్‌ను ఢీకొనడంతో మరణించాడు. అబన్ తన స్నేహితులతో కలిసి తెల్లటి క్రెటా కారులో ప్రయాణిస్తుండగా ఆ కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కారులోని సోను అనే మరో వ్యక్తి కూడా మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు.

## అప్రూవర్‌గా మారుతానంటూ దర్శన్ కేసు నిందితుడి పిటిషన్

**బెంగళూరు, ఆగస్టు 6:** కన్నడ సూపర్ స్టార్ దర్శన్, ఇతరులు ప్రమేయం ఉన్న రేణుకాస్వామి (అభిమాని) హత్య కేసులో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో 14వ నిందితుడిగా ఉన్న ప్రదోష్, నేరానికి సంబంధించిన వాస్తవాలను వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొంటూ, 'అప్రూవర్‌'గా మారడానికి అనుమతి కోరుతూ నగర కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. ప్రదోష్ గురువారం తన న్యాయవాది ద్వారా 59వ సిసిహెచ్ కోర్టులో దరఖాస్తు సమర్పించాడు. ఈ కేసులోని అన్ని వాస్తవాలను వెల్లడించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అప్రూవర్‌గా మారి కోర్టు నుండి క్షమాభిక్ష పొందాలని కోరుతున్నట్లు అందులో పేర్కొన్నాడు.

## యుపిలో ఏకైక బిఎస్‌పి ఎమ్మెల్యే కన్నుమూత

**లక్నో, ఆగస్టు 6:** ఉత్తరప్రదేశ్‌లోని బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే ఉమాశంకర్ సింగ్ మృతిచెందారు. రస్రా నియోజకవర్గం నుంచి ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు. యూపీ అసెంబ్లీ సామర్థం 403 కాగా, దాంట్లో ఉమాశంకర్ ఒక్కరే బీఎస్పీ పార్టీకి చెందినవారు. బ్రెయిన్ ట్యూమర్‌కు ఆయన చికిత్స తీసుకుంటున్నట్లు తెలిసింది. ఢిల్లీలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో బుధవారం రాత్రి 8.30 నిమిషాలకు ఆయన ప్రాణాలు విడిచినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఉమాశంకర్ మృతి పట్ల సిఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం వ్యక్తం చేశారు. బీఎస్పీ ప్రెసిడెంట్ మాయావతి కూడా ఎమ్మెల్యే మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు.

## రష్యాపై భారీ సంఖ్యలో డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి

**మాస్కో, ఆగస్టు 6:** ఉక్రెయిన్ భారీ సంఖ్యలో డ్రోన్లతో రష్యాపై దాడి చేసింది. యరోస్లావిల్ సిటీపై జరిగిన దాడిలో ఆయిల్ రిఫైనరీ దెబ్బతిన్నది. ఆ నగరం నుంచి దట్టమైన నల్లటి పొగలు వ్యాపిస్తున్నాయి. తమ నగరంపై అతి పెద్ద అటాక్ జరిగినట్లు గవర్నర్ మైఖస్త్రల్ ఎవ్రేవ్ తెలిపారు. సుమారు 92 డ్రోన్లను ధ్వంసం చేసినట్లు ఆయన చెప్పారు. రష్యాలో ఉన్న అతిపెద్ద 5 ఆయిల్ రిఫైనరీల్లో ఇదొకటి. మరో వైపు రష్యా చేసిన దాడిలో బాలక్లియా సిటీలో ముగ్గురు మృతిచెందినట్లు ఉక్రెయిన్ తెలిపింది. 12 మంది గాయపడ్డారు.

7-8Pg6exHMNWJQE.qxd:7-8Pg6exHMNWJQE.qxd 1/1/02 7:24 AM Page 1






# డిఎస్సీపై సిబిఐ విచారణ జరిపించాలని దీక్ష

**తిరుపతి, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీ నియామకాలు ముఖ్యంగా క్రీడా కోటా ఎంపికలపై సిబిఐ వంటి స్వతంత్ర సంస్థతో నిష్పాక్షిక విచారణ జరిపించి నిజానిజాలను ప్రజల ముందుంచాలని వైసిపి నేతలు డిమాండ్ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి నాయకత్వంలో తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షలో మాజీ మేయర్ డాక్టర్ శిరీష, తిరుపతి నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, పార్టీ నాయకులు ఉదయ్‌వంశీ, ఆరే అజయ్, కేతం జయచంద్రారెడ్డి, పసుపులేటి సురేశ్, ప్రవీణ్, ఇమామ్, రాకేశ్. కార్యకర్తలు, యువత, మహిళలు, విద్యార్థులు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.

ఈ రిలే నిరాహార దీక్షలు ఆగస్టు 9 వరకు ప్రతిరోజూ ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనున్నాయని వైసిపి నేతలు తెలిపారు. మెగా డిఎస్సీ నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వేలాది మంది నిరుద్యోగ యువత ఆశలను దెబ్బతీసిందని నేతలు విమర్శించారు. ఈ పరిస్థితికి రాజకీయంగా, పరిపాలనా పరంగా బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.




# క్రీడలతో మానసికోల్లాసం

## • ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. తిరుపతిలో ఈనెల 4 నుండి మూడు రోజుల పాటు జరిగిన 48వ అఖిల భారత ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ అథ్లెటిక్, చెస్ ఛాంపియన్ షిప్, బాల్ బ్యాండ్మిటన్, క్యారమ్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదపడతాయని తెలిపారు. వివిధ క్రీడల్లో పాల్గొని జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యుత్ ఉద్యోగులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల నుంచి వివిధ విద్యుత్ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న 246 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడం గొప్ప విషయమన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు కె.గురవయ్య, కె.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎం.మురళి కుమార్, సిహెచ్ రామచంద్రరావు, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు వి.చంద్రశేఖర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి జి.గంగాధర్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ టిడి కుమార వడివేలు, స్పోర్ట్స్, గేమ్స్ కార్యదర్శి లీలారామ్, పురుషోత్తం, జయప్రకాష్, ముని ప్రసాద్, రమేష్ బాబు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంపియన్ తమిళనాడు:** ఈ టోర్నమెంట్‌లో భాగంగా అథ్లెటిక్స్ విభాగంలో తమిళనాడు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. కర్ణాటక రాష్ట్రం ద్వితీయ స్థానంలోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తృతీయ స్థానంలోనూ నిలిచాయి. ఇక బ్యాడ్మింటన్ పోటీల్లో తమిళనాడు మొదటి స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో ఆంధ్రప్రదేశ్, తృతీయ స్థానంలో కర్ణాటక నిలిచాయి. చెస్ పోటీల్లో తెలంగాణ మొదటి స్థానంలోనూ, కేరళ ద్వితీయ స్థానంలోనూ, ఆంధ్రప్రదేశ్ తృతీయ స్థానంలోనూ నిలిచాయి. ఇక క్యారమ్స్ పోటీల్లో తమిళనాడు మొదటి స్థానంలో నిలవగా, ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానంలోనూ, కర్ణాటక తృతీయ స్థానంలో నిలిచాయి.

# వైసిపి, టిడిపి వర్గాల వాగ్వాదం

## • విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తత

**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. డిఎస్సీ నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆధ్వర్యంలో వైసిపి నేతలు చేపట్టిన నిరాహార దీక్ష తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. దీక్షా వేదిక వద్ద నుంచి మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని వైసిపి నేతలు డిమాండ్ చేయడంతో స్థానిక టిడిపి శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీక్షా శిబిరం వద్దకు చేరుకున్న టిడిపి కార్యకర్తలు టెంట్‌ను తొలగించడంతో రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి క్రమంగా చేయిదాటి ఉభయ పక్షాల కార్యకర్తలు పరస్పరం దాడులకు దిగడంతో హైటెన్షన్ నెలకొంది. అనుమతి లేని దీక్ష చేపట్టారంటూ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణును పోలీసులు అడ్డుకుని, అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉద్రిక్తతలు తగ్గకపోవడంతో, ఘర్షణలను అదుపు చేసేందుకు పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేసారు. చివరికి వారిని అక్కడ నుంచి పంపించారు. విష్ణు, ఇతర నాయకులను పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని టిడిపి ఎమ్మెల్యే బొండా ఉమా తీవ్రస్థాయిలో హెచ్చరించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైసిపి నేతలు చేపట్టిన నిరాహార దీక్ష వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. డిఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు చేయడంపై మండిపడిన ఆయన... అసలు అక్రమాలపై చర్చకు రమ్మంటే వైసిపి నేతలు పారిపోయారని ఎద్దేవా చేశారు. పోలీసుల అనుమతి లేకుండా రోడ్డుపై కూర్చుని చంద్రబాబు, లోకేశ్‌లను బూతులు తిడితే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. "శాంతియుతంగా నిరసన తెలపాలనుకుంటే ధర్నా చౌక్‌లో చేసుకోవాలి. అంతేకానీ రోడ్డుపై కూర్చుని మా నాయకులపై దాడి చేస్తామంటే చూస్తూ ఊరుకోం. తోలుతీస్తాం. వెల్లంపల్లి శ్రీనివాస్ ఎక్కడ కనిపిస్తే అక్కడ కట్టేస్తాం అని హెచ్చరించారు. ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తే ఇకపై సహించేది లేదని, ప్రతిఘటన తప్పదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# రైతులను ఆదుకున్నది మేమే

## • మంత్రి లోకేష్ స్పష్టీకరణ... వీడియో విడుదల

**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** పొగాకు రైతులు సంక్షోభంలో ఉన్న ప్రతీసారి ఆదుకున్నది టీడీపీ ప్రభుత్వమేనని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ప్రస్తుత సంవత్సరంలో టొబాకో బోర్డు లక్ష్యం 131 మిలియన్ కిలోలు కాగా, రైతులు రికార్డు స్థాయిలో ఏకంగా 241 మిలియన్ కిలోల పొగాకును ఉత్పత్తి చేశారన్నారు. అధిక ఉత్పత్తి ఉన్నప్పటికీ సుమారు 100 మిలియన్ కిలోల పొగాకుకు ప్రతి కిలోకు 10 రూపాయల చొప్పున మొత్తం 100 కోట్ల రూపాయలను ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పంపిణీ ప్రక్రియను ఇవాళ నుంచే ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. గతంలోనూ రూ.280 కోట్లు వెచ్చించి 25 మిలియన్ కిలోల బర్లీ పొగాకును కొనుగోలు చేశామన్నారు. అలాగే 2014-15లో మార్కెట్లో ధరలు పడిపోయినప్పుడు కూడా కిలోకు రూ.20 ఆర్థిక సాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. 2019, 2020లలో పొగాకు ధరలు 121, 123 రూపాయలకు పడిపోయినప్పుడు జగన్ ప్రభుత్వం ఒక్క కిలో కూడా కొనుగోలు చేయకుండా రైతులను నడిరోడ్డుపై వదిలేసిందని లోకేశ్ ఆరోపించారు. జగన్ పొగాకు రైతులకు లక్ష రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇచ్చామని చెబుతున్నారే కానీ, క్షేత్రస్థాయిలో తమకు ఎలాంటి రుణం అందలేదని స్వయంగా రైతులే స్పష్టం చేస్తున్న వీడియోను లోకేశ్ విడుదల చేశారు. ఈ వీడియోలో మాజీ సిఎం జగన్‌ను ఉద్దేశించి పొగాకు రైతులకు వడ్డీ లేని రుణాలిచ్చామని మీరు అబద్ధాలు చెప్తుంటే, ఇవ్వలేదని రైతులు మీ ఎదుటే నిలదీస్తున్నారు. పొగాకు రైతులను సంక్షోభంలో ఎల్లప్పుడూ ఆదుకున్నది టీడీపీనే. అదనపు దిగుబడి ఉన్నా, ప్రతి కిలోకు రూ.10 చొప్పున రూ.100 కోట్ల ఆర్థిక సాయాన్ని నేటి నుంచే పంపిణీ చేస్తున్నాం. మీ హయాంలో ధరలు పడిపోతే రైతులను నడిరోడ్డుపై వదిలేశారని మంత్రి లోకేష్ ఎద్దేవా చేసారు.

# తిరుమలలో కర్ణాటక భక్తుడు అదృశ్యం

**తిరుమల, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన కర్నాటక భక్తబృందంలో ఓ భక్తుడు తప్పిపోయినట్లు బాధితులు గురువారం తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఉడిపి జిల్లాకు చెందిన సుందర పూజారి (65) తన కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి గతనెల 27న శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చారు. దర్శనానంతరం ఆలయం వెలుపల సుందర పూజారి కాళ్ల నొప్పితో బాధపడుతుండటంతో, ఆయనను లడ్డూ కాంప్లెక్స్ ఎదుట కూర్చోబెట్టి కుటుంబ సభ్యులు ప్రసాదాలు తీసుకురావడానికి వెళ్లారు. ఆ తరువాత తిరిగి వచ్చి చూడగా ఆయన అక్కడ కనిపించలేదు. కుటుంబ సభ్యులు తిరుమల, తిరుపతి పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలించినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని సిసిటివి ఫుటేజీని పరిశీలించగా సుందర పూజారి బాలాజీ బస్ స్టాండ్ వద్ద ఆరోజు రాత్రి 9.30 గంటలుకు చివరిగా కనిపించినట్లు తరువాత ఆయన ఆచూకీ తెలియలేదు. దీనిపై గురువారం ఆయన అల్లుడు రాఘవేంద్ర పూజారి తిరుమల 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# తిరుపతిలో టిడిపి నేత ఇంటిపై వైసిపి శ్రేణుల దాడి

**తిరుపతి, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి జెబి శ్రీనివాస్ నివాసముంటున్న తిరుచానూరు మార్గంలోని మామిడికాయల మండి సమీపంలో ఉన్న ఆయన ఇంటి పై గురువారం దుండగులు దాడి చేశారు. వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరులు రౌడీషీటర్ బెల్ట్ మురళీ భార్యతోబాటు వైసిపి నేత వాసు యాదవ్ అతని అనుచరులు 30 మంది వరకు కత్తులు, రాడ్లు, రాళ్లతో దాడికి పాల్పడి వీరంగం సృష్టించారనేది జెబి వర్గం ఆరోపిస్తోంది. ఆ సమయంలో జెబి శ్రీనివాస్ ఇంట్లో ఉండగానే ఈ పరిస్థితి నెలకొందని టిడిపి వర్గాలు తెలిపాయి. ఊహించని పరిణామంతో బయటకు వచ్చిన జెబి వ్యక్తిగత సహాయకులపై దాడికి దిగారని, వైనం రాఘవేంద్ర, లోకేష్‌కు గాయాలయ్యాయని తెలిపారు. ఈ సంఘటనపై తిరుపతి రూరల్ పోలీసులు విచారణ చేపట్టారు.



బుధవారం కోర్టు నుంచి చిన్న అనే వ్యక్తిని కిడ్నాప్ చేసిన వైసిపి నాయకులు సంఘటనతో పోలీసులు కేసు నమోదు చేయడంతో జీర్ణించుకోలేక భూమన అనుచరులు దాడికి పాల్పడ్డారని టిడిపి వర్గాల ఆరోపిస్తున్నాయి.

గురువారం మధ్యాహ్నం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, దంపూరి భాస్కర్ యాదవ్, మన్నెం శ్రీనివాసులు, ఇతర నేతలు జెబిని పరామర్శించారు. ఇంటిపై దాడి హేయమైన చర్య అని, రాజకీయ ముసుగులో వైసిపి దాడులకు తెగబడుతోందని ఇదీ మంచి సంస్కృతి కాదని పేర్కొన్నారు. దాడులకు భయపడమని, కుట్రలు చేస్తే వెనక్కి వెళ్ళమని హెచ్చరించారు. ఏ దురుద్దేశంతో ఈ పని చేసారనేది తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. మారణాయుధాలతో డాడి చేయడానికి వచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు.

# తిరుమల సమాచారం



## తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామికి టిటిడి సారె

**తిరుమల, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తమిళనాడు తిరుత్తణిలో వెలసిన వళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి తిరుమల వేంకటేశ్వరస్వామి తరపున గురువారం మధ్యాహ్నం టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఆలయంలో నిర్వహించే అనేక ఉత్సవాలలో ఆడికృత్తిక అత్యంత ప్రముఖమైనదని, ఈ సందర్భంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూలతో అలంకరించిన కావడులను ఎత్తుకు వెళ్ళి మొక్కుబడలు చెల్లించడం విశేషంగా ఉంది. పట్టువస్త్రాలు సమర్పించిన కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ ఇఒ లోకనాథం, అధికారులు పాల్గొన్నారు.

## నేడు కోదండరామస్వామి పవిత్రోత్సవాలకు అంకురార్పణ



**తిరుమల, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి కోదండరామస్వామి ఆలయ పవిత్రోత్సవాలకు నేటి సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఆలయంలో పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. వైదిక సంప్రదాయం ప్రకారం జాతా శౌచం, మృతా శౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. యాత్రీకుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. పవిత్రోత్సవాల్లో భాగంగా మొదటిరోజు యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం, రెండో రోజు పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో రోజు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ప్రతిరోజూ ఉదయం స్నపనతిరుమంజనం, సాయంత్రం తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) 500 రూపాయలు చెల్లించి పవిత్రోత్సవాల్లో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, చివరిరోజు ఒక పవిత్రం బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టిటిడిహిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# సెప్టెంబర్ 15నుండి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

## • తొమ్మిదిరోజుల పండుగకు సిద్ధమవుతున్న ఏడుకొండలు

**తిరుమల, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లోని కలియుగ వైకుంఠం తిరుమలలో తొమ్మిదిరోజుల ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగే దేవుని ఉత్సవాలకు సిద్ధమవుతోంది. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో ప్రతిరోజూ ఉదయం, రాత్రి వాహన సేవల్లో శ్రీవారి ఉత్సవమూర్తులు మలయప్ప స్వామి ఉభయదేవేరులతో కలసి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనుండటం భక్తులకు భక్తిపరవశమే. నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లే తిరుమలకొండపై ప్రతిరోజూ ఉత్సవాలు, సేవలే. ఏడాదికోసారి తొమ్మిదిరోజులు జరిగే బ్రహ్మోత్సవాలకు దేశవిదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. వైకుంఠం నుండి కలియుగవైకుంఠానికి శ్రీమహావిష్ణువు వేంకటేశ్వరునిగా ఆవిర్భవించడం, ఆనాటి నుంచి నేటికీ అంగరంగవైభవంగా దేవుని బ్రహ్మోత్సవాలను అకుంఠిత దీక్షతో, భక్తిశ్రద్ధలతో టిటిడి పెద్దలు జరిపిస్తుండటం పరిపాటి. సెప్టెంబర్ 15నుండి 23వరకు జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో 15వ తేదీ తొలిరోజు మంగళవారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహనసేవతో వాహనసేవలు మొదలవుతాయి. ఐదవరోజు 19వ తేదీ శనివారం రాత్రి వడ్డీకాసుల వేంకటేశ్వరుడికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడ వాహనసేవ జరుగుతుంది. 21న సోమవారం సాయంత్రం బంగారురథం, 23వ తేదీ బుధవారం ఉదయం చక్రస్నానం మహోత్సవం ప్రధాన ఘట్టాలు. ఆ తరువాత 18రోజుల విడిదిలో అక్టోబర్ 11నుండి 20వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు కూడా జరగనున్నాయి.

ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించే దిశగా టిటిడి యంత్రాంగం పనులు మొదలు పెట్టింది. ఇప్పటికే గత ఆరురోజులుగా తిరుమలలో స్వామివారి పుష్కరిణి మూసివేసి అభివృద్ధి పనులు చేపడుతోంది. ఇంకా ఆలయ మాఢవీధుల్లో, ఆలయం ముందు, వాహన మండపం ప్రాంతాల్లో బారికేడ్లు, గ్యాలరీలు ఏర్పాటు, అదనంగా మరుగుదొడ్లు, తాగునీటి కొళాయిలు, రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దాల్సిన వంటి పనులు చేపట్టేలా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్ని విభాగాలను ఉత్తేజపరిచేలా సూచనలు చేస్తున్నారు. భారీగా తరలివచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని పటిష్ఠంగా ఏర్పాట్లు చేయనున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది పూర్తిస్థాయిలో సకల సౌకర్యాలు, సదుపాయాలు కల్పించేందుకు టిటిడి యంత్రాంగం సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 15వ తేదీ నుండి మొదలుకానున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు 23వతేదీతో ముగుస్తాయి. బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా ధ్వజారోహణం జరిగే సెప్టెంబర్ 15నే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.



# సమష్టిగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహిద్దాం

## • టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ ఏడాది అధికమాసం రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరునికి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహించుకోనున్నామని, ఈ బ్రహ్మోత్సవాలను టిటిడి, జిల్లా యంత్రాంగం సమష్టిగా కృషి చేసి విజయవంతం చేద్దామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. ఇందుకోసం అన్ని విభాగాల, శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 15వ తేదీ నుండి మొదలుకానున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు 23వ తేదీతో ముగుస్తాయి. గురువారం ఉదయం తిరుమలలో పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, డిఎఫ్ఒ ఫణికుమార్ నాయుడుతో కలిసి వివిధ శాఖల ఏర్పాట్ల పై సమగ్రంగా సుదీర్ఘంగా సమీక్షించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యం లో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసి బస్సుల సంఖ్యను అవసరానికి అనుగుణంగా పెంచాలని సూచించారు. వాహనాల పార్కింగ్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే పార్కింగ్ స్థలాలను కేటాయించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాలలో ముఖ్యంగా గరుడ వాహనం, చక్రస్నానం రోజున అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని సూచించారు.

జెఇఒ శరత్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో 25 రాష్ట్రాలకు చెందిన కళా బృందాలతో పాటు సింగపూర్, జర్మనీ నుండి కూడా కళా బృందాలు విచ్చేసేలా చర్యలు చేపట్టామని తెలియజేశారు. టిటిడి సిఇ మనోహారం, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, భాస్కర్, సిఎంఒ డాక్టర్ కుసుమ కుమారి, డిఎఫ్ఒ ఫణి కుమార్ నాయుడు, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, విఎస్ఒ అల్లం సురేంద్ర, విజిలెన్స్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## సనాతన ధర్మ పరిరక్షణకు 8న 'ధర్మ రక్షణ యజ్ఞం

**తిరుపతి, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** సనాతన ధర్మ పరిరక్షణకు ప్రజల సమిష్టి సంకల్పాన్ని ఒక నిరంతర ఆధ్యాత్మిక ఉద్యమంగా మలుస్తూ శక్తిపీఠం ఆధ్వర్యంలో 'ధర్మ రక్షణ యజ్ఞం - ప్రజా హోమ కుండం' నిర్వహిస్తున్నారు. ఈ విశిష్ట వైదిక కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు తిరుపతి రాయలచెరువు కట్టసమీపంలోని శక్తిపీఠం మహాక్షేత్రంలో ప్రారంభం కానుంది. అనంతరం ప్రజా హోమం ప్రతిరోజూ రెండు సమయాలలో కొనసాగుతుంది. సాధారణంగా ఆలయాల్లో జరిగే యజ్ఞ, హోమ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని ఆశీర్వాదం పొందుతారు. శక్తిపీఠంలో ఏర్పాటు చేస్తున్న ప్రజా హోమ కుండం ద్వారా ప్రతి భక్తుడు ఆచార్యుల మార్గదర్శకత్వంలో స్వయంగా హోమ ద్రవ్యాన్ని సమర్పించి యజ్ఞంలో ప్రత్యక్ష భాగస్వామి కావచ్చని తెలిపారు. "ధర్మరక్షణకు సమిష్టి సంకల్పం - కామ్యసిద్ధికి వ్యక్తిగత సమర్పణ" అనే పవిత్ర భావనతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని కుర్తాళ సిద్ధేశ్వరీ పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి, శక్తిపీఠాధీశ్వరి రమ్యానంద భారతీ స్వామిని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి, తమ పవిత్ర సంకల్పాన్ని ధర్మరక్షణకు సమర్పించాలని శక్తిపీఠం ఆహ్వానించింది.

# హారోం హారా... కావళ్లతో కళకళ

## దక్షిణ కైలాసంలో ఆడికృత్తిక సంబరాలు



విజ్ఞాన గిరిపై బారులు తీరిన భక్తులు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పట్టణం గురువారం సుబ్రమణ్యస్వామి ఆలయం కావళ్లతో కళకళ లాడింది. ఎటుచూసినా కావళ్ల భక్తులతో 'హారోం..హర..' అంటూ విజ్ఞానగిరికి తరలివచ్చారు. పట్టణమంతా పసుపుపచ్చ దుస్తులు ధరించిన భక్తులు భుజాలపై కావళ్లతో కుమారస్వామి కొండకు చేరుకున్నారు. ఆడికృత్తిక సందర్భంగా పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రమణ్యస్వామి దర్శించుకోవడానికి వేలాది మంది భక్తజనం తరలివచ్చారు. వేకువ జాము నాలుగుగంటల నుంచే పుష్కరిణి కిట కిట లాడింది. సాయంత్రం మూడు గంటల నుంచి ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించేందుకు తండోపతండాలుగా భక్త జనం క్యూకట్టింది. ఓవైపు స్థానికులు, మరోవైపు కావళ్లతో విజ్ఞానగిరి కిటకిటలాడింది. పోలీసులు కూడా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటరలు చోటుచేసుకోకుండా భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్నారు.

## ఇంద్రవిమానంపై కుమారస్వామి దర్శనం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో జరుగుతున్న ఆడికృత్తిక మహోత్సవాల్లో గురువారం కృత్తిక సందర్భంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఇంద్రవిమానంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక సందర్భంగా గురువారం స్వామి అమ్మవార్లను చక్కగా అలంకార మండపంలో అలంకరించారు. అనంతరం సురేష్ గురుకుల్ హారతులిచ్చారు. తొలి హారతుల్ని ఇఓ బికె వెంకటేశులు తీసుకున్నారు. ఆయనే ఆలయ ప్రాకారం లోపల స్వామి అమ్మవార్ల గ్రామోత్సవ పల్లకిని మోసుకుంటూ తెచ్చారు. తరువాత యాగశాలలో పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి బోయిలు మోసుకుంటూ తేరువీధిలోని వాహనాల మండపం వద్దకు తెచ్చారు. అక్కడ ఇంద్ర విమానంలో ప్రతిష్ఠించి గ్రామోత్సవం నిర్వహించారు. నాలుగుమాడ వీధులతో పాటు బాబూ అగ్రహారంలలో భక్తులకు దర్శనం ఇచ్చారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం 7, ఆగస్టు 2026


# కార్గిల్ వీరుల స్ఫూర్తితో.. పచ్చదనం కోసం మొక్కలు



మొక్కలు నాటుతున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం రీజినల్ హెడ్ జె. సింహాచలం

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త :

కార్గిల్ యుద్ధ వీరుల ధైర్యసాహసాలు, త్యాగాలను స్మరించుకుంటూ పర్యావరణ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఎన్ఎస్టీఎల్-డీఆర్డీఓ ప్రాంగణంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎన్ఎస్ఓఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహాం వరుగీస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ హెచ్.ఎన్.దాస్, అదనపు డైరెక్టర్, సీనియర్ శాస్త్రవేత్త మిథిలేష్ సాహు, యూనియన్ అధ్యక్షుడు అకిరి సునీల్, వర్క్స్ కమిటీ కార్యదర్శి జి.నాగభూషణం పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకానికి ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ చేపట్టిన హరిత కార్యక్రమాన్ని అభినందించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారి జె.సింహాచలం, ఈబీసీ హెడ్ పి.రాజేష్, ప్రాంతీయ అస్యూరెన్స్ 8వ పేజీలో

# నర్సీపట్నం 1, 2వ వార్డుల్లో అభివృద్ధి పరుగులు..



**ఘనంగా సీసీ రోడ్లు, కాలువల ప్రారంభోత్సవం -రూ.1.81 కోట్ల నిధులతో చేపట్టిన పనులను లాంఛనంగా ప్రారంభించిన చింతకాయల పద్మావతి**



నర్సీపట్నం - ప్రభాతవార్త

పట్టణంలోని 1, 2వ వార్డుల పరిధిలో ఉన్న పీనారిపాలెం, కళాసి కాలనీ, బీసీ కాలనీ, చాకలి కాలనీలలో సుమారు రూ.1.81 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, కాలువలకు గురువారం ఘనంగా ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి. ప్రతి నూతన రోడ్లలో.. రోడ్లు ప్రారంభోత్సవ సందర్భంగా కేకులు కట్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బీసీ కాలనీలో స్వర్గీయ చింతకాయల వరహాలు దొరకి పూలమాలవేసి పద్మావతి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒకటవ వార్డులో రూ.84 లక్షలు, రెండవ వార్డులో రూ.64 లక్షల విలువైన పనులు పూర్తి కాగా, రెండవ వార్డులో మరో రూ.33 లక్షల పనులకు ఆమె లాంఛనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వార్డు మహిళలు మేళ తాళాలు, డీజే సౌండ్లు, కోలాటాలు, వివిధ వేషధారణలతో అతిథులకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం పద్మావతి రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతకాయల పద్మావతి మాట్లాడుతూ 1,2వ వార్డులు అయ్యన్నపాత్రుడికి పుట్టినిల్లు లాంటివని, అభివృద్ధి కార్యక్రమాల్లో ఈ వార్డులు ఎప్పుడూ ముందుంటాయని కొనియాడారు. గత రెండేళ్లుగా నిలిచిపోయిన అభివృద్ధిని తిరిగి పరుగులు పెట్టిస్తున్నామని, నర్సీపట్నం మున్సిపాలిటీకి ఏకంగా రూ.242 కోట్లు తీసుకొచ్చామని తెలిపారు. అందులో రూ.185 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించే ప్రాజెక్టును చేపట్టామని, అలాగే పట్టణంలో రూ.32 కోట్లతో 189 రోడ్లు, కాలువల నిర్మాణాలు జరుగుతున్నాయని వెల్లడించారు. రూ.2 కోట్లతో జిందాల్ కంపెనీ ద్వారా చెత్త ప్రాసెసింగ్ యూనిట్ కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఏ ఒక్క వార్డు పట్ల పక్షపాతం లేకుండా 28 వార్డుల్లో ఒకే రకంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆమె స్పష్టం చేశారు. అనంతరం 1, 2వ వార్డుల ఇంచార్జ్ లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ నలభై ఏళ్ల క్రితం అయ్యన్నపాత్రుడు చొరవతో ఏర్పడిన బీసీ, కళాసి, చాకలి కాలనీలకు 8వ పేజీలో

# గనుల శాఖ సర్వేయర్‌కు ఏసీబీ వల..



**రూ.5 లక్షల లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత**

అనకాపల్లి- ప్రభాతవార్త

అనకాపల్లి గనులు, భూగర్భ శాఖ (మైన్స్ అండ్ జియాలజీ) కార్యాలయంలో మైనింగ్ సర్వేయర్ అంబేద్కర్ మురళిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం రూ.5 లక్షల లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఓ క్వారీకి సంబంధించిన సర్వే నివేదిక మంజూరు చేసేందుకు రూ.15 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో భాగంగా అడ్వాన్స్‌గా రూ.5 లక్షలు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఉచ్చుపన్ని అదుపులోకి తీసుకున్నారు. కాగా, అంబేద్కర్ మురళిపై గతంలో కూడా అవినీతి ఆరోపణలు ఉన్నాయి. 2018లో విశాఖపట్నంలో రూ.50 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ కేసు నమోదు 8వ పేజీలో

# ఏపీ తీరానికి మహర్దశ!



**సీఎం చంద్రబాబుతో హెచ్ఎస్ఎల్ సీఎండీ రియర్ అడ్మిరల్ (రిటైర్డ్) చంద్రశేఖరన్ రఘురామ్ కీలక చర్చలు**

గాజువాక,ఆగస్టు 6,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సుదీర్ఘ తీరప్రాంతాన్ని ఆర్థిక పురోగతికి ప్రధాన ఇంజిన్‌గా మార్చేందుకు హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ సమగ్ర కార్యాచరణను సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో హెచ్ఎస్ఎల్ సీఎండీ రియర్ అడ్మిరల్ (రిటైర్డ్) చంద్రశేఖరన్ రఘురామ్ ఇటీవల సమావేశమై సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థ (బ్లూ ఎకానమీ) అభివృద్ధిపై చర్చించారు. కొత్త షిప్‌యార్డులు: హెచ్ఎస్ఎల్ 8వ పేజీలో

# భారత రోలర్ స్కేటింగ్ హాకీ జట్టు కెప్టెన్‌గా గీతం విద్యార్థి



విశాఖపట్నం-ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యంతో అంతర్జాతీయ, రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విశ్వవిద్యాలయా నికి గర్వకారణంగా నిలిచారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో బిబిఎ మడవ సంవత్సరం విద్యార్థి మనీష్, భారత్ రోలర్ స్కేటింగ్ హాకీ జట్టు నాయకుడిగా (కెప్టెన్) ఎంపికయ్యారు. ఆగస్టు 3 నుండి 10 వరకు చైనాలోని లిషుయ్ నగరంలో జరుగుతున్న ప్రతిష్టాత్మక "ఆసియా-ఓషియానియా క్లబ్స్ ఛాంపియన్స్ కప్ " రోలర్ హాకీ టోర్నమెంట్‌లో ఆయన భారత జాతీయ జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు. అంతర్జాతీయ 8వ పేజీలో





# మహోన్నత వ్యక్తి కడిమిశెట్టి రాంజీ

**వైభవంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రాంజీ విగ్రహ ఆవిష్కరణ -భవిష్యత్ రాజకీయాలకు రాంజీ ఆదర్శప్రాయం కావాలి : ఎమ్మెల్యే కొణతాల**

10లో

# లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్..




**సమీకృత రవాణాతోనే వేగవంతమైన వృద్ధి -ఓడరేవులు, రైల్వేలు, రోడ్లు, పరిశ్రమలను అనుసంధానించాలి -500 మిలియన్ టన్నుల సరుకు రవాణా లక్ష్యానికి పటిష్ట మౌలిక వసతులు అవసరం -సీఐఐ సదస్సులో వక్తలు**

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌ను తూర్పు తీరంలో కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఓడరేవులు, రైల్వేలు, రహదారులు, పారిశ్రామిక మౌలిక వసతులను సమీకృతం చేయాల్సిన అవసరం ఉందని సీఐఐ సదస్సు పిలుపునిచ్చింది. సరుకు రవాణా వ్యయాన్ని తగ్గించి, వేగవంతమైన పారిశ్రామిక అభివృద్ధి, ఎగుమతులు, దిగుమతులను ప్రోత్సహించేందుకు బహుళ రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని పలువురు వక్తలు 8వ పేజీలో

# మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, ఆగస్టు 6, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.తమర్భ నరసింగరావు గురువారం తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 1/70 బదలాయింపు చట్టం,జీఓ నంబర్ 3పై ఏజెన్సీలో జరుగుతున్న పరిణామాలపై, ఉద్యమాలపై మాజీ సిఎం జగన్‌కు వివరించినట్టు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. గిరిజన హక్కులు, చట్టాలు పరిరక్షణలో వైసీపీ రాజీ లేని పోరాటం చేస్తుందని గిరిజనులకు అండగా ఉంటుందని పార్టీ అధినేత జగన్ పేర్కొన్నారని భాగ్యలక్ష్మి తెలిపారు. అనంతరం జగన్మోహన్ రెడ్డికి శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి జగన్‌ను ఘనంగా సత్కరించారు.

# నగరాన్ని ముంచెత్తిన వాన



**రోడ్లన్నీ జలమయం -ఉరుములు.. మెరుపులతో రెండు గంటలపాటు కుండపోత -మూడు అడుగులకు పైగా నీరు -గంటల తరబడి స్తంభించిన ట్రాఫిక్**

ప్రభాతవార్త-విశాఖపట్నం

ఉరుములు, మెరుపులతో గురువారం సాయంత్రం విశాఖ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. సుమారు రెండు గంటలపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షంతో నగరంలోని ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. పలు ప్రాంతాల్లో మూడు అడుగులకు పైగా వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షం ధాటికి రోడ్లపైకి భారీగా నీరు చేరడంతో వాహనాల రాకపోకలు మందగించాయి. ముఖ్యంగా ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాల్లో రహదారులపై వర్షపు నీరు పెద్దఎత్తున నిలిచిపోయింది. దీంతో ద్విచక్ర వాహనదారులు, కార్లలో ప్రయాణిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలుచోట్ల వాహనాలు నీటిలో చిక్కుకోవడంతో ట్రాఫిక్ పరిస్థితి మరింత దిగజారింది.

**ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభన..**

భారీ వర్షంతో నగరంలోని పలు ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ 8వ పేజీలో

**సముద్రంలో చిక్కుకున్న నిపుణులను కాపాడిన పోలీసులు** 8లో

vsp9:vsp9.qxd 06-08-2026 21:11 Page 1






## మన్యం బంద్ విజయవంతానికి విస్తృత ప్రచారం

హుకుంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:



ఆదివాసి ప్రజాసంఘాల పిలుపు మేరకు 8వ తారీకు శనివారం నిర్వహించే రాష్ట్ర మన్యం బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించామని సంఘ కార్యదర్శి టి క్రిష్ణరావు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 11 పంచాయితీలకు చెందిన గ్రామాలకు ప్రచారం నిర్వహించినట్టు తెలిపారు.బందు శనివారం కావడంతో ఆరోజు మైదాన ప్రాంతంనుండి సంతకు వచ్చే వ్యాపారులు రావడానికి అవకాశం ఉండదు కాబట్టి ప్రజలు ఏవిధమైన అటవీ ఉత్పత్తులు గానీ,సరుకులు గాని సంతకు తరలించ వద్దని ప్రజల్ని కోరినట్టు వారు తెలిపారు. బందు విజయవంతానికి గ్రామాల్లోని ప్రజలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నారని అన్నారు.ప్రభుత్వం జీఓ నెంబర్ 3కి ప్రత్యామ్నాయం చూపించడం,1/70 చట్టం రక్షించుకోవడం,వాటిని పటిష్టంగా అమలు చేయడం,తప్ప మరో మార్గం లేదన్నరూ.వాటి సాధన కోసం జరిగే ఆగస్టు 8 రాష్ట్ర మన్యం బంద్ ను అన్నివర్గాల ఆదివాసి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.శాంతియుతంగా జరిగే ఈ బందు ను పోలీసులు ఆంక్షలు విధించి బందులో పాల్గొనే ప్రజలకు ఆందోళనలకు గురి చేయొద్దన్నారు. గిరిజన సంఘం నాయకులు కొర్ర అప్పారావు,పి.దొర, సత్యానందం, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల గడప వద్దకే సంక్షేమం, అభివృద్ధి

### మండల టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ వి. లక్ష్మణ్, క్లస్టర్ ఇంచార్జి చిన్నిబాబు



ముంచంగిపుట్టు , ఆగస్టు 6 ,(ప్రభాతవార్త):

వనాభసింగి పంచాయతీ లుంగాపుట్టులో గురువారం టీడీపీ మండల నాయకులు వనబసింగి మాజీ సర్పంచ్ వి. లక్ష్మణ్, క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి. చిన్ని బాబు ఆధ్వర్యంలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన రెండేళ్ల కాలంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, మహిళలకు, రైతులు..యువతకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు మరియు హామీల అమలు తీరును ప్రతి కుటుంబానికి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న కొన్ని చిన్నపాటి సమస్యలను అడిగి తెలుసుకుని, ఉన్నతా ధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు పార్టీ నాయకులు భరోసా ఇచ్చారు.ప్రతి ఇంటి నుంచి వస్తున్న సానుకూల స్పందన చూస్తుంటే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన ప్రజల్లోకి బలంగా వెళ్లిందని స్పష్టమవుతోందని. రానున్న రోజుల్లో మండలంలో మరిన్ని సంక్షేమ – అభివృద్ధి కార్యక్రమలు కూటమి ప్రభుత్వం చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు వి. సుబ్బలక్ష్మి, మాజీ సర్పంచ్ వి లక్ష్మణ్, కస్టర్ ఇంచార్జి ఎం. చిన్నిబాబు, యూనిట్ ఇంచార్జి కె బలరాం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్ప్ లైన్ సెంటర్

పాడేరు,ఆగస్టు6,ప్రభాతవార్త:

:అల్లూరి జిల్లా పరిధిలోని విద్యార్థులకు డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అధికారిక హెల్ప్ లైన్ సెంటర్ గా నియమించారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించారు.డిగ్రీ ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రాసెస్ సమయంలో విద్యార్థులకు ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేదా సందేహాలు ఎదురైనా.. నేరుగా కళాశాలలోని హెల్ప్ లైన్ సెంటర్‌ను సంప్రదించి పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. లేదా అడ్మిషన్ల పోర్టల్‌లో అందుబాటులో ఉంచిన హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి కూడా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.జిల్లాలు మారినా ఆందోళన వద్దు: హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. జానకి రావుఈ సందర్భంగా హెల్ప్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. జానకి రావు విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. ఆన్‌లైన్ అప్లికేషన్ సబ్మిట్ చేసే సమయంలో కొందరికి జిల్లాలు మారుతున్నట్లు కనిపిస్తోందని, దీనిపై విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) పరిధిలోకి వచ్చే జిల్లాలన్నీ ఒకే రీజియన్ కిందికి వస్తాయని ఆయన వివరించారు. ఈ సాంకేతిక మార్పు వల్ల విద్యార్థుల సీట్ అలాట్మెంట్‌కు గానీ, కాలేజ్ అడ్మిషన్ ప్రక్రియకు గానీ ఎలాంటి నష్టం లేదా ప్రభావం ఉండదని డాక్టర్ జానకి రావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.

## గిరిజన చట్టాల అమలుకు ప్రత్యేక కృషి చేయాలి

### ఎస్టీ కమిషన్ దృష్టికి గిరిజన సమస్యలను తీసుకెళ్లిన బీజేవైఎం బృందం

పాడేరు,ఆగస్టు 6, ప్రభాతవార్త:



గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేసి, గిరిజనుల హక్కులను పరిరక్షించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డిని బీజేవైఎం అల్లూరి జిల్లా నాయకులు కోరారు.జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను ప్రభుత్వ అతిథి గృహంలో బీజేవైఎం సీనియర్ నాయకులు పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర లైకోన్ మర్యాదపూర్వకంగా కలిసి పలు గిరిజన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా బీజేవైఎం సీనియర్ నాయకులు పాంగి మత్స్య కొండ బాబు మాట్లాడుతూ, ప్రస్తుతం గిరిజన యువతలో నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో గిరిజన హక్కులు, చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, జి.ఓ. నెం. 3కు ప్రత్యామ్నాయంగా కొత్త జీవో తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.దీనిపై స్పందించిన ఎస్టీ కమిషన్ చైర్మన్, ఈ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను, గొల్లోరి కృష్ణ, నాయకులు మధుకుమార్ పాల్గొన్నారు.

## పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా నాయుడు బాధ్యతలు



పాడేరు,ఆగస్టు6,ప్రభాతవార్త:

పాడేరు ఆర్టీసీ డిపో నూతన మేనేజర్‌గా ఎం.ఎస్.ఎస్. నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిపో అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గడివలస గ్రామానికి చెందిన ఎం.ఎస్.ఎస్. నాయుడు గతంలో పలాస ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించారు. అక్కడి నుంచి బదిలీపై ఇక్కడకి వచ్చారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డి.వి. శ్రీనివాస్, అకౌంట్స్ ఇంచార్జ్ కె. కోటేశ్వరావు ఆఫీస్ సిబ్బంది నూతన డిపో మేనేజంకి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

## రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన ఎమ్మెల్యే మత్స్యరాస

పాడేరు,ఆగస్టు6,ప్రభాతవార్త :



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు గురువారం పాడేరు నియోజకవర్గ జిల్లా కేంద్రంలో పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు, ఈ రిలే నిరాహార దీక్షలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ఇటీవలే జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పై దేశం మొత్తం నిరుద్యోగులు,విద్యార్థులు తిరుగుబాటు చేసిన వెంటనే కేంద్ర మంత్రి ధర్మేందర్ సింగ్ ప్రధాని రాజీనామా చేశారు, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 2025 డీఎస్సీ లో జరిగిన స్కాంపై సిబిఐ సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. మండల టీడీపీ అధ్యక్షులు సీదరి రాంబాబు, సుర్మాణీ మత్యకొండం నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సీధరి మంగ్లన్న దొరా, వంజారి సీతారాం నాయుడు, వైస్ ఎంపీపీలు, కుంతురు కనకాలమ్మ, కుడుముల సత్యనారాయణ,రాష్ట్ర ప్రచార కమిటీ సంయుక్త కార్యదర్శి కూతంగి సూరిబాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుబ్బడి శేఖర్, క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాంగి ఆంధ్రేయ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సిర్మ పండన్న, నియోజవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి, ఎంపిటిసి లు, మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పసుపు రైతులకు శిక్షణ కార్యక్రమం

పాడేరు,ఆగస్టు6,ప్రభాతవార్త:

మండలం కిండంగి పంచాయతీ సెరిబయలు గ్రామంలో బుధ, గురువారాల్లో స్మైల్ సంస్థ ఆధ్వర్యంలో పాడేరు మండలంలోని 19 గ్రామాలకు సంబంధించిన 62 మంది పసుపు రైతులకు శిక్షణ నిర్వహించారు. పసుపు రైతులకి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వరల్డ్ స్పైస్ ఆర్గనైజషన్ నుండి ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్ ఆర్.పురుషోత్తమ్ చెప్పారు. ఈ సందర్భంగా పసుపు సాగు పద్ధతులు, విలువ హెచ్చింపు, మార్కెటింగ్ సదుపాయాలు గురించి వివరించారు.. అదేవిధంగా పసుపుని బెడ్ సిస్టంతో వెయ్యడం వల్ల కలిగే ఉపయోగాలు, అధిక దిగుబడి రావడానికి తీసుకోవలసిన పద్ధతులను వివరించారు. శిక్షణలో పాల్గొన్న రైతులు అందరికీ పసుపుకి సంబంధించిన సమాచారంతో కూడిన డైరీ నిఅందజేశారు. కార్యక్రమంలో స్మైల్ సంస్థ కార్యదర్శి మురళి కోఆర్డినేటర్స్ రవికుమార్, నగేష్, లలిత్ శంకర్ మరియు స్మైల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కులు, చట్టాల పరిరక్షణకు చట్టబద్ధ పరిష్కారం కల్పించాలి

పాడేరు,ఆగస్టు6,ప్రభాతవార్త:



గిరిజనుల విద్య, ఉద్యోగ, ఉపాధి హక్కులకు భంగం కలగకుండా జీవో నెం.3 స్థానంలో ప్రత్యామ్నాయ చట్టబద్ధ వ్యవస్థను అమలు చేయడంతో పాటు చట్ట సవరణలు చేపట్టాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కి వైసీపీ రాజ్యసభ, లోక్‌సభ సభ్యులు గురువారం కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.అరకు ఎంపీ డా.గుమ్మ తనూజరాణి మాట్లాడుతూ, జీవో నెం.3, 1/70 చట్టానికి సంబంధించిన అంశాలను, గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి గిరిజనులకు న్యాయం జరిగేలా చట్ట.బద్ధత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి ,మేడ రఘునాథ్ రెడ్డి,గొల్ల బాబూరావు. లోక్‌సభ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి . వైయస్ అవినాష్ రెడ్డి , మద్దెల గురుమూర్తి పాల్గొన్నారు.

## 8న రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్‌ను జయప్రదం చేయండి

### ఆదివాసీ గిరిజన సంఘాల నాయకుల పిలుపు



ముంచంగిపుట్టు ,ఆగస్టు 6, (ప్రభాతవార్త):

గిరిజన ఆదివాసి హక్కుల, చట్టాల పరిరక్షణ, పటిష్ట అమలు కోరుతూ ఆదివాసి గిరిజన సంఘాలు ఈనెల 8న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త మన్యం బందును జయప్రదం చేయాలని కోరుతూ ఆదివాసీ ప్రజాసంఘాల కొనిచ్చాయి. ఈ సందర్భంగా స్థానిక కళ్యాణ మండపం ప్రాంగణంలో ఆదివాసి గిరిజన సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బందు పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం ఎం శ్రీను, కె నర్సయ్య మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల్ని రక్షణ చట్టాల్ని నిర్వీర్యం చేసేందుకు కూటమి సర్కారు మోసం, చేస్తోందని జీవో నెంబర్ 3, 1/70 చట్టం కై జరుగుతున్న బంద్‌ను భగ్నం చేసేందుకు ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం మానుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు కె శ్రీను, వైస్ ఎంపీపీ పి సత్యనారాయణ పెస నాయకులు పి భీమరాజు, మహిళా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ విజయ, ఎస్. ఈశ్వరి పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న గంజాయి స్మగ్లర్ అరెస్ట్

ముంచంగిపుట్టు, ఆగస్టు 6, (ప్రభాతవార్త):



మండలంలో గత నెల 13న ఒడిసాలోని చిత్రకొండ బ్లాక్ నుండి అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన 1373.72 కిలోల గంజాయి కేసులో ప్రధాన నిందితుడు ఏ-1 గంజాయిస్మగ్లర్ మధబ్నును గురువారం కుజబంగి జంక్షన్ వద్ద ముంచంగిపుట్టు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జి.మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎక్కడ గంజాయి సాగుకు తావు లేదని చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా గంజాయి సాగు చేస్తే అటువంటి వారిపై కఠినమైన పీడీ చట్టాలను అమలు చేస్తామని, ఈ విషయాన్ని గ్రహించి ప్రతి ఒక్కరూ గంజాయి సాగు అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని, రైతులకు ఆర్థికంగా ఉపయోగపడే పండ్ల మొక్కలు, రాజ్మా ఇతర మంచి పంట రైతులు సాగు చేసుకుని ఆర్థికంగా లబ్ధి పొందాలని ఆయన సూచించారు. స్థానిక ఎస్సై పి నాని, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బయలువీధిలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం



పాడేరు,ఆగస్టు6,ప్రభాతవార్త:

పాడేరు మండలం తుంపాడ పంచాయతీ. బయలువీధి.గ్రామంలో. కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం సంక్షేమ అభివృద్ధిను.గడపగడపకు వెళ్లి తెలియజేసారు. రెండేళ్లలో జరిగినటు.వంటి పనులు పథకాలు తెలియజేస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీని. నెరవేరుస్తూ.మేనిఫెస్టో ఉన్నటువంటి పథకాలను సంక్షేమ అభివృద్ధిను.90 శాతం ప్రజలకు ఇవ్వటం.జరిగింది ఈ ప్రభుత్వం ప్రజల నమ్మకం నిలబెడుతూ సంక్షేమంలో ముందుకు సాగుతుంది. కార్యక్రమంలో రాష్ట్ర జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, పిఎసిఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ పదవ కో క్లస్టర్. కూడా రాజేష్. తుంపాడ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ముడవ వెంకటేశ్వర్లు బూత్ కన్వీనర్లు సోర్ద కొండబాబు. గూడెపు కొండబాబు పాల్గొన్నారు.

## ఇంటింటికి టీడీపీ నిర్వహణలో వేగం పెంచుదాం

ముంచంగిపుట్టు, ఆగస్టు 6, (ప్రభాతవార్త):



రెండేళ్ల కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు వివరించే కార్యక్రమాల్లో భాగంగాముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహణలో వేగం పెంచాలని ఆ పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ డా. సియ్యారి దొన్ను దొర, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ పరిశీలకులు బుద్ధ నాగ జగదీష్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి గురువారం ముంచంగిపుట్టు, పెదబయలు మండల కేంద్రాల్లో తెలుగుదేశం పార్టీనాయకులతోప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ పరిశీలకులు బుద్ధ నాగ జగదీష్, దొన్నుదొర సమావేశంలో నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కిల్లో. బలరాం, వనబసింగి మాజీ సర్పంచ్ వి. లక్ష్మణ్, రామారావు, క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి. చిన్ని బాబుతో పాటు పెదబయలు ముంచంగి పుట్టు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3.75 కోట్ల ఖరీదు గల హస్ ఆయిల్ (గంజాయి) స్వాధీనం




డుంబ్రిగూడ, ఆగస్టు 6, ప్రభాతవార్త:

మండలం పెద్ద కోసంగి గ్రామంలో నిలువ చేసిన హస్ ఆయిల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎన్ సి బి ఇంటిలిజెన్సీ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.. కేరళకు తరలించే డ్రగ్స్ ముఠాను బట్టబయలు చేయడం జరిగిందన్నారు. పక్కా సమాచారంతో బుధవారం రాత్రి తొమ్మిది గంటలకు పెద్ద కోసంగి గ్రామంలో నిలువచేసి రవాణాకు పాల్పడే ముఠాను అదుపులో తీసుకొని 30 కిలోల హస్ ఆయిల్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. హస్ ఆయిల్ తో కలిగిన ముగ్గురు నిందితులను స్థానిక పోలీస్ స్టేషన్లో తరలించి కేసు నమోదు చేశామని అన్నారు. హస్ ఆయిల్ సు మారు 3.75 కోట్లు విలువ ఉంటుందని చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో కేరళకు చెందిన మనోజ్ మాత్యూ, ఒడిస్సా రాష్ట్రం మల్కన్గిరికి చెందిన సాలు మర్రి తో పాటు డుంబ్రిగూడ మండలం కోసంగి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ ను అదుపులో తీసుకొని వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీరుతోపాటు మరికొందరు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామని స్థానిక ఎస్సై సురేష్ పేర్కొన్నారు. సమావేశంలో ఎన్ సి బి సిబ్బంది, లీగల్ టీం, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

గూడెం కొత్తవీధి, ఆగస్టు 6, ప్రభాతవార్త :



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సీడీపీఓ ఆదేశాల మేరకు జీ.కే.వీధి మండల పరిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ, జీ.కే.వీధి ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టతను వివరించారు. శిశువు జననం జరిగిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించాలని, మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. తల్లిపాలలోని పోషకాలు శిశువు రోగనిరోధక శక్తిని పెంపొందించి, అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయని తెలిపారు. జీ.కే.వీధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు డి. వలసమ్మ, డి. మోహిని, ఎల్.ఎస్. మాలతి దేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## రెండో విడత 1680 ఎకరాల భూసేకరణ పూర్తి

రాంబిల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త:



ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ ఈ జెడ్) రెండో విడత భూసేకరణలో ఇప్పటివరకు 1680 ఎకరాల సేకరణ పూర్తయిందని ఏపీఐఐసీ ప్రత్యేక ఉప కలెక్టర్( ఎస్‌డిసి) ఎస్‌డి అనిత చెప్పారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాంబిల్లి, అచ్చుతాపురం మండలాల్లో ఆరు గ్రామాల్లో 2038 ఎకరాలు సేకరించేందుకు 2006లో నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. కొందరు రైతులు కోర్టును ఆశ్రయించడంతో భూసేకరణకు ఆలస్యం జరుగుతుందన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన కొత్తలో ఎకరాకు రూ 5.50 లక్షలు, ఇంటి స్థలానికి నిధులు చెల్లించామన్నారు. భూములు ఇచ్చేందుకు నిరాకరించిన రైతులకు ఎకరాకు రూ 20 లక్షలు ఇచ్చేందుకు 2017లో ప్రభుత్వం ఇస్తామని చెప్పిందన్నారు. చాలామంది రైతులు 20 లక్షలు చొప్పున తీసుకొని భూములు ఇచ్చారు. దీంతో ఇప్పటివరకు 1680 ఎకరాలు సేకరించాము. ఇంకా గొరపూడి, పూడిమడక, లాలంకోడూరు గ్రామాల్లో 630 ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఈ గ్రామాల భూములపై కలెక్టర్ విజయ్ కృష్ణన్, సంయుక్త కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ రైతులతో పలుసార్లు మాట్లాడడం జరిగిందన్నారు. భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చే రైతులకు ఎకరాకు రూ 23 లక్షలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ భూములు సేకరించే పనిలో ఉన్నామని ఎస్‌డిసి తెలిపారు.

## అభివృద్ధి , సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం

### ఇంటింటికీ టీడీపీలో మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య)

ముంచంగిపుట్టు ,ఆగస్టు 6 (ప్రభాతవార్త):



అభివృద్ధి సంక్షేమానికి చిరునామాయే కూటమి ప్రభుత్వామని, ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను అందించిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య) అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , అరకు నియోజకవర్గం ఇంచార్జ్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ శ్రీ సియ్యారి దొన్ను దొర, ఆదేశాల మేరకు, గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం బూసిపుట్టు, కుమాడ పంచాయతీ పలు గ్రామలలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య) పాల్గొని విస్తృతంగా కూటమి ప్రభుత్వం చేసిన రెండేళ్ల అభివృద్ధి సంక్షేమ కరపత్రాలను పంపిణీచేసి, ప్రతి గడపకూ తిరిగి స్థానిక ప్రజలను పలకరించి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ కిరసాని లోకిరం, పనసపుట్ పుట్ పంచాయతీ జి గంగాధర్, సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్,గణేష్, పాంగి సురేష్, హరీష్, టిడిపి మండల సెక్రెటరీ వంతల గణపతి,బూత్ ఇంచార్జ్ బుటరీ బాలరాజు,కంచం మిన్నరావు సోషల్ మీడియా యూట్యూబర్ కుంద్రియ సాధురం,వంతల ఆనంద్ రావు,ఎం యోగి, బాలకృష్ణ,సింహాచలం,తదితరులు పాల్గొన్నారు.

## 44 మంది గిరిజన రైతులకు భూ పట్టాల పంపిణీ



గూడెంకొత్తవీధి, ఆగస్టు 6 ,ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం చేపట్టిన రీసర్వే కార్యక్రమంలో భాగంగా 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమాన్ని గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ పరిధిలోని కొక్కితపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 44 మంది గిరిజన రైతులకు జీ.కే.వీధి మండల డిప్యూటీ తహసీల్దార్ ధుమంతి సత్యనారాయణ ఆధ్వర్యంలో భూ పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రీసర్వే ద్వారా భూములపై యాజమాన్య హక్కులు స్పష్టమవడంతో పాటు రైతులకు భూ రికార్డులు మరింత పారదర్శకంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఓ వి. సత్యమణి, వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనందరావు, కంకిపాటి గిరిబాబు, వీఆర్ఏ జి. శంకర్రావు, గిరిజన వికాస్ ప్రతినిధి పూజారి బాలరాజు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు డిగ్రీ కళాశాలలో ఆషాడం గోరింటాకు సంబరాలు

పాడేరు,ఆగస్టు6,ప్రభాతవార్త:



పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ, మహిళా సాధికారిక శాఖల ఆధ్వర్యంలో కళాశాల అధ్యక్షుల అనుమతితో గురువారం కళాశాలలో ఆషాడం గోరింటాకు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఎస్ సత్యనారాయణ ఆషాడ మాసం యొక్క వైశిష్ట్యం ను వివరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ రమాదేవి విచ్చేసి ఆషాడ గోరింటాకు ప్రాశస్త్యం ను శాస్త్రీయంగాను సాంప్రదాయ బద్ధం గాను ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ ఉపన్యాసకులు డాక్టర్ డి సునీత దేవిశ్రీ,పి. శ్రీనివాసమూర్తి ,మహిళా సాధికారిక కోఆర్డినేటర్ ఎం రాధాకుమారి,ఇవి జయలక్ష్మి ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మంచి ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమే

### టీడీపీ డివిజన్ నాయకుడు, మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



ముంచంగిపుట్టు, ఆగస్టు 6, (ప్రభాతవార్త):

నిరుపేద ప్రజల అభివృద్ధి సంక్షేమాన్ని కోరుకొనే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని టిడిపి డివిజన్ నాయకులు దారెల మాజీ సర్పంచ్ పాంగి. పాండురంగస్వామి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పరిధిలో గల మాలిపుట్ గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల అభివృద్ధి సంక్షేమం పై ఇంటింటికి కూటమి ప్రభుత్వం ప్రచారంలో భాగంగా గురువారం టీడీపీ డివిజన్ నాయకుడు మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ మధు, గోపాల్, సహాదేవ్, త్రినాధ్, టీడీపీ నాయకుడు కర్జా అచ్చిబాబు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజముద్రతో పట్టాలు పంపిణీ



డుంబ్రిగూడ, ఆగస్టు 6 ప్రభాతవార్త:

మీ భూమి మీ హక్కు పట్టాలను రాజముద్రతో లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని రాష్ట్ర కనీస వేతనాలు సలహా మండలి డైరెక్టర్ టి.సుబ్బారావు చెప్పారు. ఇక్కడి మండలంలోని పోతంగి పంచాయితీ పరిధిలోనున్న లివిటీపుటు రెవెన్యూ గ్రామాల్లో నివిటిపుల్ తదితర గ్రామాల్లో గురువారం భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. డీటీ, ఎంపీటీసీ గీత, పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ సుబ్బారావు, అరకు పార్లమెంట్ టిఎన్‌టియు ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, వీఆర్వో సత్యనారాయణ పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి : ఎమ్మెల్యే




అరకులోయ, ఆగస్టు 6, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరిట 2025 సంవత్సరంలో నిర్వహించిన డీఎస్సీలో అక్రమాలు జరిగాయని, జరిగిన అవకాతవకలపై సిబిఐ దర్యాప్తు నిర్వహించాలని, జరిగిన తప్పుకి బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్న నారా లోకేష్ రాజీనామా చేయాలని అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా గురువారం అరకులోయ కేంద్రంగా డీఎస్సీలో అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టింది. ఈ నిరాహార దీక్షలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగం కల్పించకుండా, స్పోర్ట్స్ కోట పేరిట భారీగా అవకతవకలు జరిగాయని విమర్శించారు.గుర్తింపు లేని స్పోర్ట్స్ సర్టిఫికెట్ల ద్వారా దొంగ దారిన లక్షల రూపాయలకు ఉపాధ్యాయ పోస్టులు కూటమి ప్రభుత్వం నాయకులు అమ్ముకున్నారని ఆరోపణ చేశారు.ఇప్పటికైనా నిజంగా అర్హత సాధించిన డీఎస్సీ అభ్యర్థులకు పోస్టులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ, అభ్యర్థులకు న్యాయం జరగనిచో మరింత ఉద్యమం చేయటానికి ముందుకు వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం, యువజన విభాగల ప్రతినిధులు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ హోదాలో ఉన్న పార్టీ శ్రేణులు, డీఎస్సీ అభ్యర్థులు, యువకులు పాల్గొన్నారు.




## 15న విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు



అనకాపల్లి, ఆగస్టు 6, (ప్రభాత వార్త)

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ నెల 15న అనకాపల్లి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక సిటీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో చిల్డ్రన్స్ ఆర్ట్స్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి ఆర్ట్స్ అకాడమీ సెక్రెటరీ, ప్రముఖ న్యాయవాది సిహెచ్ రామచంద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి నుంచి పదోతరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులు అనకాపల్లి టౌన్, అనకాపల్లి రూరల్, కసింకోట, మునగ పాక మండలాలకు సంబంధించి పోటీల్లో పాల్గొనవచ్చు అన్నారు. ఆగస్టు 15 తేదీన మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6,7 తరగ తుల విద్యార్థులకు వర్షం పడిన తర్వాత వాతావరణం ఎలా ఉంటుంది అనే అంశంపై డ్రాయింగ్ వేయవలసి ఉంటుంది. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు మనసును దోచే మనదేశంలో ఉన్న పర్యాటక ప్రాంతాలు అంశంపై డ్రాయింగ్ వేయవలసి ఉంటుంది. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ముందుగా తమ పేర్లను రైల్వే స్టేషన్ రోడ్డు సిటీ పబ్లిక్ స్కూల్‌లో నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ (9848294225).

## శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ జిల్లా కార్యవర్గం



అనకాపల్లి ,ఆగస్టు 6, (ప్రభాత వార్త):

ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విల్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ గణేష్ ఉత్సవ జిల్లా నూతన కార్యవర్గం నియామకం గురువారం జరిగింది. శ్రీ గణేష్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు దాడి వాసు సమక్షంలో శ్రీ గణేష్ ఉత్సవ సమితి అనకాపల్లి నగర అధ్యక్షుడిగా ఆళ్ళ ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కుంచా చిన్ని, ఉపాధ్యక్షులు, మళ్ళ రామచంద్ర రావు, తణుకు రవికుమార్, పలకా కాసులు, కోరిబిల్లి రమేష్, బొడ్డేడ కిరణ్ దేవర, కార్యదర్శులు బుద్ధ జగన్, దాడి సన్యాసినాయుడు, సహాయ కార్యదర్శిలు, దాడి వెంకట నూక అప్పారావు, వినకోట నీలేష్ గుప్తా, బుద్ధ పాల్గొన్ని, సూరంపూడి హేమ పవన్ కిరణ్, కనిశెట్టి చిట్టి నాయుడు, ప్రచార కార్యదర్శిలు గా పెద్దిరెడ్డి రమేష్, తల్లాడ కిరణ్, మద్దాల వంశీ, మద్దాల క్రాంతి, యల్లపు భార్గవ్ లను నియమించినట్లుగా శ్రీ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విల్లూరి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో అనకాపల్లి పట్టణంలో వినాయక చవితి మండపాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ కన్సాలిడేటెడ్ ఫ్రీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకి ఉద్యోగుల వినతి



అనకాపల్లి, ఆగస్టు 6, (ప్రభాత వార్త):

అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలో గత 20 నుంచి 35 సంవత్సరాలుగా సిపిడబ్ల్యుగా పనిచేస్తున్న ఉద్యోగులు తమ న్యాయమైన సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ని గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, తమ సమస్యలపై పలుమార్లు సంబంధిత ఎండి, ఎస్ఈ, డీఈ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని తెలిపారు. ఇటీవల ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సుమారు 200 మంది ఉద్యోగుల జీతాల్లో కోత విధించారని, తక్కువ వేతనంతో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం రూ.22,000 కూడా అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులందరికీ ఈపీఎఫ్, గ్రాట్యుటీ, సమాన పనికి సమాన వేతనం, సెలవులు, మెడికల్ , యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, విధి నిర్వహణలో మృతి చెందిన 13 మంది ఉద్యోగుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. గతంలో మంజూరైన 229 పోస్టులను అమలు చేసి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ని ఉద్యోగులు కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు.

## మహోన్నత వ్యక్తి కడిమిశెట్టి రాంజీ

### కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి, ఆగస్టు 6 , (ప్రభాత వార్త):

అభివృద్ధే లక్ష్యంగా , పార్టీలకు అతీతంగా సేవలందించి అనకాపల్లి ప్రజల గుండెల్లో స్థిర స్థానంగా నిలిచిన వాసవి మాత ముద్దుబిడ్డ మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత కడ్మిశెట్టి శ్రీరాములు (రాంజీ) కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం రాంజీ జయంతి సందర్భంగా పెరుగు బజార్, రాతి మేడ వద్ద కాంస్య విగ్రహం, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ, వైశ్య యువజన సంఘం అనకాపల్లి వారి ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కొణతాల రామ కృష్ణ విగ్రహ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాంజీ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ప్రజల మనిషి. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ, ప్రజా సేవకు తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఇటువంటి నాయకులు సమాజానికి, భవిష్యత్ నాయకత్వానికి రాంజీ ఒక ఆదర్శంగా నిలుస్తారని మనమందరం విశ్వసిస్తున్నాం. మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములుని ఈ సందర్భంగా స్మరించుకోవడం మన బాధ్యత. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి సంఘం సభ్యులు, వైశ్య సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొణతాలను కలిసిన డీఈవో



అనకాపల్లి, ఆగస్టు 6, (ప్రభాత వార్త) :

జిల్లా విద్యాశాఖ అధికారిగా ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావు , మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యా, మౌలిక సదుపాయాల సమస్యలపై, ముఖ్యంగా క్వారీ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలకు సురక్షితమైన మంచినీటి సదుపాయాల కల్పన అవసరాన్ని కొణతాల రామకృష్ణ విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మామిడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థల భూమి ఆక్రమణ సమస్యతో పాటు, పాఠశాలల్లో నెలకొన్న ఇతర విద్యాపరమైన, మౌలిక వసతుల సమస్యలపై వివరంగా చర్చించారు.

## జిల్లా స్థాయి పోటీలకు చిన్నదొడ్డిగల్లు విద్యార్థులు ఎంపిక



(నక్కపల్లి ,ప్రభాతవార్త):

అమరావతి ఛాంపియన్షిప్ పోటీలకు మండలంలోని చిన్న దొడ్డిగల్లు ఉన్నత పాఠశాలకు చెందిన 11మంది విద్యార్థులు అనకాపల్లి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 800 మీటర్లు పరుగుపందెంలో అమ్మాయిలలో పి. శాంతి కృప, అబ్బాయిలలో పి. అభిషేక్, కే. హేమంత్, కే. నవీన్, 100 మీటర్ల లో డి.రూపా, కే. రమణి, డి. లలిత, ఖోఖో అమ్మాయిలలో ఈ. గంగాభవాని, కబడ్డీ పోటీలకు అబ్బాయిలలో వై.నవీన్, సీ.హెచ్. ప్రేమనాథ్, టీ. హేమంత్, ఎంపికయ్యారు. ఎంపికైన వీరు ఈనెల 8 నుంచి అనకాపల్లి లో జరగబోయే జిల్లాస్థాయి పోటీలకు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బాలాజీ, ఆంగ్ల ఉపాధ్యాయులు వై.వి.రమణ, గ్రామ పెద్దలు వెలగా శ్రీనివాసరావు, వెలగా సుధాకర్, పాఠశాల కమిటి చైర్మన్ శ్రీను విద్యార్థులతోపాటు పాఠశాల పీడీ సెహనాజ్ లను అభినందించారు.

## సేవా కార్యక్రమాల్లో సత్య



(నక్కపల్లి, ప్రభాతవార్త):

నక్కపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో గ్రామానికి అవసరమైన పలు సేవా కార్యక్రమాల్లో ప్రముఖ వ్యాపారవేత్త సత్య చేపడుతూ వస్తున్నారు. ఈ మేరకు నక్కపల్లి బాలికోన్నత పాఠశాలకు టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పాఠశాల చైర్మన్ పెద్దిరెడ్డి రమేష్ కోరిక మేరకు సత్య కుమార్తె చైత్ర జన్మదినోత్సవ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. కొప్పిశెట్టి వెంకటేష్ లాంటి వ్యక్తి స్నేహితుడిగా ఉన్నందుకు ఆనందిస్తున్నానని చెబుతూ ఆయన కోరిక మేరకు సేవా కార్యక్రమాలు చేస్తానని ప్రకటించారు. సత్య పాఠశాల విద్యార్థుల శ్రేయస్సుకోసం ముందుకు వచ్చిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి అభినందించారు. పిఏసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు ఉన్నారు.

## విత్తన గుళికలు వేసుకోవడం వల్ల మేలు



(నక్కపల్లి ,ప్రభాతవార్త) :

మండలంలోని ఉద్దండపురము ఆర్ఎస్కేలో సిబ్బంది కి వరి వివిధ పంటలలో విత్తనాలను విత్తన గుళికలు చేసి వేసుకోవడం వలన ఉపయోగాలు మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ వర్షాభావ పరిస్థితుల్లో వాతావరణంలో కలిగే ప్రతికూల మార్పులను అధిక ఉష్ణోగ్రతలు, వేడి గాలులు తక్కువ తేమ, తక్కువ వర్షపాతంను తట్టుకునే సామర్థ్యం పెంపొందించవచ్చు.(ఈ సంవత్సరం ఎల్నినో ప్రభావం కారణంగా వర్షాల కురవకపోవడం వలన, రైతులు భూములను ఖాళీగా వదిలేయడం జరుగుతుందని. అలాంటి సమయంలో తక్కువ వర్షం పడిన సరే, ఈ విత్తన గుళికలు విధానం ద్వారా 365 రోజులు భూమి కప్పి ఉండే విధంగా పంటలు పండించవచ్చును . నేల నుండి, గాలి నుండి, విత్తనం నుండి, సంక్రమించే వ్యాధులను , పురుగులను ఎదుర్కొన్న సామర్థ్యం పెంచుతుంది అని ఏపీ సీఎం ఎఫ్ డి పి ఎం సిహెచ్ లచ్చన్న సూచించారు. విత్తనాలను, విత్తన గుళికలుగా చేయడం వల్ల విత్తనం 6 నెలల వరకు జీవంతో ఉండేలా చేస్తుంది అని చెప్పారు. కాగిత ,గునుపూడిలో పొలం పిలుస్తోందిలో పంటల బీమా అవశ్యకత తెలియజేశారు. వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్,ఉద్యాన అధికారిని స్వాతి,ఏఈఓ సత్యనారాయన,సాయి,,ఆర్ఎస్కే సిబంది,గ్రామ సహాయకులు ధనరాజు,రజిత,ప్రశాంతి పాల్గొన్నారు.

## అయినంపూడి కుటుంబాన్ని పరామర్శించిన బొడ్డేడ ప్రసాద్



(నక్కపల్లి, ప్రభాతవార్త) :

వేంపాడు మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినంపూడి బంగారు రాజు (మణి రాజు), జిల్లా యూత్ నాయకులు సురేష్ రాజు, వెంకటపతి రాజు ల కుటుంబాలను అనకాపల్లి జిల్లా వైకాపా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ గురువారం పరామర్శించారు. వేంపాడు లో ఉన్న వారి ఇంటి వద్ద మాజీ సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) చిత్రపటానికి పూలమాలు లేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో వైకాపా మండల శాఖ అధ్యక్షులు గొర్ల గోవిందు, మాజీ సింహాచల దేవస్థానం డైరెక్టర్ జనపరెడ్డి శేషారత్నం, ఎంపీటీసీ గంట తిరుపతిరావు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు 'అభయ' భరోసా



బుచ్చయ్యపేట, ఆగస్టు 6, ప్రభాత వార్త :

విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు బుచ్చయ్యపేట పోలీసులు సీతయ్యపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 'అభయ' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి. మనోజ్ కుమార్ విద్యార్థులకు మహిళల భద్రత, అభయ కార్యక్రమం, శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాల నివారణ, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ అంశాలపై వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం 1930 నంబర్లను వినియోగించాలని సూచించారు. విద్యార్థులు తమ సమస్యలు, ఫిర్యాదులను ఎలాంటి భయం లేకుండా తెలియజేసేందుకు పాఠశాల ఆవరణలో అభయ కంప్లైంట్ బాక్స్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాసాలమ్మ కాలనీలో తల్లిపాలు వారోత్సవాలు



అగనంపూడి, ప్రభాతవార్త :

రాసలమ్మ కో లనీలో తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించారు. అగనంపూడి సెక్టర్ సూపర్వైజర్ చెల్లయమ్మ మాట్లాడుతూ. ప్రతి బిడ్డకి తల్లిపాలు ఎంతో ముఖ్యమని అన్నారు. గర్భిణీ స్త్రీల కోసం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు నిధులు కేటాయించడం శుభ పరిణామన్నారు. ప్రతి ఒకరు కూడా అంగనవాడి సరుకులు తీసుకోవాలని వాటిని ఉపయోగించాలని కోరారు.కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, రామలక్ష్మి, సత్యవతి,, ఏఎన్ఎం, ఆశ, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నక్కపల్లిలో వైకాపా రిలే నిరాహార దీక్షలు



( నక్కపల్లి, ప్రభాతవార్త) :

డీఎస్సీలో అక్రమాలు జరిగే అనే ఆరోపిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో శుక్రవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు తెలిపారు. గురువారం సాయంత్రం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు విషయం పార్టీ నాయకత్వంతో వీసం రామకృష్ణ మాట్లాడారు. ముందుగా సుబ్బిరామరెడ్డి కళ్యాణం వద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేసేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల జిల్లా నాయకులు పొడగట్ల వెంకటేశ్వరరావు, రాము, అల్లాడ కొండబాబు, ఎలమంచిలి చందుతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## ఆర్‌డీఎస్ఎస్ పనులతో రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

బుచ్చయ్యపేట, ఆగస్టు 6, ప్రభాత వార్త :

ఆర్‌డీఎస్ఎస్ విద్యుత్ అభివృద్ధి పనుల కారణంగా బుచ్చయ్యపేట మండలంలోని రాజాం, వడ్డాది సబ్‌స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాలకు శనివారం (ఆగస్టు 8) ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు నర్సీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వెంకట రమణ తెలిపారు.రాజాం సబ్‌స్టేషన్ పరిధిలోని రాజాం, నీలకంఠాపురం, పెద్ద మదీనా, తైపురం, తురకలపూడి, సీతయ్యపేట, పెద్దపూడి, పెద్దపూడి అగ్రహారం, మల్లాం, ఆర్. భీమవరం, ఆర్. శివరాంపురం, గున్నెంపూడి, అయితంపూడి, చిన్న మదీనా, చింతపాక, చిన్నయ్యపాలెం, చిట్టియపాలెం, కరక, గొర్లెపాలెం, రాజుపాలెం, పంగిడి గ్రామాలు ప్రభావితమవుతాయని తెలిపారు.అలాగే వడ్డాది సబ్‌స్టేషన్ పరిధిలో వడ్డాది (బ్రిడ్జి అవతల బంగారుమెట్ట వెళ్లే మార్గం), బంగారుమెట్ట, ఎల్‌బీపీ అగ్రహారం, లోపూడి, ఎల్. సింగవరం, పొట్టిదొరపాలెం, కొండెంపూడి, కోమల్లపూడి, గంటికొర్లం, బట్లోవ గ్రామాల్లో కూడా ఇదే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వెంకట రమణ విజ్ఞప్తి చేశారు.

## రేపు విద్యుత్ సౌకర్యానికి అంతరాయం

(నక్కపల్లి, ప్రభాతవార్త) :

నక్కపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల ఎనిమిదో తేదీన విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించే ప్రక్రియలో భాగంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సౌకర్యానికి అంతరాయం కలగనున్నదని ఈ ఈ ఎస్. రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయం కారణంగా నక్కపల్లి, ఉపమాక, సారిపల్లి వాణి పాలెం, అయ్యన్నపాలెం గ్రామాలకు వర్తిస్తుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రెండేళ్ల పాలన.. ఇంటింటికీ కూటమి విజయగాథ



బుచ్చయ్యపేట, ఆగస్టు 6 ,ప్రభాత వార్త :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.ప్రచారంలో భాగంగా మెగా డీఎస్సీ, పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, ఉత్తరాంధ్ర ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, గూగుల్ డేటా సెంటర్, నక్కపల్లి స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్, రాజధాని అమరావతి అభివృద్ధి వంటి అంశాలతో పాటు 'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ', అన్న క్యాంటీన్లు, రూ.4,000 ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తదితర సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాగర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రం నూకరాజు, మాజీ ఉపసర్పంచ్ గుర్రం లక్ష్మి, గ్రామ నాయకులు దేవుడు బాబు, గుర్రం నూకరాజు, నక్క పాపారావు, సాదరబోయిన దేవుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి

### అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ డిమాండ్




కసింకోట, ఆగస్టు 6, ప్రభాతవార్త;

2025 డీఎస్సీ నిర్వహణలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని అనకాపల్లి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కసింకోటలో మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వైసీపీ నాయకులతో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఓట్ల కోసం చంద్రబాబు హామీలను ఇచ్చి, ఎన్నికల తర్వాత రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ లీకేజీ అక్రమలపై బాధ్యత వహిస్తూ నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు మనసాల కిషోర్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి మలసాల కుమార్ రాజా,ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షులు నీటి పల్లి దివాకర్, ఎంపిటీసీలు, మాజీ సర్పంచ్లు పాల్గొన్నారు.

## మంచి ఆరోగ్యం కలిగి ఉండే అలవాట్లు చేసుకోవాలి

### అనకాపల్లి మానసిక వైద్య నిపుణుడు శ్రీనివాస్



కశింకోట,ఆగస్టు 6, ప్రభాతవార్త :

జీవితంలో ప్రతి దశలో మంచి ఆరోగ్యం కలిగి ఉండే అలవాట్లు చేసుకోవాలని అనకాపల్లి మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కే.శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని తాళ్లపాలెం సాంఘిక బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి సుమ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితంలో ప్రతి దశలో మంచి ఆరోగ్యం కలిగి ఉండటం చాలా ముఖ్యం. శారీరక బలం, మానసిక ప్రశాంతత, సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం,తగినంత నిద్ర ప్రతి వయసులోనూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లు దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేస్తాయన్నారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం లేదా నడక చేయాలన్నారు. ప్రతిరోజూ రాత్రి 7 నుండి 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలన్నారు. తగినంత మంచి నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవాలన్నారు. యోగా, ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు.డాక్టర్ రామ్ కుమార్ మాట్లాడుతూ రాత్రిపూట ఫోన్ వాడకాన్ని నిషేధించాలన్నారు. టెలి-మానస్ (భారతదేశపు ఉచిత 24/7 మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్) టెలి మానస్ -- ప్రభుత్వ మానసిక ఆరోగ్య సహాయ సేవ ఈ హెల్ప్ లైన్ ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గ్రేస్,హెల్త్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చాలా సంతృప్తిగా ఉంది.. ఇదే మెనూ కొనసాగించాలి



(నక్కపల్లి, ప్రభాతవార్త) :

విద్యార్థులకు ప్రతిరోజు అందించే భోజనం నాణ్యత లోపించకుండా మెనూ ప్రకారం తయారుచేసి వేడివేడిగా వడ్డించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మారెడ్డి సూచించారు. తన పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం నక్కపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు భోజనం సక్రంగా పెడుతున్నారా అనే అడిగిన ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు భోజనశాలకు వెళ్లిన భోజనం రుచి చూసి చాలా సంతృప్తిగా ఉందని ప్రిన్సిపాల్ ఉషారాణిని అభినందించారు. ప్రతిరోజు పర్యవేక్షణ ఉండాలని ఉపాధ్యాయులకు సూచించడంతోపాటు భోజనం వేడివేడిగా తయారుచేసి పిల్లలకు వడ్డించాలని చెబుతూ భోజనం నిర్వాహకుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంఈఓ లు నరేష్, దొర ఉన్నారు.

## ప్రజాభిప్రాయానికి విలువ ఇవ్వని ప్రభుత్వం : సిపిఎం



( నక్కపల్లి, ప్రభాతవార్త):

ప్రజాస్వామ్యానికి ఏమాత్రం కూడా విలువలు ఇవ్వకుండా ప్రజల పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం అప్పలరాజు ఆరోపించారు. ఆయన గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మండలం లో ఏర్పాటు కు పూనుకున్న బల్క్ డ్రగ్స్ పార్కు కొరకు 2025 ఆగష్టు 6 వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ జరిగి నేటికి యేడాది పూర్తి అవుతుందని,యేడాది క్రితం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ముప్పై ఆరు మంది మాట్లాడిగా ముప్పై ఒక మంది నక్కపల్లి ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని ముక్త కంఠంతో వ్యతిరేకించారని, కేవలం ఐదుగురు అధికార పార్టీ నాయకులు మాత్రమే అనుకూలంగా మాట్లాడారని తెలిపారు. మండల కార్యదర్శి ఎం.రాజేష్, మండల కమిటీ సభ్యులు ఎం.మహేష్ బాబు,కె.దేముడు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కార్యచరణ ప్రణాళిక యూనిట్ తనిఖీ



(నక్కపల్లి, ప్రభాతవార్త) :

పాయకరావుపేట నియోజకవర్గంలోని నియోజకవర్గ దృష్టి కార్యాచరణ ప్రణాళిక విభాగం కార్యాలయాన్ని నియోజకవర్గ ప్రత్యేక అధికారి కే. సచిదేవి గురువారం సాయంత్రం తనిఖీ చేశారు.ఈసందర్భంగా ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేటు భాగస్వామ్య కార్యక్రమం (పీ-4), ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, ముఖ్య పనితీరు సూచికలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన వివిధ కార్యక్రమాల పురోగతిని పరిశీలించి, వాటి సమర్థ అమలుపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరేలా చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలని, అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్లాలని సీవీఏపీయూ బృందానికి పలు సూచనలు చేశారు.సమావేశంలో యంగ్ ప్రొఫెషనల్ జయరాం మోరంపూడితో పాటు సీవీఏపీయూ బృంద సభ్యులు శోభారాణి, పైడిరాజు , మణికంఠ, సుప్రియ పాల్గొని, నియోజకవర్గంలో అమలవుతున్న పీ-4 కార్యక్రమాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, పనితీరు సూచికల పురోగతి, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను ప్రత్యేక అధికారికి వివరించారు. అనంతరం ప్రత్యేక అధికారి కే. సచిదేవి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో సీవీఏపీయూ బృందం మరింత సమన్వయంతో పనిచేసి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## రేగుపాలెం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



ఎలమంచిలి, ఆగస్ట్ 6, ప్రభాతవార్త:

మండలంలోని రేగుపాలెం అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఇందిరాదేవి ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిణి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు తల్లిపాలు ఇవ్వటం ద్వారా తల్లి , పిల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పుట్టిన వెంటనే బేబీకి తల్లి ముర్రుపాలు ఇవ్వాలని,ఈ పాలలో వ్యాధి నిరోధక శక్తి నిచ్చే పోషక విలువలు ఉండటంవల్ల బిడ్డ అనారోగ్య సమస్య లేకుండా పెద్దయ్యాక కూడా ఎదుగుదలతో పాటు ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. తల్లికి కూడా రొమ్ము క్యాన్సర్,ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండవన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అపరంజిని,, పీహెచ్ఎన్ లీల, ఏఎన్ఎం రేవతి , ఆశ వర్కర్లు కే లక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు ఎస్ కే ఫాతి మున్నిషా, ఆర్ కనకమహాలక్ష్మి , లోవ లక్ష్మి, రంజాన్ బేబీ, తల్లిదండ్రులు,పిల్లలు పాల్గొన్నారు.

## నేడు హోంమంత్రి నక్కపల్లి రాక



(నక్కపల్లి, ప్రభాతవార్త):

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం మండలంలోని దేవవరం గ్రామం నుంచి రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం అనే నినాదంతో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇంటింటా టిడిపి కార్యక్రమంలో పాల్గొంటారని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు లు సంయుక్తంగా ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ముందుగా ఒడ్డు మెట్ట వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటా టిడిపి కార్యక్రమంలో పాల్గొంటారని, కార్యక్రమం అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద క్లస్టర్ ఇన్చార్జిల్లతోపాటు వివిధ పార్టీ బాధ్యతల సమావేశంలో పాల్గొనడంతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రతిష్టాత్మంగా జరిగే కార్యక్రమాన్ని ప్రతి పార్టీ కార్యకర్త నాయకులు, మహిళలు, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

7skl13:7skl13.qxd 06-08-2026 22:31 Page 1



## అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు

**శ్రీకాకుళం, ఆగస్టు 6, ప్రభాతవార్త :**



ఆగస్టు నెల 1వ తేదీ నుంచి 7 వరకు తల్లిపాలు వారోత్సవాలు ఐసిడిఎస్‌లో భాగంగా ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం 41వ వార్డుకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలు దమ్మలరెల్లి వీధి, 29 వార్డు మెర్జింగ్, చిన్నపిల్లివారివీధి, ఎచ్చెర్ల వీధి మెర్జింగ్ కేంద్రాల్లో ఈ వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి సెక్టార్ సూపర్‌వైజర్ బి.యోగీశ్వరమ్మ, ఏఎన్ఎం, ఆశా వర్కర్, సచివాలయం ఎం ఎస్ కె ఏరియాలో గర్భిణీలకు, బాలింతలకు, 7-3 సంవత్సరాల పిల్లలకు పాలిచ్చే తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. టీచర్స్ కె.పార్వతి, ఎల్.జ్యోతి, కే.అరుణ కుమారి, ఎన్.శ్రీదేవి, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ పరిజ్ఞానాన్ని పెంచేందుకు 'ఏఐ సాథి ఫర్ ఎడ్యుకేటర్స్' ప్రారంభం

**ఎచెర్ల, ఆగస్టు 6, ప్రభాతవార్త :**

కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సహాయంతో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్, మహారాష్ట్ర జూలై 14, 2026న మంత్రాలయలో 'ఏఐ సాథి ఫర్ ఎడ్యుకేటర్స' ప్రారంభించింది. ఏఐ సాథి కోర్స్‌ను విద్యాశాఖ మంత్రి, దాదాజి భూసె ప్రారంభించారు. టీచర్లలో ప్రాథమిక కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిజ్ఞానాన్ని పెంచడానికి రూపొందించబడిన ఈ మొట్టమొదటి నిర్మాణాత్మక వృత్తిపరమైన నైపుణ్య వికాస కార్యక్రమం, 'ఏఐ సాథి ఫర్ ఎడ్యుకేటర్స్' విద్యాభ్యాసంలో అర్థవంతమైన ఏకీకరణను అనుకూలపరుస్తుంది.

## ఎలక్ట్రీషియన్ నుంచి డ్రైవర్ వరకు..

**టెక్కలి, ఆగస్టు 6, ప్రభాతవార్త :**

దేశంలో లక్షలాది మంది నైపుణ్య కార్మికులకు ఎన్నో సంవత్సరాల అనుభవం ఉన్నప్పటికీ, తమ పనితీరును ఉద్యోగాలు కల్పించే సంస్థలకు సులభంగా పరిచయం చేసే అవకాశం చాలా మందికి లేదు. ఉద్యోగానికి అవసరమైన వివరాలను సిద్ధం చేయడం, ఇంటర్నెట్‌లో నమోదు చేసుకోవడం, ఉద్యోగ అవకాశా లను వెతకడం వంటి పనులు ఇప్పటికీ చాలామందికి సవాలుగానే ఉన్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా హ్యారిస్టెక్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత వేదిక బోధియో.ఏఐ ప్రారంభమైంది.

## పిల్లలకు తల్లి పాలు ఎంతో ఆరోగ్యం

**సంతబొమ్మాళి, ఆగస్టు 6, ప్రభాతవార్త :**



తల్లి పాలు పిల్లలకు ఎంతో ఆరోగ్యమని ఐ సి డి ఎస్ సూపర్‌వైజర్లు పద్మలత, రాము అన్నారు. గురువారం మండలంలోని బోరుభద్ర సెక్టార్ పరిధిలో మలగాం అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలతో ప్రపంచతల్లి పాలవారోత్సవాలు నిర్వహించారు. పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు ద్వారా ఇస్తున్న పౌష్టికాహారంతో పాటు తల్లిపాలు ఇవ్వడం ద్వారా బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే గర్భిణీలకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు ధనం, కృష్ణవేణి, శారద, వనజాక్షి , తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించకుండా అభివృద్ధి పనులా...?

### చెరువు పనులను అడ్డుకున్న స్థానికులు



**వీరఘట్టం, ఆగస్టు 6 ప్రభాతవార్త :**

ఆక్రమణలు తొలగించకుండా అభివృద్ధి పనులా... ఇదెక్కడ విడ్డూరం... ఎవరైనా పనులు చేపట్టేటప్పుడు ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్లియర్‌గా ఉందా లేదా అని తెలుసుకున్నంత పనులు చేపట్టడం ఆనవాయితీ... అయితే ఇదేమి లేకుండా మండల కేంద్రంలోని కొత్త కోనేరు చెరువు అభివృద్ధి చేసేందుకు పనులు ప్రారంభించారు. అయితే దీనిని గమనించిన స్థానికులు గురువారం చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలు తొలగిస్తే గాని అభివృద్ధి పనులు చేయొద్దంటూ అడ్డుకున్నారు. సర్వే నెంబరు 306లో 10 ఎకరాల 84 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న కొత్త కోనేరు చెరువు ప్రస్తుతం మూడు ఎకరాల 18 సెంట్లు వరకు ఆక్రమణలకు గురైనట్లు అధికారులు గుర్తించారు. అయితే ఈ ఆక్రమణలను తొలగించకుండానే పనులు చేస్తుండడంతో స్థానికులు ఆగ్రహించి పనులు జరుగకుండా అడ్డుకున్నారు. చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలతో పాటు పక్కా నిర్మాణాలను కూడా తొలగించి పనులు చేపట్టాలన్నారు. అయితే ఇదే విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు పోలీసులు చెరువును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడకు చేరుకున్న తహశీల్దార్ వి.రాజేశ్వరరావును విలేకరులు వివరణ కోరగా ఈ చెరువు ఆక్రమణలకు గురైనట్లు తాము గుర్తించామన్నారు. ఇప్పటికే వారికి నోటీసులు కూడా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వారికిచ్చిన సమయంలో ఈ ఆక్రమనులను తొలగించాలన్నారు. ఏది ఏమైనా చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలు పూర్తిగా తొలగిస్తేనే పనులు ప్రారంభించాలని స్థానికులు ఖరాఖండిగా చెబుతున్నారు. ఈ చెరువు నిర్మాణం జరిగితే వీరఘట్టం ఎంతో సుందరంగా ఉండడమే కాకుండా, పలువురుకి ఆరోగ్యాన్నిచ్చి, వన్నె తెచ్చే విధంగా రూపు దాల్చుకుంటుందని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణదారులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా వాటిని తొలగించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. మరి ఇందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం మరి..!

## సౌత్ జోన్ హ్యాండ్ బాల్ పోటీలకు జ్ఞాన భారతి విద్యార్థులు

**ఇచ్ఛాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



సీబీఎసఈ సౌత్ జోన్ హ్యాండ్ బాల్ పోటీలకు జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు తరలి వెళ్లారు. 7 నుండి 10 వరకు పాయకరావుపేటలోని ప్రకాష్ విద్యా నికేతన్ పాఠశాలలో ఈ పోటీలు జరగనున్నాయి. జ్ఞాన భారతి పాఠశాల నుంచి అండర్ 17 బాలుర విభాగంలో విద్యార్థులు పాల్గొంటున్నారు. పాఠశాల జట్టులో ఆహిల్ అక్బర్ ఖాన్, పి.కృష్ణ, కార్తీక్, గేదెల మోహిత్, శ్రీకుమార్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, శక్తికాంత పండా, కె.వెంకటరెడ్డి, పి.హర్షిత్ రెడ్డి, ఆదిత్య నాయక్ ఉన్నారు. ఈ జట్టుకు కోచ్‌గా పాఠశాల పిఈటి కైలాస్ కుమార్ పండా, మేనేజర్‌గా మరో పిఈటి విక్రమ్ వ్యవహరిస్తున్నారు. పోటీలకు వెళుతున్న విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ పాఠశాల కార్యదర్శి సీఈవో జోహార్ ఖాన్, ప్రిన్సిపాల్ ఐబి పండా, ప్రధానోపాధ్యాయురాలు రసీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీం ఖాన్ అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలు పంపిణీ

**సంతబొమ్మాళి, ఆగస్టు 6, ప్రభాతవార్త**



దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పి.గంగన్న తమ జన్మదిన వేడుకలను పాఠశాలలో విద్యార్థుల నడుమ గురువారం కోలాహలంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు హెచఎంకి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడు తూ విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ సందర్భంగా జన్మదిన కానుకగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు మిఠాయిలు ఇస్తూ ఎంతో పవిత్రమైన, విజ్ఞానదాయకమైన భగవద్గీత పుస్తకాలను 305 మంది విద్యార్థులకు, 90 పుస్తకాలను ఉపాధ్యాయులకు, కమిటీ సభ్యులకు అందచేసి భగవద్గీతను మించిన గ్రంథం ప్రపంచంలో ఏదీ లేదని దీనిని మనం చదివి ఆచరించినట్లయితే మంచి పౌరులుగా మనం మనకలుగుతామని తెలిపారు. ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, జె.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, అన్నాజీరావు, శారదాంబ, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, శ్రీధర్, విజయలక్ష్మి, రోషిని, మల్లేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, భాస్కరరావు, తిరుపతిరావు, పాఠశాల కమిటీ సభ్యులు తరుణ్ పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం

**ఇచ్ఛాపురం, ఆగస్టు 6 , ప్రభాతవార్త:**



తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం అని 22 వ వార్డు మాజీ కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ అన్నారు. వార్డులో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిం చారు. ఐసిడిఎస్ పిఓ ఎం.రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏ.ఎన్. ఎం.ఎర్రమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు కుండల సురేఖ, ఫాతిమా బేగం, ఎన్.జ్యోతి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## నేడు తిలారులో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్న మంత్రి

**కోటబొమ్మాళి, ఆగస్టు 6 ప్రభాతవార్త :**

మండలం తిలారు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం ఉదయం రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించనున్నారని ఆయన వ్యక్తిగత పీఏ లాడి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 9 గంటలనుంచి పలు రహదారులు ప్రారంభోత్సవంతో పాటు నారాయణవలస, పెద్దబమ్మిడి, చిన్నబమ్మిడి రైతులకు పట్టాదారు రాజముద్రతో కూడిన పాస్పుస్తకాలు పంపిణీ చేస్తారని మధ్యాహ్నం 12 గంటలకు తిలారులో జిల్లా చేనేత సోదరులతో నేతన్న సేవలో కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## లంపిస్కిన్ వ్యాధి సోకితే రైతుకు ఆర్థిక నష్టం తప్పదు

**కోటబొమ్మాళి, ఆగస్టు 6, ప్రభాతవార్త :**



పశువులకు లంపిస్కిన్ వ్యాధి సోకితే సంబంధిత రైతుకు ఆర్థిక నష్టం తప్పదని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన పశువైద్యాధికారి డాక్టర్ ప్రజ్ఞచైతన్యతో కలిసి మండలంలో గల నిమ్మాడ, దంత, చలమయ్యపేట, తిలారు, మంచాలపేట గ్రామాల్లో 343 పశువులకు లంపిస్కిన్ (ముద్ద చర్మవ్యాధి) నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధికి తగ్గించేందుకు మందులేదని, అందుకే ముందస్తుగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాలు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ వ్యాధి సోకిన పశువులలో పాలు ఉత్పత్తి తగ్గడం, బరువు తగ్గడం, సంతానోత్పత్తి సమస్యలు, తోలు దెబ్బతినడంతో పాటు ఒకసారి మరణం సంభవించడం వల్ల రైతులకు పెద్ద ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వరలక్ష్మి, వెంకటరమణ, సత్యనారాయణ, శంకర్, శ్రీకర్, నారాయణ, గ్రామ పెద్దలు వెలమల కామేశ్వరరావు, మంచాల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలి



**ఆముదాలవలస, ఆగస్టు 6, (ప్రభాతవార్త) :**

డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలని, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆముదాలవలస నియోజకవర్గ వైఎసఆర్సిపి యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు. నియోజవర్గం పరిశీలకులు కరిమి రాజేశ్వరరావు పర్యవేక్షణలో జరిగే దీక్ష కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి రూ.3 వేలు తక్షణమే చెల్లించాలని కోరారు. డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజనామా చేయాలని డిమాండ్ చేశారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత అమలు చేయని కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. బొడ్డేపల్లి రమేష్ కుమార్, గురుగుబెల్లి శ్రీనివాసరావు, అప్పలనాయుడు, ఎన్ని రామచంద్రరావు, కూటికుప్పల సన్యాసిరావు, బొడ్డేపల్లి విశ్వేశ్వరరాజు, దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి మన్మధరావు, మొండేటి కూర్మారావు, పొడుగు శ్రీనివాసరావు, కూన రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంలో భాగంగా నోటీసులపై అవగాహన సదస్సు

### ఎన్నికల నమోదు అధికారి ఎం.లావణ్య

**ఆమదాలవలస, ఆగస్టు 6, (ప్రభాతవార్త) :**



ఆముదాలవలస నియోజకవర్గానికి చెందిన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ, మ్యాపింగ్ పురోగతి, వ్యత్యాసాలకు సంబంధించిన నోటీసుల జారీ, విచారణల షెడ్యూల్ తదితర అంశాలపై వారికి వివరించారు. అలాగే ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలను సమీక్షించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. అనంతరం, కొత్తగా నియమితులైన అదనపు సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగా నియమితులైన అదనపు ఏ ఈ ఆర్ వోలు మరియు బి ఎల్ ఓ లు హాజరయ్యారు. ఆమదాలవలస, బూర్జ, సారవకోట, పొందూరు మండలాలకు చెందిన ఏ ఈ ఆర్ వో లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియలో వారి పాత్ర, బాధ్యతలు, విధులు మరియు అనుసరించాల్సిన విధివిధానాల గురించి ఎన్నికల నమోదు అధికారి ఎం.లావణ్య వారికి సమగ్రంగా వివరించారు. ఎన్నికల అధికారి దువ్వాడ అమర్నాథ్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయండి



### -ఆర్థిక మంత్రి కేశవ్‌ను కోరిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

**రణస్థలం, ఆగస్టు 6, ప్రభాతవార్త :**

ప్రాంతీయ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటుకు అవసరమైన నిధులు చేయాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కోరారు. ఆయన గురువారం మంత్రిని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే తోటపల్లి, మడ్డువలస కాలువల ఆధునీకరణ మరియు నిర్వహణ పనులకు నిధుల మంజూరు చేయడంతో పాటు ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలోని పలు పెండింగ్ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. రణస్థలంలో ప్రస్తుతం ఉన్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, మత్స్యకారుల జీవనోపాధికి కొండంత అండగా నిలవాలని ఆయన కోరారు.ఎచ్చెర్ల ప్రజల సంక్షేమం, ప్రాంతీయ ప్రగతి కోసం ఎమ్మెల్యే ఎనఇఆర్ చేసిన విజ్ఞప్తులపై ఆర్థిక మంత్రి కేశవ్ సానుకూలంగా స్పందించి నిధుల విడుదల, ప్రాజెక్టుల పురోగతికి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## డీజీపురంలో తల్లిపాల వారోత్సవాలు

**కంచిలి, ఆగస్టు 6 , ప్రభాతవార్త :**



డీజీపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు సెక్టార్ స్థాయిలో జరిగాయి. సీడీపీఓ మాట్లాడుతూ తల్లిపాలు పట్టడం వల్ల తల్లికు బ్రెస్ట్ కాన్సర్ రాకుండా మాత్రమే కాకుండా గర్భసంచి యద స్థానానికి వస్తుందని, 6 నెలలు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆర్.ధనలక్ష్మి, గ్రామ పెద్దలు లడ్డు కేసర పాత్రో, పూర్ణ చంద్ర బిసాయి, ప్రకాష్ మాస్టారు, కార్యకర్తలు శ్రీలత, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేశారు... మట్టి తీయడం మరిచారు

### ప్రమాదకరంగా మారిన దుర్గంపేట రహదారి



**సంతబొమ్మాళి, ఆగస్టు 6, ప్రభాతవార్త**

సంతబొమ్మాళి–కోటబొమ్మాళి ప్రధాన రహదారిలో దుర్గంపేట వద్ద రహదారి ప్రమాదకరంగా మారింది. ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిగే దాదాపు రెండు నెలల గడిచిన రోడ్డు పైన వేసిన మట్టి తీయకపోవడంతో వన్‌వేగా మారి ప్రమాదాన్ని తలపిస్తుంది. రహదారులు విస్తరణలో భాగంగా సీతన్నపేట నుంచి దుర్గంపేట వరకు ఈ రహదారి కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టారు. అయితే అప్పట్లో గుత్తేదారుడు కక్కుర్తి, అధికారులు నిర్లక్ష్యం కారణంగా రోడ్డుపైన ఉన్న విద్యుత్ స్తంభాలు వదిలేయడంతో విస్తరణ మాట ఎలాగున్నా రోడ్డు మధ్యలో ఈ స్తంభాలు దర్శనమిస్తున్నాయి. ఇక్కడ ఈ రోడ్డు నిర్మించి ఉపయోగం ఏముందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు నెలల క్రితం పక్కా సిమెంటు రోడ్డు వేశారు. కానీ నెలలు గడుస్తున్న ఒక వైపు వేసిన మట్టి రాళ్లు తీయలేదు. దీనివలన వాహనచోదకులకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్న అధికారుల దృష్టికి వచ్చినా ఎవరు పట్టించుకోవటం లేదు. ఈ రోడ్డు మీద సంతబొమ్మాళి, కోటబొమ్మాళి అధికారులు నాయకులు రోజుకు పదిసార్లు తిరుగుతున్న ఎవ్వరికి పట్టనట్టు ఉన్నారు. ప్రమాదాలు జరిగితే స్పందిస్తారా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు పైన వేసిన మట్టి తొలగించి పూర్తి స్థాయిలో రోడ్డు వినియోగంలోకి తేవాలని మధుసూదనరావు కోరారు.

## డిఎస్సీపై రిలే నిరాహార దీక్ష

**ఇచ్ఛాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



డీఎస్సీపై వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్షలను ఎమ్మెల్సీ నర్తు రామారావు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు డీఎస్సీ నియామకాలలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, నిరుద్యోగ భృతి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇచ్ఛాపురం బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. డీఎస్సీ నియామకాలలో చోటు చేసుకున్న అక్రమాలపై సమగ్ర సీబీఐ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, పార్టీ అభిమానులు పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## పదవీ విరమణ చేసిన ఐటిడిఏ ఉద్యోగులకు సన్మానం

**సీతంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త :**



సీతంపేట ఐటిడిఏలో మూడు దశాబ్దాల పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన జూనియర్ అసిస్టెంట్ జి.ప్రకాశరావు, మెకానిక్ భూలోకంలను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని దుశ్శాలువలు కప్పి, జ్ఞాపికలు అందజేసి వారి సేవలను కొనియాడారు. సంస్థ అభివృద్ధిలో వారు అందించిన సేవలు చిరస్మరణీయమని, తమ విధులను నిబద్ధతతో నిర్వహించి సహోద్యోగులకు ఆదర్శంగా నిలిచారని ప్రాజెక్ట్ ఆఫీసర్ పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా వారు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, డిప్యూటీ డైరెక్టర్ అన్నదొర, అడ్మినిస్ట్రేటివ్ అధికారి సునీల్, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి విజయరాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## దళితుల సమస్యలు పరిష్కరించాలి

### తహసీల్దార్‌కు కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం వినతి



**వీరఘట్టం, ఆగస్టు 6, ప్రభాతవార్త :**

వీరఘట్టం మండలంలోని దళితులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, మౌలిక సదుపాయాల కొరత, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల సక్రమ అమలు, సంక్షేమ పథకాల పారదర్శక అమలుపై తక్షణ చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్), వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం మండల తహసీల్దార్ రాజేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎన్.సింహాచలం, సిఐటియు ఉపాధ్యక్షులు వి.ఇందిరా మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాల్లో దళితులకు చెందిన అసైన్డ్, డి-పట్టా, లీజ్ పట్టా భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు నాయకులు ఎన్.ప్రసాద్, కెవిపిఎస్ నాయకులు ఏ.రాము, గౌరీ ఏ.అనూష, గురయ్యా, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వింజంపాడు ఆలయంలో చోరీ

### -సుమారు 40వేల రూపాయలు విలువ చేసే కిరీటం అపహరణ

**కోటబొమ్మాళి, ఆగస్టు 6 , ప్రభాతవార్త :**



హరిశ్చంద్రపురం పంచాయతీ వింజాంపాడు గ్రామంలో గల షిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. సుమారు 40,000 రూపాయలు విలువ చేసే బాబా విగ్రహం తలపై ఉన్న బంగారు కిరీటం అపహరణకు గురైంది. వివరాల్లోకి వెళితే ఎప్పటిలాగే గురువారం ఉదయం ఆలయ పురోహితుడు బంకుపల్లి శాస్త్రి ఆలయ తలుపులు తెరిచేసరికి అందులో ఉన్న రెండు హుండీలను పగలగొట్టబడి ఉండడానికి గమనించి, బాబా వైపు చూసేసరికి కిరీటం అపహరణకు గురైనట్లు గుర్తించాడు. వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇచ్చి, వారిద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్థానిక సీ.ఐ పి.శ్రీనివాసరావు నేతృత్వంలో ఇన్‌చార్జ్ ఎస్.ఐ సింహాచలం సిబ్బంది ఆలయానికి చేరుకొని దర్యాప్తు నిర్వహించారు. అనంతరం క్లూస్ టీం రంగంలోకి దిగింది. అయితే చోరీకి పాల్పడ్డ వ్యక్తి దుప్పటి నిండుగా కప్పుకొని వచ్చి సీ.సీ కెమెరాలకు సంబంధించి వైర్లను తెంచి వేశాడు. తాజాగా పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు చెబుతున్నారు. మొత్తం మీద పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



## బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

**రాజాం, ఆగస్టు 6, ప్రభాతవార్త :**

అక్రమ మద్యం అమ్మకాలను నియంత్రించే చర్యలలో భాగంగా, రాజాం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతంలో అనధికార మద్యం అమ్మకాలు (బెల్ట్ షాపులు) నిర్వహిస్తు పట్టుబడిన (10) మంది పాత నేరస్థులను బిఎనఎస్ ఎస్ చట్టం-2023లోని సెక్షన్ 129 కింద వంగర తహసిల్దార్ మరియు మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి బైండోవర్ చేయడమైనది. ఈ బైండోవర్ ప్రక్రియలో, ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల అపరాధ రుసుము పూచీకత్తుపై ఒక సంవత్సర కాలవ్యవధి కి బైండోవర్ చేయడమైనది. ఈ సందర్భంగా రాజాం ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహించడం అనేది చట్టరీత్యా నేరమని భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి

### బిజెపి మండల అధ్యక్షుడు నెమలిపురి రవికుమార్

**మెళియాపుట్టి, ఆగస్టు 6, ప్రభాతవార్త :**



మెళియాపుట్టి మండల అధ్యక్షుడు నెమలిపురి రవికుమార్ ఆధ్వర్యంలో పట్టుపురం గ్రామంలో శివాలయం ప్రాంగణం వద్ద సుమారు 100 మంది బిజెపి పదాధికారులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ జె.పరమేశ్వరరావు, పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రాఘవరావు, పూర్వపు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ శరత్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు టి.భూపతిరావు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వి.రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ వెంకట్రావు, మండల ప్రధాన కార్యదర్శి బి.శాంతారావు, పోలాకి మురళి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వి.భోగేశ్వరరావు, కిషన్ మోర్చా అధ్యక్షులు బి.పాపారావు, ఎస్టీ మార్చా అధ్యక్షులు ఎస్ రాములు, మండల ఉపాధ్యక్షులు కే మురలీధర్, సిహెచ్ బాబుజీ, వైశ్యర శ్రీనివాస్, లాభాల కృష్ణారావు, మండల కార్యదర్శి ఎల్.నాగమణి, వి.రోజాకుమారి, ఐటీ సెల్ కన్వీనర్ జై.తిరుపతిరావు, మండల కోశాధికారి వై.దిలీప్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు లేకపోవడంతో నానా అవస్థలు



**రాజాం, ఆగస్టు 6, ప్రభాతవార్త :**

రాజాం మున్సిపాలిటీ పరిధిలో అమ్మవారి కాలనీ ఏడవ వీధిలో సత్యసాయి బాబా మందిరం ఎదురుగా, అలాగే మందిరం వెనక వీధిలో కూడా సరైన డ్రైనేజీ సిసి రోడ్లు లేకపోవడంతో స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో చాలా కమిషనర్లకు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న ఎటువంటి పురోగతి కనిపించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా సి సి రోడ్డుకు సంబంధించి అధికారులు నివేదికలు తయారు చేశారని చెప్పడం తప్ప ఎటువంటి పని జరగలేదు. ఇప్పటికైనా తక్షణమే మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆయా ప్రాంతాల వీధుల్లో డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

## సంక్షేమానికే పెద్దపీట : లక్ష్మణరావు

**కోటబొమ్మాళి, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు కొత్తపేట మాజీ ఎంపిటిసి మక్క లక్ష్మణరావు అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా లక్షలాది మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేయడం ఆనందదాయకం అని అన్నారు. దేశంలోనే మరే రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కరపత్రాలు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ టీడీపీ కార్యకర్త ధర్మాన నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

7-8Pg9th cheli.qxd:7-8Pg9th cheli.qxd 1/1/02 6:10 AM Page 1



# పొదుపుతోపాటు దాతృత్వం..



పిల్లలకిచ్చే మొత్తం పాకెట్ మనీని సొంతంగా ఖర్చు పెట్టుకుంటున్నారా. అయితే ఈ కిడ్డీబ్యాంకులు కొనివ్వండి. ఇవైతే పొదుపుతోపాటు నలుగురికీ సాయపడటాన్నీ నేరిస్తాయి. బాల్యం నుంచే పొదుపు చేయడం నేర్పిస్తే భవిష్యత్తులో వారికి ఆర్థిక ప్రణాళిక అలవడుతుంది. చేతిలో ఉన్నదంతా ఖర్చు పెట్టకుండా, కొంతైనా పొదుపు చేయడంవల్ల అత్యవసరానికి ఉపయోగపడుతుందని అర్థమవుతుంది. అలాగే తమవద్ద ఉన్నదాంట్లో కొంతైనా పేద పిల్లలకు, అనాథలకు అందించడం చిన్నప్పటి నుంచి పిల్లలకు అలవాటు చేస్తే వాళ్లలో దయాగుణం పెరుగుతుంది. ఈ లక్షణాలు పిల్లలకు రావాలంటే ప్రత్యేకంగా వస్తున్న ఈ కిడ్డీ బ్యాంకులను అందించండి. వీటిని రకరకాల రంగుల్లో జంతువుల ఆకారాల్లో పిల్లలను ఆకర్షించేలా తయారుచేస్తున్నారు. వీటిలో విడివిడిగా ఉన్న అరలపై పొదుపు, దానం, ఖర్చు అంటూ ప్రింట్ చేసి ఉంటుంది. వీటన్నింటిలోనూ తమ వద్ద ఉన్న నగదును సమానంగా వేయడం నేర్పితే చాలు. చిన్నారులకు క్రమేపీ ఇదొక అలవాటుగా మారుతుంది.

**ఖాళీ సీసాలతో..** ఇంట్లోనే... మార్కెట్‌లో దొరుకుతున్నవే కొనాలనేం లేదు. వీటిని ఇంట్లోనూ తయారుచేసి పిల్లలకు అందించొచ్చు. ఒకే ఆకారం, పరిమాణంలో ఉన్న మూడు ఖాళీ సీసాలు తీసుకొని సేవింగ్స్, టాయ్స్, డొనేషన్ అని రాసి వాటికి అంటించాలి. హోం మేడ్ కిడ్డీ బ్యాంకులు సిద్ధమవుతాయి. ఖాళీ పౌడర్, కూల్‌డ్రింక్ డబ్బాలకు స్టిక్కర్లు అంటించినా చాలు. వీటిని పిల్లలతోనూ సరదాగా సెలవురోజుల్లో తయారు చేయించొచ్చు. మరింకెందుకు ఆలస్యం? మీ బుజ్జాయిలకూ పొదుపు అలవాటు చేయండి. □

**తక్కువ ఖర్చుతో** తొందరగా తాజా మెరుపుని పొందాలంటే మనందరి మొదటి ఎంపిక ముల్తానీ మట్టే. దీన్ని ఎక్కువగా ముఖానికి మాస్క వేసుకునేందుకు వాడతారనే తెలుసు. కానీ ఇది జుట్టుకీ బోలెడన్ని ప్రయోజనాలు ఇస్తుందట.

# జుట్టుకి ముల్తానీ మాస్క్!



ముల్తానీ మట్టి జుట్టకి ఉన్న మురికినీ, చుండ్రునీ వదలిస్తుంది. మాడుపై అదనంగా విడుదలయ్యే నూనెల్ని నియంత్రిస్తుంది. కండిషనర్‌గా పనిచేసి కురులను మృదువుగా, మెరిసేలా చేస్తుంది. ఇందుకు ముల్తానీ మట్టి, బియ్యప్పిండి సమాన భాగాలుగా తీసుకుని కప్పు పెరుగు, ఓ గుడ్డులోని తెల్లసొన కలిపి మెత్తని పేస్టులా చేయాలి. దీన్ని మాడు నుంచి చివర్లకు పట్టించాలి. అరగంటాగి గాఢత లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి. నాలుగుచెంచాల ముల్తానీ మట్టికి రెండుచెంచాల నిమ్మరసం, చెంచా పెరుగు చేర్చి పేస్ట్‌లా చేయాలి. దీన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించాలి. అరగంటాగి రసాయనాలు లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి. కురులు నిగనిగలాడతాయి. ఇందులోని యాంటీబ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబయాల్ లక్షణాలు చుండ్రుని తగ్గిస్తాయి. ★

# చినుకుల్లో మెరుపులీనుతూ..



**సీజన్ ఏదైనా..** ముఖం అందంగా మెరవాలనుకుంటాం. అయితే ఈ వర్షాకాలంలో తడిసినప్పుడు మేకప్ కరుగుతుంది. ముఖమంతా ప్యాచ్‌లుగా కనిపించడంతో ఇబ్బందిగా అనిపిస్తుంది. అలాకాకుండా ఉండాలంటే మేకప్‌లో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చాలు. చర్మాన్ని ఈ సీజన్‌లో పొడారనివ్వకుండా జాగ్రత్తపడాలి. వాతావరణం చల్లగా ఉందంటూ నీటిని తీసుకోకుండా ఉండకూడదు. శరీరానికి కావాల్సినంత నీటిని అందించాలి. అప్పుడే చర్మం ఆరోగ్యంగా తేమగా ఉంటుంది. ఇక మాయిశ్చరైజర్ విషయానికొస్తే మిగతా కాలాల్లో వాడే దానికి ప్రాధాన్యం ఇవ్వకూడదు. ఇది ముఖాన్ని జిడ్డుగా మారుస్తుంది. ఆ తరవాత ముఖంపై వేసే మేకప్‌నూ ప్రభావితం చేస్తుంది. బదులుగా నాణ్యమైన, నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ను ఎంచుకుంటే సరి. ఇది మేకప్‌కు మంచి బేస్ అవుతుంది. చినుకులు పడినప్పుడు కూడా ముఖంపై ప్యాచెస్‌లా కనిపించనివ్వదు. మస్కారా కూడా వాటర్‌ప్రూఫ్ అయితేనే మేలు. కళ్లకు పెట్టిన వెంటనే త్వరగా ఆరుతుంది. తడికి కరగకుండానూ ఉంటుంది. మేకప్ తీసేయాలనుకున్నప్పుడు గులాబీనీళ్ల లోనో కొబ్బరినూనెలోనో ముంచిన దూదితో తేలికగా శుభ్రం చేయొచ్చు.

**పౌడర్ ఆధారితంగా...** ముఖ చర్మం మృదువుగా మెరిసేలా కనిపించడానికి ముందుగా వేసే ప్రైమర్ విషయంలో మ్యాట్ ఫినిష్ ఇచ్చేదాన్ని ఎంచుకోవాలి. మేకప్ చెరిగిపోకుండా ఇది నిలపగలుగుతుంది. అలాగే మేకప్‌లో క్రీమ్స్ వినియోగంకన్నా పౌడర్ వాడితే మంచిది. ఈ సీజన్‌లో లైట్ వెయిట్ లిక్విడ్ ఫౌండేషన్‌లో ముందుగా కొంచెం వదులుగా ఉండే పౌడర్ కలుపుకోవాలి. మందపాటి ఫౌండేషన్ బ్రష్‌తో తేలికపాటిలేయర్స్‌గా అప్లై చేయాలి. ఈ విధానంలో ముఖం తడిసినా ప్యాచెస్‌లా కనిపించదు.

**తక్కువగా....** లిప్‌స్టిక్ గ్లాసీగా కనిపించేది కాకుండా మ్యాట్ లుక్ ఇచ్చేది తీసుకోవాలి. అనుకోకుండా చినుకుల్లో తడిసినప్పుడు ఇది చెరగకుండా, పెదవులకు న్యూట్రల్ టింట్ ఇస్తుంది. ఎక్కువ సమయం తాజాగా కనిపించేలానూ చేస్తుంది. అంతేకాదు, వర్షాకాలంలో ఎంత తక్కువ మేకప్ వేస్తే అంత మంచిది. చెక్కిళ్లు, గడ్డం, ముక్కు చివర, కనుబొమల మధ్య మాత్రం వాటర్‌ప్రూఫ్ కన్సీలర్‌ను బ్రష్‌తో కాస్తంత హైలైట్ చేయగలిగితే చాలు. చివరగా మేకప్ సెట్టింగ్ స్ప్రే తప్పనిసరి. ఇది మేకప్ కరగకుండా కాపాడుతుంది. చినుకుల్లోనూ మెరిసే మోము సొంతమవుతుంది. ★

# లక్ష్మీదేవి అనుగ్రహం



అన్ని సమస్యల్లోకి ఆర్థికపరమైన సమస్య పెద్దదిగా కనిపిస్తుంది. మానసికంగాను .. శారీరకంగాను కుంగదీస్తుంది. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు నిస్సహాయుడిని చేసి వేదనకి గురిచేస్తుంది. అందువలన ప్రతి ఒక్కరూ కూడా ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురు కాకుండా చూడమనే దైవాన్ని వేడుకుంటారు. ఆర్థికపరమైన ఇబ్బందులు దరిచేరకుండా ఉండాలంటే లక్ష్మీదేవి అనుగ్రహం వుండాలని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. లక్ష్మీదేవి ప్రీతి చెందితే ఆ తల్లి అనుగ్రహం లభిస్తుంది. అలా లక్ష్మీదేవి అనుగ్రహం లభించేలా చేసేదిగా 'ఆశ్వయుజ పౌర్ణమి' కనిపిస్తుంది. ఈ రోజున లక్ష్మీదేవికి ఎంతో ప్రీతికరమైన 'కోజాగరీ వ్రతం' ఆచరించాలనేది మహర్షుల మాట. ఈ రోజున ఈ వ్రతాన్ని ఆచరించి .. మిగిలిన సమయమంతా కూడా భక్తి శ్రద్ధలతో అమ్మవారిని స్మరిస్తూ .. సేవిస్తూ ఉండాలి. ఆ తల్లిని కీర్తిస్తూనే జాగరణ చేయాలి. ఈ రోజున రాత్రివేళలో ఆకాశ మార్గాన ప్రయాణించే అమ్మవారు, జాగరణ చేసేవారిని అనుగ్రహిస్తుందని చెబుతారు. అందువలన లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందాలనుకునే వారు ఈ వ్రతాన్ని ఆచరించడం మరిచిపోవద్దు. □

# పూల రబ్బరు బ్యాండు !



**పూలంటే ఇష్టపడని** మగువలుంటారా చెప్పండి! కానీ, తీరిక లేకో, కార్పొరేట్ వస్త్రధారణకు నప్పకో పూలు పెట్టుకోవడం తగ్గించేశారు చాలామంది యువత. కానీ, సంప్రదాయంగా చీరకట్టో, లంగా ఓణీ ధరించాక పూలు పెట్టకుండా జుట్టుని వదిలేస్తే ఎబ్బెట్టుగా ఉండదూ! అలాంటి సందర్భాలలో చక్కగా జడ అల్లి ఓ చిన్న పువ్వు అయినా తలలో తురిమి.. మరిసిపోయిన అమ్మ గుర్తొచ్చేస్తుంది. అలాగని మనమే కొనుక్కుందామంటే పొద్దున్నే అంత తీరికెక్కడిది? పైగా ప్రయాణాలు, మీటింగ్‌లూ.. ఇలా మనం తిరిగే హడావుడికి ఇట్టే వాడిపోతాయి. ఇక, మీకా బెంగ అక్కర్లేదు. ఇలాంటి వారికోసమే రబ్బరు బ్యాండ్ల రూపంలో ఆర్టిఫిషియల్ పూల మాలలు వచ్చేశాయి. జడ అల్లుకున్నా, పోనీ వేసుకున్నా, కొప్పు పెట్టుకున్నా.. దీంతో బిగించేయండి రాలిపోతాయనో, వాడిపోతాయనో భయమూ అక్కర్లేదు. చాలా బాగుంది ★

# బిసిబేళ పులిబాత్



**కావలసిన పదార్థాలు:** ఓట్స్: రెండు కప్పులు, కందిపప్పు: ఒక కప్పు ఉల్లిగడ్డలు: రెండు , క్యారెట్లు: రెండుఆలుగడ్డలు: రెండు , బీన్స్: గుప్పెడు నూనె: టేబుల్ స్పూన్, జీలకర్ర: అర స్పూను ఆవాలు: స్పూను ,దాల్చిన చెక్క: చిన్న ముక్క సాంబార్ పొడి: ఒక స్పూను చింతపండు: నిమ్మకాయ సైజులోకరివేపాకు: రెండు రెబ్బల ఉప్పు: తగినంత

**తయారీ :** ముందుగా ఉల్లిపాయలు సన్నగా తరిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత ఆలుగడ్డలు, క్యారెట్, బీన్స్‌లను శుభ్రంగా కడిగి అంగుళం ముక్కలుగా కట్ చేసి ఉడికించి పక్కన పెట్టుకోవాలి. ఓట్స్, కందిపప్పులను విడివిడిగా ఉడికించుకోవాలి. చింతపండు కడిగి రసం తీసి పెట్టుకోవాలి. పొయ్యి మీద బాణలి పెట్టి నూనె వేసి జీలకర్ర, ఆవాలు, దాల్చిన చెక్క వేసి వేయించుకోవాలి. అందులో సన్నగా తరిగిన ఉల్లిపాయలను కూడా వేయాలి. కాస్త వేగాక ఇందాక ఉడికించుకున్న ముక్కలను కలపాలి. ఇందులోనే ఉడికించిన పప్పు, ఓట్స్‌లను కూడా వేయాలి. ముందుగా తీసి పెట్టుకున్న చింతపండు రసం, తగినంత ఉప్పు, సాంబార్ పొడి, కరివేపాకులను కూడా జోడించాలి. అన్నింటినీ బాగా కలిపి బాణలి మీద మూత పెట్టి ఈ మొత్తం మిశ్రమాన్ని బాగా ఉడికించుకుంటే బిసిబేళ పులి బాత్ రెడీ! ★

# 'అనకాపల్లి' ప్రి రిలీజ్ ఈవెంట్‌లో సోనూసూద్



అనకాపల్లి చిత్రం యువత తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో లగడపాటి శ్రీధర్.. భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మించిన రా అండ్ రస్టిక్ చిత్రం అనకాపల్లి. ఈ మూవీలో విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. కాండ్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లేని అందించడమే కాకుండా త్రినాథరావు నక్కిన ఓ ముఖ్య పాత్రను కూడా పోషించారు. సోనూ సూద్ మాట్లాడుతూ.. .. అనకాపల్లి సినిమా ఈవెంట్ కోసం ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది. విక్రమ్, తారక్, సంధ్య అద్భుతంగా నటించినట్టు కనిపిస్తోంది. ఖగేష్ ఈ చిత్రాన్ని గొప్పగా తీసినట్టు అనిపిస్తోంది. అనకాపల్లి సినిమాని అనకాపల్లి ప్రజలు సపోర్ట్ చేయాలి...లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. .. అనకాపల్లి ఈవెంట్‌కు వచ్చిన సోనూ సూద్ గారికి థాంక్స్. ఆయన ఎంతో మందికి దేవుడు. నేను ఈ మూవీని ఆల్రెడీ చూశాను. అద్భుతంగా వచ్చింది. అనకాపల్లిలోనే ప్రేక్షకులతో పాటుగా మళ్లీ సినిమాని చూస్తాను. విక్రమ్ సహిదేవ్ మాట్లాడుతూ.. .. అనకాపల్లి కోసం వచ్చిన సోనూ సూద్ కి థాంక్స్. ఖగేష్ మా అందరి కంటే ఎక్కువగా కష్టపడ్డాడు. అతను పడిన కష్టానికి తగిన ప్రతిఫలం రావాలని కోరుకుంటున్నాను.

## తెర

# 'చెన్నై లవ్ స్టోరీ' రూ. 50 కోట్ల గ్రాసర్‌గా నిలిచింది



స్టోరీ రైటర్, ప్రొడ్యూసర్ సాయి రాజేష్‌కొబ్బరిమట్ట, హృదయకాలేయం, కలర్ ఫొటో, బేబి వంటి చిత్రాలతో స్టోరీ రైటర్‌గా, డైరెక్టర్‌గా, ప్రొడ్యూసర్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు సాయి రాజేష్. ఆయన కథను అందించి ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ తో కలిసి నిర్మించిన తాజా చిత్రం "చెన్నై లవ్ స్టోరీ" ప్రేక్షకాదరణతో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద 50 కోట్ల రూపాయల వసూళ్లను దాటి రెండో వారం లోనూ విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "చెన్నై లవ్ స్టోరీ" సినిమా విజయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు సాయి రాజేష్. హృదయ కాలేయం , కొబ్బరిమట్ట సినిమాల సమయంలో డైరెక్టర్ గా నా పేరు స్టీవెన్ శంకర్ అని పెట్టుకున్నా. స్టీవెన్ స్పీల్ బర్గ్ లోని స్టీవెన్, శంకర్ లోని శంకర్ తీసుకున్నదే స్టీవెన్ శంకర్. దర్శకుడిగా ప్రచార కార్యక్రమాల్లో నేను బయటకు వచ్చి మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉండేది. అమ్మా నాన్నలు పెట్టుకున్న పేరుతోనే మన కెరీర్ కొనసాగించాలి అని అనుకుని కలర్ ఫొటో టైమ్‌లో సాయి రాజేష్‌గా క్రెడిట్స్ లో పేరు వేసుకున్నాను. ప్రేక్షకులు స్టీవెన్ శంకర్ అనే పేరును మర్చిపోయారా అనుకునే టైమ్‌లో మా చెన్నై లవ్ స్టోరీ సినిమాలో హీరో కిరణ్ క్యారెక్టర్ కు స్టీవెన్ శంకర్ అని పెట్టుకోవడం కలిసొచ్చింది. దీంతో ఇంకొంతకాలం ప్రేక్షకులు స్టీవెన్ శంకర్ పేరు గుర్తుపెట్టుకుంటారు. చెన్నై లవ్ స్టోరీ సినిమాకు నేను దర్శకత్వం వహించాలనే ఉద్దేశం లేదు. ఎందుకంటే నేను డైరెక్టర్‌గా బేబి సినిమా హిందీ రీమేక్ వర్క్స్‌లో ఉన్నాను. దాదాపు రెండేళ్లు ఒక సినిమాకు కష్టపడతాను కాబట్టి ఏదైనా రిజల్ట్ తేడాగావస్తే వెంటనే తీసుకోలేను.

# 'కొరియన్ కనకరాజు' ప్రేక్షకులందరినీ అలరిస్తుంది: వరుణ్ తేజ్



**కొరియన్ కనకరాజు కథ విన్నప్పుడు మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు ఏమిటి?**

ముఖ్యంగా ఇందులో ఉన్న ఎంటర్‌టైన్‌మెంట్ నాకు చాలా నచ్చింది. గాంధీ ఈ కథ చెప్పినప్పటి నుంచి నేను నవ్వుతూనే ఉన్నాను. నేను ఏ కథ విన్నా, థియేటర్‌లో కూర్చొని సినిమా చూస్తున్న ప్రేక్షకుడిలాగే వింటాను.

**మీ కటౌట్‌కి సరిపోయే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయనిపిస్తోంది కదా?**

నిజానికి ఒక నటుడు అన్ని రకాల పాత్రలు చేయాలి. నేను అన్ని రకాల పాత్రలు చేస్తాను. పొడవుగా ఉండే హీరోలు కామెడీ చేయకూడదనే ఒక అభిప్రాయం ఉంది. అది సరైనది కాదు. పాత్రను సరిగ్గా రాస్తే కామెడీ కుదురుతుంది.

**ప్రమోషన్స్ కూడా చాలా కొత్తగా చేశారు కదా?**అవునండి. ఈ రోజుల్లో సినిమాను జనాల్లోకి తీసుకెళ్లాలంటే ప్రమోషన్స్ కూడా కొత్తగా ఉండాలి. అంతేకాదు, అవి సినిమా కంటెంట్‌కు కనెక్ట్ అయ్యేలా ఉండాలి.

**సత్యతో మీ కాంబినేషన్ గురించి?**

సత్యతో నాకు చాలా మంచి బాండింగ్ ఉంది. మా ఇద్దరం కలిసి చేస్తున్న మూడో సినిమా ఇది. సత్యను కేవలం కమెడియన్‌గా మాత్రమే చూడకూడదు. తనలో మంచి నటుడు కూడా ఉన్నాడు.

**కొరియన్ భాష నేర్చుకోవడం ఎలా అనిపించింది?**

నాకు కొత్త విషయాలు నేర్చుకోవడం చాలా ఇష్టం. అందుకే నటుడిని అయ్యాను.

**రెండు విభిన్న పాత్రలు చేయడం ఎలా అనిపించింది?**

ఒక నటుడిగా ఇది నాకు చాలా ఛాలెంజింగ్ రోల్. రెండు విభిన్నమైన బాడీ లాంగ్వేజ్‌లు, రెండు భిన్నమైన మనస్తత్వాలు చూపించే అవకాశం రావడం చాలా సంతోషంగా అనిపించింది.నటుడిగా చాలా తృప్తిని ఇచ్చింది.

**మీకు ఫేవరెట్ జానర్ ఏది?**

హ్యూమర్, యాక్షన్ సినిమాలు చూడడం చాలా ఇష్టం.

**ట్రైలర్‌కు ఓజీతో పోలికలు వచ్చాయి కదా?**

కళ్యాణ్ బాబాయ్ ఫ్యాన్స్ కి చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేసిన సినిమా ఓజీ. అందులో జపనీస్ టచ్ ఉంది. అందుకే కొంతమందికి అలాంటి పోలిక అనిపించి ఉండొచ్చు.

**కొరియన్ గెటప్ కోసం ఎలాంటి హోమ్‌వర్క్ చేశారు?**

క్యారెక్టర్ డిజైన్ విషయంలో చాలా ప్లాన్ చేశాం. హెయిర్‌స్టైల్ పూర్తిగా కొరియన్ లుక్‌లో ఉండాలని నిర్ణయించుకున్నాం. కొరియన్లకు స్ట్రెట్, సిల్కీ హెయిర్ ఉంటుంది.

# 'సర్దార్ సర్వాయి పాపన్న' సినిమా పోస్టర్ లాంచ్



డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆర్కే ఫిలింస్ ద్వారా వచ్చే వారం గ్రాండ్ థియేట్రికల్ కు రాబోతున్న యానివే ఎషన్ మూవీ బహుజన చక్రవర్తిగా కీర్తి పొందిన చారిత్రక వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర ఆధారంగా దర్శక నిర్మాత వెంకటేష్ గౌడ్ లింగంపల్లి రూపొందించిన యానిమేషన్ మూవీ "సర్దార్ సర్వాయి పాపన్న". ఈ సినిమాను వి.జి. మూవీ మేకర్స్ సమర్పిస్తోంది. దీపక్ న్యాతి నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు వహిస్తున్నారు. ఈ యానిమేషన్ మూవీ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆర్కే ఫిలింస్ ద్వారా వచ్చేవారం గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్ర పోస్టర్ లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు "సర్దార్ సర్వాయి పాపన్న" సినిమా పోస్టర్ లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. దాదాపు 360 ఏళ్ల క్రితం బహుజన చక్రవర్తిగా వెలుగొందిన సర్దార్ సర్వాయి పాపన్న జీవిత కథతో వెంకటేష్ గౌడ్ దర్శక నిర్మాతగా ఈ చిత్రాన్ని రూపొందించారు. మా ఆర్కే ఫిలింస్ ద్వారా వచ్చే వారం ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. ఈ సినిమాను నేను చూశాను. మా వెంకటేష్ అద్భుతంగా రూపొందించాడు. సర్దార్ పాపన్న గొప్పతనం ఎక్కడా తగ్గించకుండా, ఆయన ఎన్ని పోరాటాలు చేశాడు, దర్శక నిర్మాత వెంకటేష్ గౌడ్ లింగంపల్లి మాట్లాడుతూ మా వి.జి. మూవీ మేకర్స్ బ్యానర్ పై "సర్దార్ సర్వాయి పాపన్న" సినిమాను నిర్మించాం. మాకున్న వనరులకు ఇది భారీ బడ్జెట్ మూవీ అనే చెప్పాలి. అయినా సినిమా కంప్లీట్ చేసి సెన్సార్ పూర్తి చేసి రిలీజ్ కు తీసుకొస్తున్నాం. . ఈ నెల 14, లేదా 21న రిలీజ్ అనేది ప్లాన్ చేస్తున్నాం. సర్దార్ పాపన్న 376వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మా "సర్దార్ సర్వాయి పాపన్న" సినిమాను రిలీజ్ చేయాలని భావిస్తున్నాం.

# 'బంగారం' సాంగ్ లాంచ్



సోషల్ మీడియాలో వైరల్ మారిన డెమాన్ పవన్, రీతూ చౌదరి 'బంగారం' సాంగ్ బిగ్‌బాస్ ఫేమ్ డెమాన్ పవన్, రీతూ చౌదరి జంటగా నటించిన 'బంగారం' ఆల్బమ్ సాంగ్ విడుదలై సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. మెలోడీ, విజువల్స్, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుండటంతో ఈ పాట ట్రెండింగ్‌లో కొనసాగుతోంది. ఈ పాటకు అఫ్రోజ్ అలీ సాహిత్యం అందించడంతో పాటు స్వరపరిచి, స్వయంగా ఆలపించారు. సమీరా భరద్వాజ్ వోకల్స్ పాటకు మరింత అందం తీసుకొచ్చారు. ముఖ్యంగా రణ్జిత్ రెడ్డి అందించిన మ్యూజిక్ ఈ పాటకు పెద్ద ప్లస్‌గా నిలిచింది. సాంగ్ లాంచ్ ఈవెంట్ లో డెమన్ పవన్ మాట్లాడుతూ: బిగ్‌బాస్ ద్వారా నాకు ఎంతో ప్రేమ, ఆదరణ లభించింది. ఆ ప్రేమతోనే ఈ పాటను నిర్మించాను. ఇదంతా మీ అందరి సపోర్ట్ వల్లే సాధ్యమైంది. ఈ వేడుకకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మనస్పూర్తిగా ధన్యవాదాలు. మా లిరిసిస్ట్, కంపోజర్ అఫ్రోజ్ అలీకి, సింగర్ సమీరా భరద్వాజ్‌కి థ్యాంక్యూ. చాలా బ్యూటిఫుల్ సాంగ్ ఇచ్చారు. రీతూ చౌదరి మాట్లాడుతూ: ఈ సాంగ్‌కు ఇంత మంచి రెస్పాన్స్ ఇచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ పాటలో భాగం కావడం నాకు చాలా ఆనందంగా ఉంది. ముఖ్యంగా డెమన్ పవన్ కోసం ఈ సాంగ్ చేశాను. పవన్ ఎంతో ప్యాషన్‌తో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. షూటింగ్ మొత్తం చాలా సరదాగా జరిగింది. సమీరా భరద్వాజ్ మాట్లాడుతూ: పవన్, రీతూ కలిసి చాలా మంచి పాట చేశారు. ఇది నిజంగా బ్యూటిఫుల్ సాంగ్. ఈ పాట మీద నమ్మకంతో వాళ్లు నిర్మించారు. లిరిసిస్ట్, కంపోజర్, సింగర్ అఫ్రోజ్ అలీ మాట్లాడుతూ: ఈ పాట మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. చాలా క్రేజీగా ఈ పాటను రాశాను.

# 'హుషార్ పిట్టలు' అందరి హృదయాలకు హత్తుకుంటుంది: బెక్కెం వేణుగోపాల్



అన్షు, వాసవి గణేషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్ టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు విడుదల చేస్తున్నాయి. ఆగస్టు 15న ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. దర్శకుడు బిక్షు మాట్లాడుతూ మా సినిమా ఆగస్టు 15న విడుదల చేస్తున్నాం కానీ. బుక్ మై షోలో ఇప్పటి నుంచే టిక్కెట్స్ సేల్ చేస్తున్నాం. బుక్‌మై షో బుకింగ్ యాప్‌లో నా ఫోటో చూసుకోవాలని ఎప్పటి నుంచో కలలు కన్నాను. ఈ రోజు ఇది నెరవేరింది. ఈ సినిమా చూసి అందరూ మరొకరికి రికమెండ్ చేస్తారు. దర్శకుడు కావాలన్న నా డ్రీమ్ నెరవేరింది. ఈ సినిమా ట్రైలర్ ఈ నెల 10న విడుదల చేస్తున్నాం. ట్రైలర్ చూసిన తరువాత సినిమా మీద అందరి ఒపినియన్ మారిపోతుంది. బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ సినిమా నచ్చి సపోర్ట్ చేస్తున్నాను. తప్పకుండా ఈ సినిమా హిట్ కాబోతుందనే ఆత్మవిశ్వాసం అందరిలో కనిపిస్తుంది. సినిమా చూడగానే నాకు కూడా ఈ సినిమా విజయం సాధిస్తుందనే నమ్మకం కలిగింది. నిర్మాత సురేష్ బాబు చూసి నచ్చి ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. చాలా పెద్ద సినిమాల మధ్యలో వస్తుంది. సినిమా మీద నమ్మకంతోనే విడుదల చేస్తున్నారు. ఈ సినిమా పతాక సన్నివేశాలు అందరి హృదయాలను హత్తుకుంటాయి. అన్ని వర్గాలకు నచ్చే సినిమా ఇది.

## పుట్టిన బిడ్డకు తల్లిపాలు దివ్య ఔషధం

బొబ్బిలి, ఆగస్టు 6, ప్రభాతవార్త:



తల్లిపాలు పుట్టిన బిడ్డకు దివ్య ఔషధంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలియజేశారు. తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెంట్ గేదెల శశిభూషణరావు ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో ఉన్న గర్భిణీలకు బాలింతలకు తల్లిపాలు యొక్క విశిష్టతను తెలియజేసి మీరంతా తల్లిపాలు బిడ్డకు పెట్టాలని దాని వలన బిడ్డ ఆరోగ్యంతో పాటు ఏపుగా ఎదిగేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తల్లిపాలు బిడ్డకు పెట్టే విధంగా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాజకుమారి సంధ్య డాక్టర్ అనూష లలిత, జయ లలిత కుమారి హెడ్ సిస్టర్ పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి

### మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ సురేష్ బాబు డిమాండ్

నెల్లిమర్ల, ఆగస్టు 6, ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వ పాలకులు ఇటీవల చేపట్టిన మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడ్డుకొండ అప్పలనాయుడు డిమాండ్ చేశారు. వైసిపి అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు స్థానిక రామతీర్థం జంక్షన్లో నియోజకవర్గస్థాయిలో నాలుగు రోజులపాటు కొనసాగనున్న రిలే నిరాహార దీక్ష శిబిరం గురువారం ప్రారంభమైంది. పార్టీ నగర పంచాయతీ కమిటీ, మండల కమిటీ అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, గదల సన్యాసినాయుడుల ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఈ శిబిరాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ పి వి సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు) తో కలిసి మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు లాంఛనంగా ప్రారంభించారు. పార్టీ నాయకులు బడ్డుకొండ ప్రదీప్ నాయుడు, చిక్కాల సాంబశివరావు, గదల సన్యాసి నాయుడు, సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణారావు, పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠమ నాయుడు, రేగాన శ్రీనివాసరావు, మద్దిల వాసు, ధవళ లక్ష్మణరావు, నడిపేన సత్యం, నల్లి శ్రీను, తుమ్మ్మ నారాయణమూర్తి, చిక్కాల సంతోష్ కుమార్, నల్లి శివకుమార్, కోట్ల పైడినాయుడు, కర్రోతు వెంకటరమణ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పాలన సాధ్యం

### మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల, ఆగస్టు 6, ప్రభాతవార్త :



రాష్ట్రంలో సంక్షేమ పాలన, అభివృద్ధి సాధన కూటమి ప్రభుత్వ లక్ష్యాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పూసపాటిరేగ మండలం బత్తివలస, పెద్ద బత్తివలస గ్రామాల్లో 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా బంగార్రాజు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలను వివరించారు.ఈ సందర్భంగా బంగార్రాజు ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, పారదర్శక పాలన, సంక్షేమ కార్యక్రమాల ద్వారా వివిధ వర్గాలకు కలిగిన ప్రయోజనాలను వివరించి, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించిన సేవలను తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి సమస్యలను ఓర్పుతో విని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షులు మహంతి శంకర్రావు , బత్తివలస సర్పంచ్ వెంకటప్పుడు ,జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రౌతు స్వామినాయుడు ,యువ నాయకులు మహంతి కిషోర్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు ... జీవితమే ముద్దు




కొమరాడ , ఆగస్టు 6, ప్రభాత వార్త :

మండలంలో పెదకేర్జిల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల లో కిశోర బాలల సమగ్ర వికాసం, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ను జిల్లా బాలల సంరక్షణ విభాగం జిల్లా లీగల్ అధికారి పి. శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బాలల హక్కుల పరిరక్షణ మరియు బాలల చట్టాలపై బి బాల్య వివాహ నిరోధక చట్టం, చెడు స్పర్శ మరియు మంచి స్పర్శ (పోక్సో చట్టం), అవగాహన చేస్తూ కిశోర దశలో వచ్చే శారీరక, మానసిక, సామాజిక మార్పులపై విద్యార్థులకు అవగాహన మరియు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత నివారణ, ఆరోగ్య పరిరక్షణ, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పిల్లలకు ఏ సమస్య వచ్చినా చైల్డ్ లైన్ 1098 నెంబర్ టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించవలసిందిగా కోరారు. గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం జి.గణపతి రావు పాల్గొన్నారు.

## మెరుగైన వసతులతో వసతి గృహాలను తీర్చిదిద్దాలి

గరుగుబిల్లి , ఆగస్టు 6, ప్రభాతవార్త:



సంక్షేమ వసతి గృహల్లో మెరుగైన వసతులు ఉండాలని, గదులు, పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. గురువారం గరుగుబిల్లి మండలం రావివలసలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్ నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సదు పాయాలు మరియు బోధనా తీరును ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్శనలో భాగంగా, కలెక్టర్ హాస్టల్ భవనం, గదులు, వంటగది, మరుగుదొడ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బంగారు నాయుడు

శృంగవరపుకోట,ఆగష్టు6, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్.కోట మండలం మూల బొడ్డవరపంచాయతీ అంబుదాసుపాలెం గ్రామానికి చెందిన గడి బంగారు నాయుడును నియమిస్తూ ఏపీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వైఎస్ షర్మిల రెడ్డి ఉత్తర్వులు జారి చేశారు.బంగారు నాయుడు ఇప్పటికే జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగుతునే ఉన్నారు.ఆయన పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిమల్లి రెండో దఫా అవకాశం కల్పిస్తూ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. బంగారు నాయుడుకు ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డీఎస్సీలో జరిగిన అవినీతికి లోకేష్ రాజీనామా చేయాలి

శృంగవరపుకోట,ఆగష్టు6, ప్రభాతవార్త :



డీఎస్సీలో లీకేజీకు సంబంధించి జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు వెంటనే రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనువారావు డిమాండ్ చేశారు.గురువారం ఎస్.కోట ఆటో స్టాండ్లో వైసీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాలు మేరకు రిలేనిరాహార దీక్షల కార్యక్రమంలో నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హమీను ఏఒక్కటి నిర్వహించలేదన్నారు. డీఎస్సీలో దారుణమైన అవినీతి జరిగిందని వెంటనే సీబీఐతో దర్యాప్తు చేయించాలని,నిరుద్యోగ భృతి చెల్లించాలేదని,ముఖ్యంగా విద్యార్థులకురీయంబర్సమెంట్ చెల్లించాలని ఆయనడిమాండ్ చేశారు.ప్రభుత్వం ఏర్పాటు జరిగిన కానుంచి రాష్ట్రం అన్ని విధాలుగాఅప్పుల్లో కూరుకుపోయిందని అన్ని వ్యవస్థలు నాశనం చేశారని ఆయనదుయ్యబట్టారు.విద్యార్థులకు వెంటనేతగిన సహాయం చేయాలని లేకపోతే మేము చేస్తున్న మొదటి దశ ఉద్యమాన్నిమరింత తీవ్రతరం చేస్తామని మాజీఎమ్మెల్యే కడుబండి చాలెంజ్ విసిరారు.కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు,ఎంపీటీసీలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సుభద్రలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం

బలిజిపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:



మండలం సుభద్ర గ్రామం అంగనవాడి టు సెంటర్ ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ప్రతి తల్లి తమకు పుట్టిన బిడ్డలకు మురుపాలు, పాలను ఇవ్వడం ద్వారా బిడ్డలకు ఆరోగ్యకరము మరియు శ్రేయస్కరం ప్యాకెట్ పాలు పట్టడం వల్ల అనారోగ్యం కొని తెచ్చుకున్నట్లు తెలిపారు కావున గ్రహించి పల్లెకు మంచి పౌశకరమైన పౌష్టికరమైన ఆహారాన్ని అందించి బిడ్డలకు తల్లిపాలు అంది ఇవ్వాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమా న్ని అంగనవాడి ప్రాజెక్టు అధికారిని రాజ్యలక్ష్మి వివరించారు. అంగన్వాడి సెంటర్ టు కార్యకర్త సావిత్రి ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తల్లులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల ప్రోత్సాహమే మాతృభూమి సేవా సంఘం లక్ష్యం

పాచిపెంట ఆగస్టు 6, ప్రభాతవార్త:



పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం గిరి శీఖర గ్రామం కేరంగిలో గిరిజన విద్యార్థుల విద్య ప్రోత్సాహమే మాతృభూమి సేవా సంఘం లక్ష్యం అని హరి మహేష్ అన్నారు. కోసం కీర్తి శేషులు హరి తౌడు వర్ధంతి సందర్భంగా వాళ్ళ కుటుంబ సభ్యులు గిరిజన పిల్లలకు పుస్తకాలు, పెన్నులు జామెట్రీసామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్వతీపురం జిల్లా సంఘం కార్యదర్శి హరి మహేష్ మాట్లాడుతు సందర్భం ఏదైనా సేవా చేయడమే లక్ష్యం అనే మాతృభూమి సేవా సంఘం ఆశయాలు మేరకు మా నాన్న వర్ధంతి సందర్భంగా పాఠశాల పిల్లలు కు విద్య ప్రోత్సాహం కోసం ఈ కార్యక్రమం చేపట్టమన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ ఇంత దూరం ప్రయాణం చేసి పిల్లలు కోసం పుస్తకాలు పెన్నులు జామెంట్రీ సామాగ్రి పంపిణీ చేయడం మంచి పరిణామం అన్నారు .ఇప్పటి వరకు ఏ స్వచ్ఛంద సంస్థ మా స్కూల్ అభివృద్ధి కోసం వచ్చిన పరిస్థితులు లేవని ఇప్పుడు ఈ సంస్థ ప్రతినిధులు రాకతో ఈ స్కూల్ అభివృద్ధికి మరిన్ని సంస్థలు సహాయం చేస్తాయని నమ్మకం వచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ వికాస్ పరిరక్షణ సమితి సభ్యులు కుమారి గిరిజ మాట్లాడుతూ సేవా సంఘం గిరిజన ప్రాంతంలో చేస్తున్న సేవలకు అభినదనీయంఅని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఐ గోపాలరావు సభ్యులు అనంత కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులపై స్వీయ రక్షణ అవసరం

రామభద్రపురం,ఆగష్టు6,ప్రభాత వార్త,:



సమాజంలో మహిళలు బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై స్వీయ రక్షణ అవుసరమని, దానికి సంబంధించిన పది సూత్రాలు,వాటిపై అవగాహన కల్పిస్తూ అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు స్వామి బాలచంద్ర రూపొందించిన అభయ భవిత కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని స్థానిక మండల విద్యాశాఖాధికారి ఏ.తిరుమలప్రసాద్ కొనియాడారు. సాయంత్రం స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభయ భవిత కార్యక్రమం నిర్వహించారు.అభయ భవిత సోల్జియర్ మమ్ముల తిరుపతిరావు జీవితం మనదే జీవం మనదేనని సురక్షితంగా ఉండాలంటే దశ సూత్రాలను పాటిస్తూ, సుశిక్షితులై జీవించాలని దశ సూత్రాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు దమయంతి,పిడి శ్రీదేవి,పిఈటిలు బెవర రామారావు,తిరుపతిరావు,అభయ ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ బండారు తిరుమలరావు, సుమారు 500మంది విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల టిడిపి పాలనపై గరివిడిలో కరపత్రాలు పంపిణీ

గరివిడి, ఆగస్టు 6, ప్రభాత వార్త:



టిడిపి రెండేళ్ళ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలుపై గరివిడి పట్టణం లో టిడిపి నాయకులు ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. సంక్షేమం, అభివృద్ధి కి టిడిపి చిరునామా గా నిలుస్తుందని మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, యువ నాయకురాలు పల్లా శిరీష అన్నారు. పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించి రెండేళ్ల లో పేదల ముఖాల్లో ఆనందం నింపిన ఘనత టిడిపి సర్కారుదే నన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తూట శ్రీను, గొట్టిముక్కల సత్తిరాజు, శీరపు శ్రీను, దుక్క రామకృష్ణ, వట్టిగల సత్యం,సూరప్పడు, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

కురుపాం, ఆగస్టు 6, ప్రభాతవార్త :



డీఎస్సీ ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగాయని అందుకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి డిమాండ్ చేశారు . గురువారం కురుపాంలో మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పుష్పశ్రీవాణి మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. నియామక ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని అన్నారు. మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, కొమరాడ ఎంపీపీలు పద్మావతి దినమయ్య, శశికళ, ఐదు మండలాల జడ్పీటీసీలు సుజాత, ఎంపీటీసీ లు, సర్పంచులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలపై అంగన్వాడీలతో సమీక్ష

పాచిపెంట, జూలై 6, ప్రభాతవార్త :



తల్లిపాలు వారోత్సవాలు పై అంగన్వాడి కార్యకర్తలుతో సమీక్ష సమావేశం గురువారం ఎంపీడీవో కార్యాలయం సమావేశం భవనంలో ఐసిడిఎస్ పిఓ బొత్స అనంతలక్ష్మి నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాట్లాడుతూ తల్లిపాలు విశిష్టత వివరించారు. పిఓ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలుకు అంగన్వాడీ కేంద్రం నిర్వహణ , పిల్లల బరువులు, పెరుగుదల కిచెన్, గార్డెన్ నిర్వహణ పిల్లల పట్ల, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు అంశాలు వివరించారు. పరిశుభ్రత,కార్యక్రమానికి టాటా ట్రస్ట్ నుండి సుబ్రహ్మణ్యం ఎం విజయ్ కుమార్ లు మాట్లాడుతూ 6 నెలలు లోపు పిల్లలకి 7 గురుకి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు తల్లులు అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

## మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి

బొబ్బిలి ,ఆగస్టు 6, ప్రభాతవార్త:



డీఎస్సీలో లీకేజ్ లకు సంబంధించి జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట చిన అప్పలనాయుడు డిమాండ్ చేశారు. గురువారం బొబ్బిలి తాసిల్దార్ కార్యాలయం వద్ద వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వెంకట చిన్న అప్పలనాయుడు పార్టీ కార్యకర్తలకు కండువయేసి రిలే నిరాహార దీక్షకు కూర్చుండబెట్టారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఈ కార్యక్రమం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి వరకు రిలే నిరాహార దీక్ష చేస్తామని మాజీ ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి నాకు ఎస్ వేణుగోపాల్ నాయుడు, చోడిగంజి రమేష్ నాయుడు, తమ్మి రెడ్డి దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వ్యసన విముక్తి ప్రతిజ్ఞలు

పార్వతీపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త:



స్థానిక ఓం శాంతి ఆశ్రమంలో 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం కార్యక్రమానికి గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బ్రహ్మకుమారిస్ సంస్థ ఇంచార్జ్ బ్రహ్మకుమారి జ్ఞాన రత్నం అక్క ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టౌన్ సీఐ వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వ్యసనాలకు లోబడి యువత వక్రమార్గంలో పోతూ పాడైపోతున్నారని అన్నారు. జ్ఞాన రత్నం అక్కయ్య మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టినటువంటి మరియు బ్రహ్మకుమారి సంస్థకు అప్పగించడం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం అందరి చేత వ్యసన ముక్తులుగా అవుతాము అనేటటువంటి దృఢ ప్రతిజ్ఞ చేయించారు.

## ఆహ్లాదకరమైన వాతావరణానికి మొక్కలు నాటడం ఎంతో ఆవశ్యకత

పాచిపెంట, ఆగస్టు 6, ప్రభాతవార్త:

పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని సాలూరు రూరల్ సీఐ రామకృష్ణ అన్నారు. మండలంలో పి.కోనవలసగిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ఆవరణలో గురువారం పాచిపెంట పోలీస్ స్టేషన్ ఎస్సై ఎల్ అర్జున్ రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. లిహరిత కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. పాఠశాల ఆవరణలో 150 మొక్కలను నాటడం ద్వారా పచ్చదనం, పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు సిఐ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## వేడుకగా 2026 తల్లిపాలు వారోత్సవాలు : సీడీపీఓ

సాలూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :



శిశువులకు తల్లిపాలు దివ్య ఔషధం (అమృతం) అని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కె.మంగమ్మ స్పష్టం చేసారు.గురువారం ఉదయం తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా పీఓ ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథులుగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది.చిట్టి ఇంకా మండల ప్రెసిడెంట్ ఆముదాల. పరమేష్ హాజరయ్యారు.అలాగే ఈ ప్రోగ్రాం సీడీపీఓ మంగమ్మ ఇంకా సూపెర్వైజర్లు చేతులు మీదుగా జ్యోతిప్రజ్వాలతో ప్రారంభించారు.అంనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతు తల్లిపాలు విశిష్టత గురించి వివరించారు. ముర్రుపాలు వలన శిశువులకు మంచి ఆరోగ్యంతో పాటుగా వ్యాధి నిరోధకశక్తి పెరుగు తుందన్నారు.అలాగే ఆరునెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పిల్లలకు ఫీడ్ చేయాలని క్లారిటీ ఇచ్చారు. టీడీపీ నాయకులు హర్ష, శ్యామ్,భాస్కర్,అల్లు అప్పయ మ్మ,కళావతి,సూపర్వైజర్లు అనురాధ,ధనలక్ష్మి, తిరుపతమ్మ, హైమావతి అంగన్వాడీ కార్యకర్తలు,బిడ్డతల్లులు ఐసీడీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మన్యం బంద్ను విజయవంతం చేయాలి

కురుపాం, ఆగస్టు 6 , ప్రభాతవార్త :



గిరిజనుల హక్కులు, దీర్ఘకాలిక సమస్యలు పై ఆగస్టు 8న చేపట్టనున్న మన్యం బంద్ను గిరిజనులు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బంద్కు మద్దతుగా గురువారం నీలకంఠాపురం నుంచి మొండెంఖల్, గుమ్మలక్ష్మీపురం మీదుగా కురుపాం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో స్థానికులకు 100 శాతం ఉపాధి అవకాశాలు కల్పించే జీవో నంబర్ 3 రద్దయిన నేపథ్యంలో గిరిజన యువత తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. జీవో నంబర్ 3కు ప్రత్యామ్నాయ ఉత్తర్వులు తీసుకురావడంతో పాటు గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి స్థానిక గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజనుల భూములకు రక్షణ కల్పించే 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.గిరిజనుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న ఆగస్టు 8 మన్యం బంద్కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బంద్ను విజయవంతం చేసేందుకు ప్రతి గిరిజన గ్రామం నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, యువత, విద్యార్థులు ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ బైక్ ర్యాలీలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మండంగి సన్యాసి, గుమ్మలక్ష్మీపురం మండల అధ్యక్షులు బిడ్డక ప్రకాష్, అనిల్, గంగారావు ,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల రికార్డుల నిర్వహణపై అసంతృప్తి

గరివిడి, ఆగస్టు 6,ప్రభాత వార్త:



మండలంలో నిత్యావసర దుకాణాలు, అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలను. రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు బి.కాంతారావు గురువారం తనిఖీ నిర్వహించారు. నిత్యావసర సరుకుల దుకాణాలు రికార్డుల నిర్వహణ పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొండ పాలెం పంచాయితీ పరిదిలోగల పాత గరివిడి, బంగారమ్మ కాలనీ ల్లో నిత్యావసర సరుకుల దుకాణాలను తనిఖీ నిర్వహించిన ఆయన రికార్డులుసరిగా లేవని ఆయన అసంతృప్తి వ్యక్తం చేసి డీలర్లకు మెమో ఇవ్వాలని ఆదేశించారు . బియ్యం నిల్వలు సరిగా లేకపోవడం పై ఆయన మండిపడ్డారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ నిర్వహించారు. సాంబారు లో క్యారెట్ వేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మురళీధర్, జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు,గరివిడి తహసీల్దార్ చింత బంగార్రాజు, సి ఎస్ డి టి డి వి రవి శంకర్, ఐసిడిఎస్ పి ఓ ఆరుద్ర, మండల విద్యా శాఖ అధికారి పి రామారావు, కేజిబివి ఇంచార్జి ధన లక్ష్మీ పాల్గొన్నారు .

## విద్యాశాఖామంత్రి లోకేష్ పదవికి రాజీనామా చేయాలి

దత్తిరాజేరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడంలో ఎన్నో అవకతవకులు జరిగాయని పేపర్ లీకేజీ నుండి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడంలోనూ ప్రధానంగా స్పోర్ట్స్ కోటలో ఎక్కువ అవకతవకలు జరిగాయని వాటిపై సిబిఐ.నీ ఎంక్వైరీ వేయాలన్నారు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ విషయంలో బాధ్యత వహించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే భర్త నర్సరీ డిమాండ్ చేశారు గురువారం గజపతినగరం మూడు రోడ్ల జంక్షన్ సమీపంలో వైయస్సార్ పార్టీ నాయకులు యువ నాయకులు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్ష కార్యక్రమాలు చేపట్టారు. రెండు మండలాల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 380 మంది రైతులకు పట్టాదారు పాస్పుస్తకాల పంపిణీ

లక్కవరపు కోట , ఆగస్టు 6 ప్రభాతవార్త :

రైతుల భూములకు భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు.గురువారం రెల్లిగవిరంపేట గ్రామంలో 'మీ భూమి – మీ హక్కుతీక్కు' కార్యక్రమాన్ని తహసీల్దార్ పీ హరి ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన రైతులకు నూతన పట్టాదారు పాస్పుస్తకాలను పంపిణీ చేశారు. రెల్లిగైరంపేట గ్రామానికి చెందిన 380 మంది రైతులకు ప్రభుత్వం తరపున ఈ పాస్పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ, రైతుల భూమి హక్కులకు పూర్తిస్థాయి భద్రత కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు.

## మెగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐ ఎంక్వైరీ జరిపించాలి

సాలూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :



వైయస్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏపి జిన్-జెడ్ వార్ లో భాగంగా గురువారం ఉదయం పట్టణ బోసుబొమ్మ సెంటర్ లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ లీడర్ మావుడి.శ్రీనువాసు నాయుడు మాట్లాడుతు మెగా డీఎస్సీ- 2025 నియామక ప్రక్రియలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. అలాగే సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి దోశులను కఠినంగా శిక్షించాలని కోరారు.అంతేకాకుండా దీనికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యా శాఖమంత్రి నారా.లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. టౌన్ పార్టీ ప్రెసిడెంట్ వంగపండు అప్పలనాయుడు, గిరి.రఘు,పిరిడిరామకృష్ణ, మండల.ఈశ్వరరావు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

మక్కువ, ఆగస్టు 6 ప్రభాతవార్త:

మండలంలోని ఎర్ర సామంత వలస ఆశ్రమ పాఠశాల, అనసభద్ర ఏకలవ్య పాఠశాల మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాల లలో మిషన్ హరిత ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మక్కువ ఎస్ఐ వెంకటరమణ విద్యార్థులతో పాటు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణపై తీసుకోవలసిన జాగ్రత్తలను పాఠశాల విద్యార్థులకు ఆయన వివరించారు. పోలీస్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు మొక్కలు నాటారు.

## రెల్లి రెవిన్యూ పరిధిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

కొత్తవలస ,ఆగస్టు 6, ( ప్రభాత వార్త ) :




మండలంలోని పలు ప్రభుత్వ స్థలాల్లో అక్రమార్కులు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నారు. ఇటీవల రెల్లి రెవిన్యూ పరిధిలో ముమ్మనవానిపాలెం వద్ద సర్వే నెంబరు 146 లో సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ సంబంధిత వీఆర్వో సుదీర్ ను అక్కడకు పంపించి ఆగి మేఘాలపై హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. మండలంలోని పలు ప్రభుత్వ స్థలాలపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా.. మరుసటి రోజుకి అవి కనిపించకపోవడంపై పలువురు పెదవి విరుస్తున్నారు..

# స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో సూరజ్‌కు తొలి స్వర్ణం



సెమ్వాల్ కాంస్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ విశ్వవిద్యాలయ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో సూరజ్ చంద్ భారతదేశానికి తొలి స్వర్ణాన్ని తీసుకొచ్చాడు. గురువారం ముంబైలో జరిగిన ప్రపంచ విశ్వవిద్యాలయ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత సూరజ్ కుమార్ చంద్ భారతదేశానికి మొట్టమొదటి స్వర్ణ పతక విజేతగా నిలిచాడు. స్వదేశీ ప్రేక్షకుల ముందు పోటీపడిన సూరజ్, గంటా ఐదు నిమిషాల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో హంగేరికి చెందిన బెనెడెక్ టకాక్స్‌ను 5-11, 11-8, 11-5, 6-11, 11-4 స్కోరుతో ఓడించాడు. సూరజ్ తొలి గేమ్‌ను కోల్పోయి తడబడి ఆరంభం చేసినప్పటికీ, తదుపరి కోలుకుని తర్వాతి రెండు గేమ్‌లను గెలుచుకుని ఆధిక్యం సాధించాడు. ఆ తర్వాత హంగేరి ప్రత్యర్థి నాలుగో గేమ్‌ను 11-6 తేడాతో కైవసం చేసుకుని నిర్ణయాత్మక గేమ్‌కు దారితీశాడు. ఒత్తిడిలోనూ సంయమనం పాటిస్తూ, ఫైనల్ గేమ్‌లో 11-4 తేడాతో ఆధిపత్యం చెలాయించి టైటిల్‌ను కైవసం చేసుకున్న సూరజ్, గత ఎడిషన్‌లో సాధించిన పతకాన్ని మరింత మెరుగుపరుచుకున్నాడు. అలాగే సెమీఫైనల్స్‌లో బెనెడెక్ చేతిలో ఓడిపోయిన ఓం సెమ్వాల్ కాంస్యం కైవసం చేసుకోవడంతో, పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ డబుల్ పోడియంను దక్కించుకుంది. అయితే, మహిళల సింగిల్స్‌లో ఏ భారత క్రీడాకారిణి కూడా రౌండ్ ఆఫ్ 16 దాటి ముందుకు వెళ్లలేదు. నిరుపమ దుబే, షమీనా రియాజ్ మరియు పూజా ఆర్తి రఘు ముగ్గురూ రౌండ్ ఆఫ్ 16 వద్దే నిష్క్రమించారు.

# డబ్ల్యూటిటి ఛాంపియన్స్‌లో శ్రీజ తొలి విజయం




**న్యూఢిల్లీ:** 2026 డబ్ల్యూటిటి ఛాంపియన్స్‌లో శ్రీజ ఆకుల తొలి విజయాన్ని కైవసం చేసుకుంది. అయితే మణికా బాత్రా, మానవ్ థక్కర్, మనుష్ షా ముగ్గురూ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించడంతో, శ్రీజ ఒక్కతే భారత క్రీడాకారిణిగా ఈ టోర్నీలో నిలిచింది. జపాన్‌లోని యోకోహామాలో జరుగుతున్న మొదటి రౌండ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన సోఫియా పోల్కనోవాను 3-2 తేడాతో ఓడించి, శ్రీజ ఛాంపియన్స్ ఈవెంట్‌లో తన కెరీర్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. భారత ప్యాడ్లర్ తన తొలి గేమ్‌ను 911 తేడాతో కోల్పోయినప్పటికీ, పుంజుకుని తర్వాతి మూడు గేమ్‌లను 11-8, 11-6, 12-10 తేడాతో గెలుచుకుని, కేవలం 32 నిమిషాల వ్యవధిలోనే వెనుకబడిన స్థితి నుండి విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత, వైల్డ్‌కార్డ్ ద్వారా ప్రవేశించిన బాత్రా, చైనాకు చెందిన రెండో సీడెడ్ కువాయ్ మాన్‌తో ఏమాత్రం పోరాడకుండా 1-11, 7-11, 7-11 తేడాతో ఓడిపోయాడు. పురుషుల సింగిల్స్‌లో కూడా షా, ఠక్కర్‌లకు ఇలాంటి ఫలితమే ఎదురైంది. స్లోవేకియాకు చెందిన డార్కో జోర్గిచ్‌తో హోరాహోరీ పోరులో ఠక్కర్ 2-3 తేడాతో ఓడిపోగా, ఫ్రాన్స్‌కు చెందిన ఆరో సీడ్ అలెక్సిస్ లెబ్రన్ చేతిలో షా 3-0 తేడాతో చిత్తుగా ఓడిపోవడంతో, ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో శ్రీజ ఒక్కరే మిగిలిన భారత ఆటగాడిగా నిలిచింది.

# కొరియా మాస్టర్స్‌లో క్వార్టర్స్‌కు తన్వి

**న్యూఢిల్లీ:** భారత్ టీనేజ్ షట్లర్ తన్వి శర్మ కొరియా మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లగా, హోరాహోరీ పోరు తర్వాత మరో భారత్ షట్లర్ అన్మోల్ ఖర్బ్ టోర్నీ నుండి నిష్క్రమించింది. కొరియా మాస్టర్స్‌లో మహిళల సింగిల్స్‌లో గురువారం తన్వి శర్మ, అష్మిత చలిహా, రక్షిత రామ్‌రాజ్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడంతో ఊపు లభించింది. అయితే అన్మోల్ ఖర్బ్, మరో ఇద్దరు భారత షట్లర్లు అద్భుతమైన ప్రదర్శనల తర్వాత నిష్క్రమించారు. తన్వి శర్మ తోటి భారత క్రీడాకారిణి శ్రియాంశి వలిశెట్టిపై 21-16, 17-21, 21-13 తేడాతో విజయం సాధించి తన ఫామ్‌ను కొనసాగించింది. ఆరంభంలో వెనుకబడిన తన్వి పుంజుకుని తొలి గేమ్‌ను కైవసం చేసుకోగా, శ్రీయాంశి రెండో గేమ్‌ను గెలిచి మ్యాచ్‌ను నిర్ణయాత్మక గేమ్‌కు దారితీసింది. చివరి గేమ్‌లో, విరామం తర్వాత తన్వి పట్టు సాధించి 57 నిమిషాల్లోనే మ్యాచ్‌ను



సునాయాసంగా ముగించింది. అలాగే కొరియాకు చెందిన కిమ్ మిన్‌జిపై 21-17, 21-6 తేడాతో ఆధిపత్య విజయం సాధించి అష్మిత చలిహా కూడా ముందంజ వేయగా, జపాన్‌కు చెందిన మనామి సుయిజును 22-20, 21-10 తేడాతో ఓడించిన రక్షిత రామ్‌రాజ్ క్వార్టర్‌ఫైనల్‌కు అర్హత సాధించింది. అయితే, ఐదవ సీడ్ ఇషారాణి బరువా, మాన్సీ సింగ్ తదుపరి రౌండ్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యారు. కొరియాకు చెందిన కిమ్ మిన్ సన్‌తో జరిగిన హోరాహోరీ పోరులో ఇషారాణి 21-17, 18-21, 19-21 తేడాతో ఓడిపోగా, చైనాకు చెందిన నాల్గవ సీడ్ హాన్ క్వియాన్సీ చేతిలో మాన్సీ 12-21, 21-14, 17-21 తేడాతో పరాజయం పాలైంది. వియత్నాం ఒలింపియన్ వు థి ట్రాంగ్‌తో హోరాహోరీగా జరిగిన పోరులో 21-23, 21-15, 18-21 తేడాతో ఓటమి పాలవడంతో ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లోనే అన్మోల్ ఖర్బ్ ప్రస్థానం ముగిసింది.

# వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు అమానత్, ఆశిష్




**న్యూఢిల్లీ:** ఈ సీజన్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భారత క్రీడాకారిణి అమానత్ కంబోజ్, ప్రపంచ అథ్లెటిక్స్ అండర్20 ఛాంపియన్‌షిప్‌లోని మహిళల డిస్కస్ త్రో ఫైనల్‌లో స్థానం దక్కించుకుంది. పురుషుల జావెలిన్ క్వాలిఫికేషన్‌లో ఆశిష్ సైతం ఫైనల్‌కు చేరుకున్నాడు. గురువారం జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో యువ భారత్ ప్లేయర్ కంబోజ్ 52.58 మీటర్ల అత్యుత్తమ త్రోను నమోదు చేసింది. క్వాలిఫికేషన్ స్టాండింగ్స్‌లో ఓవరాల్‌గా ఆరో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించింది. పురుషుల జావెలిన్‌లో ఆశిష్ 69.87 మీటర్ల త్రోతో తన క్వాలిఫికేషన్ గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరుకున్నాడు. ఓవరాల్‌గా రెండో స్థానంలో నిలవగా, ధరణిధరన్ 68.07 మీటర్ల ప్రదర్శనతో క్వాలిఫై అయ్యాడు. ఓవరాల్‌గా 12వ స్థానంలో అర్హత సాధించాడు. దక్షిణాఫ్రికా అండర్20 ఛాంపియన్ జాన్‌హెండ్రిక్ హేమన్స్ 76.02 మీటర్ల త్రోతో పురుషుల జావెలిన్ క్వాలిఫికేషన్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అలాగే పోలాండ్‌కు చెందిన అలెక్సాండర్ వోజ్నా, చైనాకు చెందిన యాంగ్ జావోయి కూడా 69 మీటర్ల మార్కును దాటడంతో, ఫైనల్ హోరాహోరీగా సాగనుంది. మరోవైపు, పురుషుల 800 మీటర్ల పరుగులో, మొగలి వెంకట్రామ్ తన హీట్‌లో 1:52.81 సమయంతో మూడవ స్థానంలో నిలిచి సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాడు. అయితే, ఉవిన్ ఆనంద్ 1:52.37 వేగవంతమైన సమయాన్ని నమోదు చేసినప్పటికీ, మరింత వేగవంతమైన క్వాలిఫైయింగ్ హీట్‌లో పోటీపడటం వల్ల సెమీఫైనల్స్‌కు అర్హత సాధించలేకపోయాడు.





# శ్రీలంక సిరీస్‌లో బెంచ్‌కే యంగ్ ప్లేయర్లు

## ఒక్క మ్యాచ్‌లోనూ నో ఛాన్స్

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరగబోయే కీలక టెస్టు సిరీస్‌లో భారత తుది జట్టు కూర్పుపై స్పష్టత ఇచ్చింది. ఘనమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ, జట్టులోని అనుభవజ్ఞుల పోటీ తట్టుకోలేక నలుగురు యంగ్ క్రికెటర్లు బెంచ్‌కే పరిమితం కానున్నారు. కనీసం ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా లభించక, డ్రెస్సింగ్ రూమ్‌తోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. శ్రీలంక పర్యటనలో మొదటి టెస్టు కోసం బిసిసిఐ అత్యంత బలమైన ప్లేయింగ్ ఎలెవన్‌ను సిద్ధం చేసింది. అక్కడి స్పిన్ పిచ్‌లు, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పక్కా వ్యూహంతో వెళుతోంది. జట్టు కలయికను సమతుల్యంగా ఉంచాలనే ఉద్దేశంతో అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో జట్టులోకి ఎంపికైన కొందరు యువ ఆటగాళ్లకు నిరాశ తప్పడం లేదు. సీనియర్లు ఫామ్‌లో ఉండటం, ఏ ఒక్కరికీ గాయాలు కాకపోవడంతో తుది జట్టులోకి కొత్తవారికి ప్రవేశం లభించడం దాదాపు అసాధ్యంగా మారింది. ఎలాంటి అవాంఛనీయ మార్పులు లేకపోతే ఈ సిరీస్ పొడవునా నలుగురు ఆటగాళ్లు కేవలం వాటర్ బాయ్ పాత్రకే పరిమితం కావాల్సి వస్తుంది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన స్పిన్ బౌలింగ్‌తో ఆకట్టుకున్న మానవ్ సుథార్‌ను బ్యాకప్ స్పిన్నర్‌గా జట్టులోకి తీసుకున్నారు. లంక పిచ్‌లపై భారత ప్రధాన స్పిన్ దళం అనుభవం ముందు అతనికి చోటు దక్కడ దాదాపు అసాధ్యం. తొలి టెస్టులోనే కాకుండా సిరీస్ అంతటా అతనికి బెంచ్ తప్పేలా లేదు. మరోవైపు అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో రాణిస్తూ ఆల్ రౌండర్ ప్రతిభను చూపించిన సారాంశ్ జైన్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. జట్టులో ఇప్పటికే తుది కూర్పు కుదిరిపోవడంతో ఈ ఇద్దరు స్పిన్నర్లు తమ వంతు అవకాశం వచ్చే వరకు నిరీక్షించక తప్పడం లేదు. ఇక యంగ్ స్పీడ్‌స్టర్ గుర్‌నూర్ బ్రార్ తన వేగంతో సెలక్టర్లను ఆకట్టుకుని జట్టులో చోటు దక్కించుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లు జట్టులో ఉండటంతో గుర్‌నూర్‌కు అవకాశం లభించడం కష్టంగా మారింది. పేస్ విభాగంలో గట్టి పోటీ ఉండటంతో అతను మైదానంలోకి దిగే సూచనలు కనిపిస్తుండవు. టాప్ ఆర్డర్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ పరిస్థితి కూడా భిన్నంగా ఏమీ లేదు. ఓపెనింగ్, మిడిల్ ఆర్డర్‌లో ఇప్పటికే స్టార్ బ్యాటర్లు స్థానాలు ఖాయం చేసుకోవడంతో పడిక్కల్ రిజర్వ్ బెంచ్‌పైనే కూర్చోవాల్సి వస్తుంది. ఎవరైనా ఆటగాడు గాయపడితే తప్ప అతనికి ఆడే ఛాన్స్ రాదు.

## ఎల్ఐసి జూన్ త్రైమాసికంలో 23% లాభాల వృద్ధి

### కొత్తవ్యాపారంలో మెరుగైన లాభదాయకత




**ముంబయి, ఆగస్టు 6:** దేశీయ అతిపెద్ద జీవిత బీమా సంస్థ ఎల్‌ఐసీ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. నికర లాభం వార్షిక ప్రాతిపదికన రూ.10,987 కోట్లనుంచి 23 శాతం పెరిగి రూ.13,492 కోట్లకు చేరింది. త్రైమాసికంలో నికర ప్రీమియం ఆదాయం 7 శాతం పెరిగి రూ.1.27 లక్షల కోట్లకు చేరగా, ఇతర ఆదాయం రూ.130 కోట్ల నుంచి రూ.635 కోట్లకు పెరిగింది. పెట్టుబడి ఆదాయం పెరగడం, ప్రీమియం వృద్ధి, కొత్త వ్యాపారంలో మెరుగైన లాభదాయకత సంస్థ పనితీరుకు ప్రధాన బలంగా నిలిచాయి. ఈ త్రైమాసికంలో వాల్యూ ఆఫ్ న్యూ బిజినెస్ వీఎన్‌బీ 61 శాతం పెరిగి రూ.3,136 కోట్లకు చేరింది. అలాగే వీఎన్‌బి మార్జిన్ 15.4 శాతం నుంచి 22.9 శాతానికి పెరగడం కొత్త పాలసీల లాభదాయకత మెరుగైనట్లు సూచిస్తోంది. మొదటి సంవత్సరం ప్రీమియం ఆదాయం కూడా 22 శాతం పెరిగి రూ.9,217 కోట్లకు చేరడం కొత్త పాలసీల విక్రయాలు బలంగా ఉన్నాయని వెల్లడించింది. సంస్థ ఆర్థిక స్థితి మరింత బలపడగా, సాల్వెన్సీ రేషియో గత ఏడాది 2.17 నుంచి 2.42కు మెరుగుపడి నియంత్రణ సంస్థ నిర్దేశించిన కనీస స్థాయికంటే ఎంతో ఎక్కువగా కొనసాగింది. పాలసీ కొనసాగింపు పరంగా పర్సిస్టెన్సీ రేషియో స్వల్పంగా 70.9 శాతం నుంచి 70.4 శాతానికి తగ్గింది. దీర్ఘకాలికంగా 61వ నెల పర్సిస్టెన్సీ రేషియో 58.3 శాతం నుంచి 61.3 శాతానికి పెరగడం పాలసీదారుల నిలకడ మెరుగుపడినట్లు సూచిస్తోంది. గురువారం ఎల్‌ఐసీ షేరు 1.39 శాతం తగ్గి రూ.387.55 వద్ద ముగిసింది. గత వారం రోజుల్లో 8.35 శాతం, నెల రోజుల్లో 9.68 శాతం, ఈ ఏడాది ఆరంభం నుంచి 9.11 శాతం, గత ఏడాది కాలంలో 13.18 శాతం మేర షేరు విలువ క్షీణించింది.

# లాభాల్లో ముగిసిన మార్కెట్లు

**ముంబయి, ఆగస్టు 6:** మధ్యప్రాచ్య ఉద్రిక్తతలకు దౌత్యపరమైన ఆశలు, జూన్ త్రైమాసిక కార్పొరేట్ ఫలితాలు అంచనాలకు మించి రావడంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లు గురువారం వరుసగా రెండో రోజు లాభాల్లో ముగిశాయి. రోజంతా ఒడిదుడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో ప్రభుత్వ రంగ బ్యాంకులు , ఆయిల్ గ్యాస్ షేర్లలో బలమైన కొనుగోళ్లు సూచీలకు మద్దతునిచ్చాయి. మెటల్, ఆటో, ఐటీ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి లాభాలను పరిమితం చేసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లలో నమోదైన ర్యాలీతో నిఫ్టీ 24,600 మార్కును అధిగమించి ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 373.76 పాయింట్లు పెరిగి 78,954.76 వద్ద ముగియగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ50 సూచీ 11.35 పాయింట్లు లాభపడి 24,636 వద్ద స్థిరపడింది. వరుసగా రెండు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 1.33 శాతం, నిఫ్టీ 1.29 శాతం మేర పెరిగాయి. నిఫ్టీకి రిలయన్స్ ఇండస్ట్రీస్ 3.52 శాతం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2.84 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.51 శాతం లాభాలతో మద్దతు ఇచ్చాయి. బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.01 శాతం పెరగగా, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 0.25 శాతం లాభపడింది. బీఎస్ఈలో మొత్తం 2,100 షేర్లు లాభాల్లో ముగియగా, 2,191 షేర్లు నష్టపోయాయి. మరో 209 షేర్లలో ఎలాంటి మార్పు నమోదు కాలేదు. కమోడిటీ మార్కెట్‌లో అక్టోబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ చమురు ధర బ్యారెల్‌కు 64 సెంట్లు పెరిగి 80.09 డాలర్లకు చేరుకుంది. విదేశీ మారక మార్కెట్‌లో రూపాయి డాలర్‌తో పోలిస్తే స్వల్పంగా బలపడింది. పాక్షికంగా మార్పిడి చేయగల రూపాయి విలువ డాలర్‌కు 95.2450 వద్ద ట్రేడవగా, గత సెషన్ ముగింపు 95.0850గా నమోదైంది. ఎంసీఎక్స్‌లో డిసెంబర్ 4, 2026 డెలివరీ బంగారం ఫ్యూచర్స్ ధర 0.80 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,50,980కు చేరుకుంది. న్యూలాండ్ ల్యాబొరేటరీస్ షేరు 8.24 శాతం ఎగిసింది. నవీన్




ఫ్లోరిన్ ఇంటర్నేషనల్ 13.27 శాతం భారీ లాభం నమోదు చేసింది. కమ్మిన్స్ ఇండియా 0.70 శాతం క్షీణించింది. జీఎంఎం ఫాఫ్లర్ 14.57 శాతం జంప్ చేసింది. బయోకాన్ 2.68 శాతం పెరిగింది. కొల్టేపాటిల్ డెవలపర్స్ 10.10 శాతం ఎగిసింది. గార్వేర్ టెక్నికల్ ఫైబర్స్ 5.16 శాతం లాభపడింది. సయాజీ హోటల్స్ 0.96 శాతం తగ్గింది. వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా 2.07 శాతం పెరిగింది. భారతి హెక్సాకామ్ 2.43 శాతం నష్టపోయింది.



## బ్రిటానియా నికర లాభం రూ.591 కోట్లు

**ముంబయి, ఆగస్టు 6:** ఎఫ్ఎంసీజీ దిగ్గజం బ్రిటానియా ఇండస్ట్రీస్ తొలి త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 13.4 శాతం పెరిగి 521కోట్లనుంచి రూ.591 కోట్లకు చేరుకుంది. మార్కెట్ విశ్లేషకులు అంచనా వేసిన రూ.606 కోట్లతో పోలిస్తే కంపెనీ లాభం తగ్గింది. కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 8.2 శాతం పెరిగి రూ.ఐదువేలకోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో ఆదాయం రూ.4,622 కోట్లు ఉండగా, విశ్లేషకుల అంచనా రూ.4,999 కోట్లుగా ఉంది. దీంతో ఆదాయం దాదాపు అంచనాలకు అనుగుణంగానే నమోదైంది. కంపెనీ నిర్వహణ లాభం 11 శాతం పెరిగి 757.2 కోట్లనుంచి రూ.840.4 కోట్లకు చేరుకుంది. మార్కెట్ అంచనా రూ.871 కోట్లుగా ఉంది. దీంతో నిర్వహణ లాభం కూడా అంచనాలను అందుకోలేకపోయింది. ఇక ఎబిడిటా మార్జిన్ 16.4 శాతం నుంచి 16.8 శాతానికి పెరిగింది. అంటే 40 బేసిస్ పాయింట్లు మెరుగుపడింది.

## హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ నాలుగో క్లౌడ్ రీజియన్ ప్రారంభం

### భారత్‌లో రూ.20.5 బిలియన్ పెట్టుబడులకు ఊతం




**హైదరాబాద్, ఆగస్టు 6:** భారత్‌లో క్లౌడ్, కృత్రిమ మేధస్సు మౌలిక వసతుల విస్తరణలో భాగంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో తన నాలుగో క్లౌడ్ రీజియ న్‌ను ప్రారంభించింది. దేశంలో క్లౌడ్, ఏఐ రంగాల అభివృద్ధికి ప్రకటించిన 20.5 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికలో ఇది కీలక ముందడుగని కంపెనీ వెల్లడించింది. హైదరాబాద్ క్లౌడ్ రీజియన్‌ను మూడు అందుబాటు జోన్లతో నిర్మించారు. ఏఐ, క్లౌడ్ వర్క్‌లోడ్స్‌కు అత్యంత విశ్వసనీయత, నిరంతర సేవలు అందించే సామర్థ్యం ఏర్పడుతుందని మైక్రోసాఫ్ట్ తెలిపింది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ హైదరాబాద్ డేటా సెంటర్‌లో జీరోవాటర్ కూలింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. హైదరాబాద్ రీజియన్ ప్రారంభంతో ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ పుణే, చెన్నై, ముంబై, హైదరాబాద్ నగరాల్లో క్లౌడ్ రీజియన్లను నిర్వహిస్తోంది. దీంతో భారత్‌లో అతిపెద్ద హైపర్‌స్కేల్ క్లౌడ్ నెట్‌వర్క్ తమదేనని కంపెనీ పేర్కొంది. జియో భాగస్వామ్యంతో మరో రెండు డేటా సెంటర్లను కూడా నిర్వహిస్తూ దేశీయ క్లౌడ్ సామర్థ్యాన్ని మరింత విస్తరించింది. కొత్త క్లౌడ్ రీజియన్ ద్వారా డేటా ఉత్పత్తి, ప్రాసెసింగ్ జరిగే ప్రాంతాలకు సమీపంలోనే అత్యంత వేగంగా సేవలుఅందించడం సాధ్యమవుతుందని మైక్రోసాఫ్ట్ తెలి మైక్రోసాఫ్ట్ ఇండియా అండ్ సౌత్ ఏషియా అధ్యక్షుడు పునీత్ చందోక్ మాట్లాడుతూ, భారీ స్థాయి క్లౌడ్ మౌలిక వసతులు, భద్రత, నైపుణ్యాభివృద్ధి, సార్వభౌమ క్లౌడ్ సామర్థ్యాలను కలిపి భారత్‌లో ఏఐ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడమే ఈ పెట్టుబడి లక్ష్యమని తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.